# బాలకులు నుండి యజమానులం అనే నషాలో ఉండేటందుకు మనస్సుకి రాజుగా అవ్వండి ... 9-1-96

ఈరోజు విశ్వానికి యజమాని అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క బాలకుల నుండి యజమానులైన పిల్లలను చూస్తున్నారు. పిల్లలు మరియు యజమానులు కూడా. విశ్వమహారాజుగా అయితే భవిష్యత్తులో అవుతారు కానీ స్వరాజ్యాధికారిగా ఇప్పుడే అవుతారు. అందువలన పిల్లలు మరియు యజమానులు కూడా రెండూ కదా! పిల్లలం అనే నషా అయితే సదా ఉంటుంది. గుప్త రూపంలోనో, ప్రత్యక్షరూపంలోనో ఎక్కువ మందికి బాలకుల యొక్క నషా ఉండటం బాప్‌దాదా చూసారు. ఎందుకంటే స్మృతిలో కూర్చున్నప్పుడు కూడా ఏ స్మృతి ఉంటుంది? బాబా, బాబా అని అంటున్నారు అంటే పిల్లలు అయితేనే కదా బాబా (తండ్రి) అని అంటారు. సత్యమైన సేవాధారి యొక్క నోటి నుండి మాటిమాటికి ఏ మాట వస్తుంది? బాబా ఇది చెప్పారు, బాబా ఇది చెప్తున్నారు అంటారు. బాబా, బాబా అనే మాట సేవలో ఎన్నిసార్లు అంటున్నారు అనేది రోజంతటిలో పరిశీలించుకోండి. కానీ బాబా అనే మాట రెండు రకాలుగా అనేవారు ఉంటారు. 1. మనస్సుతో బాబా అనేవారు 2. జ్ఞానం యొక్క బుద్ధితో బాబా అనేవారు. ఎవరైతే మనస్ఫూర్వకంగా బాబా అంటారో వారికి బాబా ద్వారా ప్రత్యక్షఫలంగా సదా మనస్సుకి సంతోషం మరియు శక్తి లభిస్తాయి కేవలం బుద్ధి మంచిగా ఉన్న కారణంగా జ్ఞానం అనుసారంగా బాబా, బాబా అనే వారికి అలా అనే సమయంలో సంతోషంగా ఉంటుంది మరియు వినేవారికి కూడా ఆ సమయంలోనే సంతోషం ఉంటుంది, మంచిగా అనిపిస్తుంది కానీ సదాకాలికంగా మనస్సులో సంతోషం మరియు శక్తి అనేవి ఉండవు ఒక్కొక్కసారి ఉంటాయి, ఒక్కొక్కసారి ఉండవు, కారణం ఏమిటి? ఎందుకంటే మనస్ఫూర్తిగా “బాబా” అనలేదు. బాప్‌దాదా చూసారు – బాబా పిల్లలం అనే నిశ్చయం అందరికీ ఉంది అప్పుడప్పుడు నషా ఉంటుంది, అప్పుడప్పుడు ఉండటం లేదు. మేము బాబా వాళ్ళం అనే నిశ్చయంలో చాలామంది బాగున్నారు. పిల్లలే కానీ కేవలం పిల్లలుగానే కాదు, పిల్లల నుండి యజమానులుగా అవ్వాలి. డబల్ యాజమానులు.

డబల్ యజమానిస్థితి అంటే 1. స్వరాజ్యాధికారి యజమానులు 2. బాబా యొక్క సర్వ ఖజానాలకి యజమానులు, ఎందుకంటే సర్వ ఖజానాలను మీ స్వంతం చేసుకుంటున్నారు, వారసత్వం మీది, దాత అయితే బాబా కానీ బాబా ఇచ్చిన వారసత్వానికి మీరే యజమానులు. ఈ వారసత్వం అందరికి లభించిందా? కొందరికి ఎక్కువ, కొందరికి తక్కువ లభించలేదు కదా? అందరికి ఒకేవిధంగా లభించింది కదా? లేదా ఒకరికి ఒక కోటి, ఇంకొకరికి పది కోట్లు ఇలా లభించలేదు కదా? ఎందుకంటే బాబా ఖజానా బేహద్. ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ బాబా ఖజానా అయితే తక్కువ అవ్వదు, తెరిచి ఉంటుంది మరియు సంపన్న భండారా. అందువలన బాబా కొందరికి తక్కువ ఎందుకు ఇస్తారు! ఖజానా ఉన్నదే పిల్లలకోసమైతే కొందరికి ఎక్కువ, కొందరికి తక్కువ ఎందుకు ఇస్తారు! అయితే 1. బాబా వారసత్వానికి అధికారులు, యజమానులు 2. స్వరాజ్యానికి యజమానులు. స్వరాజ్యం లభించిందా? రెండింటికి యజమానులేనా? పక్కాయే కదా? యజమానిగా ఎంత సమయం నడుస్తున్నారు? స్వరాజ్యం మా జన్మసిద్ధ అధికారం అంటున్నారు. అంటున్నారా? లేదా మహారథీల యొక్క జన్మసిద్ధ అధికారం మాకు కాదేమో

Created by Universal Document Converter

అంటారా? స్వరాజ్యం యొక్క అధికారం అందరికి లభించిందా? లేదా కొంచెం కొంచెమే లభించిందా? దీనిలో పూర్తిగా పక్కాగా ఉండాలి. పరిశీలించుకోండి - స్వయం యొక్క సర్వ కర్మేంద్రియాలు ఆజ్ఞానుసారం నడుస్తున్నాయా? అని. స్వరాజ్యాధికారి పిల్లలైన మీకు కర్మేంద్రియాలు కర్మచారులు కదా! యజమానులు కాదు కదా? మీరు యజమానులే కదా లేదా కర్మచారులు యజమానులుగా, మీరు కర్మచారులుగా అయిపోతున్నారా?

బాప్‌దాదా చూసారు - పిల్లల యొక్క స్థితిలో అన్నింటికంటే ఎక్కువగా యజమాని స్థితిని మరిపించేది మరియు సమయానుసారం రాజును వశం చేసుకునేది - మనస్సు. అందువలనే బాబా ఇచ్చిన మంత్రం కూడా - మన్మనాభవ! తన్మనాభవ లేదా ధన్మానాభవ అని అనలేదు, మన్మనాభవ! అని అన్నారు. ఎందుకంటే మనస్సు అనేది తన ప్రభావం వేసేస్తుంది. మనస్సు యొక్క వశంలోకి వచ్చేస్తున్నారు. చూడండి - ఏదైనా చిన్న వ్యర్థవిషయమైనా లేదా వ్యర్థ వాతావరణం అయినా లేదా వ్యర్థ దృశ్యం అయినా అన్నింటి ప్రభావం మొదట దేనిపై పడుతుంది? మనస్సుపై పడుతుంది కదా! తర్వాత బుద్ధి దానికి సహయోగం ఇస్తుంది. మనస్సు మరియు బుద్ధి ఒకవేళ ఆ విధంగా నడుస్తూ ఉంటే అదే సంస్కారంగా తయారైపోతుంది. ఇప్పుడు కూడా మిమ్మల్ని పరిశీలించుకోండి - నాలో వ్యర్థసంస్కారం ఏదైతే తయారయ్యిందో అది ఏవిధంగా తయారయ్యింది?అని. ఏదైనా సంస్కారం చిన్న విషయంలో సెకనులో మనస్సులో ఫీలింగ్ (అభిమానం) తీసుకువచ్చేదిగా తయారైతే అది ఏవిధంగా తయారయ్యింది? తర్వాత అనుకోవటం లేదు, ఆలోచిస్తున్నాము కానీ అయిపోతుంది అని అంటున్నారు. దీనినే సంస్కారానికి వశం అవ్వటం అంటారు. కొంతమందికి కొద్ది సమయంలో మనస్సు నిరాశ అయిపోతుంది, కొద్దిగా ఏదైనా చూసినా, విన్నా మనస్సు నిరాశ అయిపోతుంది. ఒకవేళ ఎవరైనా అడిగితే ఏమంటారు? విషయం ఏమి లేదు, అది నా సంస్కారం అంటారు. తర్వాత మంచిగా అయిపోతుంది అంటారు. అది సంస్కారమే కానీ అది ఏవిధంగా తయారయ్యింది? మనస్సు మరియు బుద్ధి ఆధారంగా సంస్కారం తయారయ్యింది. రకరకాల సంస్కారాలు తయారవుతాయి, అవి బ్రాహ్మణ సంస్కారాలు కాదు. బాప్‌దాదా ఆలోచిస్తున్నారు, చెప్పటంలో అయితే ఎవరినైనా మీరెవరు? అని అడిగితే ఏమంటారు? బ్రహ్మాకుమారీ లేక బ్రహ్మాకుమారులం అంటారు. బ్రహ్మా యొక్క పిల్లలు ఏమౌతారు? బ్రాహ్మణులు, కానీ ఎప్పుడైతే వ్యర్థసంస్కారాలకి వశం అయిపోతున్నారో ఆ సమయంలో బ్రహ్మాకుమారీలు, బ్రాహ్మణులా లేక క్షత్రియులా? ఆ సమయంలో ఎవరు? మీతో మీరు ఈ విధంగా కాదు, ఈ విధంగా కాదు అని  అని యుద్ధం చేస్తున్నారు ..... అంటే బ్రాహ్మణులా లేక క్షత్రియులా? కొంతమంది పిల్లలు అంటున్నారు, రెండు రోజుల నుంచి సంతోషం మాయం అయిపోతుంది. ఎందుకు అయిపోయిందో తెలియటం లేదు అంటారు. లోపల అర్థం చేసుకుంటారు, కానీ బయటికి ఎందుకో తెలియటంలేదు అంటారు. అంటే మీరు ఆ రోజు బ్రాహ్మణులా లేదా క్షత్రియులా? సంతోషం మాయం అయిపోతే బ్రాహ్మణులా? అప్పుడప్పుడు బ్రాహ్మణులుగా, అప్పుడప్పుడు క్షత్రియులుగా అవుతున్నారా? అందరు యజమానులం అని చెప్పారు కదా, కానీ ఆ సమయంలో ఏమిటి? యజమానులా లేదా పరవశమైపోయారా?

బాప్‌దాదా చూసారు, యజమాని స్థితిని చలింపచేయటంలో విశేషమైనది -మనస్సు. మీరు స్వరాజ్యాధికారి రాజులు, మనస్సు మీ యొక్క మంత్రి లేదా మనస్సు యజమాని, మీరు

Created by Universal Document Converter

మంత్రా? మీరు రాజులు కదా, మనస్సు రాజు కాదు కదా? మనస్సు అనేది మీకు మంత్రి లేదా సహయోగి. మనస్సుపై యజమాని స్థితి సదా ఉండాలి, అప్పుడే స్వరాజ్యాధికారి అంటారు. లేకపోతే అప్పుడప్పుడు అధికారిగా, అప్పుడప్పుడు ఆధీనం అయిపోతున్నారు. దీనికి కారణం ఏమిటి? ఎందుకు పరివర్తన కావటం లేదు? అర్థం చేసుకుంటునప్పటికీ కూడా సంస్కారానికి వశం అయిపోతున్నారు.అందువలన మొదట మనస్సుని అదుపు చేసుకోండి, అనడానికి అయితే రాజు అని అంటున్నారు కానీ కానీ రాజు అయిన వారిలో కంట్రోలింగ్ పవర్ (నియంత్రణా శక్తి) ఉండాలి. పేరు రాజు కానీ వారిలో నియంత్రణాశక్తి లేకపోతే వారి పరిస్థితి ఎలా ఉంటుంది? వారి రాజ్యం నడుస్తుందా? నడవదు. కనుక నియంత్రణాశక్తి ఎంత శాతంలో వచ్చింది? అని పరిశీలించుకోండి.

ఒక పొరపాటు ఎక్కువగా చేస్తున్నారు, దాని కారణంగా కూడా సంస్కారాలపై విజయం పొందటం లేదు, చాలా సమయం పడుతుంది. రేపటి నుండి చేయము అని అనుకుంటున్నారు, కానీ ఆరోజు వచ్చేసరికి ఈరోజు విషయం రేపటికి పెద్దది అయిపోతుంది. మరలా నిన్న చిన్న విషయంగా ఉండేది, ఈరోజు పెద్ద విషయం అయిపోతుంది అని అంటున్నారు. పెద్ద విషయం అయిపోయిన కారణంగా కొద్దిగా అయిపోయింది, తరువాత బాగా చేస్తాము అని ఈవిధంగా పెద్దవారికి లేదా తమ మనస్సుకి నమ్మకం ఇప్పించుకుంటున్నారు. ఈ నమ్మకంతో నడుస్తున్నారు, కానీ ఇది నమ్మకం కాదు, మోసపోవటం. ఆ కొద్ది సమయం కోసం తమకు తాము లేక ఇతరులకి నమ్మకం ఇప్పిస్తున్నారు, ఇప్పుడు మంచిగా అయిపోతుంది అని కానీ ఇది స్వయం మోసం చేసుకునే అలవాటు పక్కా చేసుకుంటున్నారు. ఆ సమయంలో తెలియటంలేదు కానీ ప్రత్యక్షంలో మోసపోయిప్పుడు, ఇది మోసమే అని అర్థం చేసుకుంటున్నారు కనుక ఏమి పొరపాటు చేస్తున్నారు? పెద్దవారైనా లేదా చిన్నవారైనా ఒకరికొకరు శిక్షణ ఇచ్చుకుంటున్నప్పుడు ఏమంటున్నారు? ఇది నా స్వభావం, ఇది నా సంస్కారం, కొంతమందికి అభిమానం యొక్క సంస్కారం, కొంతమందికి వేరుచేసే సంస్కారం, కొంతమందికి మాటిమాటికి పరచింతన చేసే సంస్కారం, కొంతమందికి పరచింతన వినే సంస్కారం, రకరకాల సంస్కారాలు, వీటి గురించి అయితే బాబా కంటే ఎక్కువ మీకే తెలుసు. కానీ బాప్‌దాదా అడుగుతున్నారు – వేటినైతే మీరు నా సంస్కారం అని అంటున్నారో, అవి మీవా? ఎవరివి? (రావణునివి). నావి అని ఎందుకు అంటున్నారు? రావణాసురునివి అని ఎప్పుడూ అనటం లేదు. నా సంస్కారం అంటున్నారు. ఈ "నాది" అనే మాటే పురుషార్థంలో బలహీనం చేస్తుంది. రావణుని వస్తువులను లోపల ఎందుకు దాచి ఉంచారు? ప్రజలైతే రావణుని అంటించేస్తారు, అంటించేసిన తరువాత మిగిలిన బూడిదను కూడా నీటిలో కలిపేస్తారు. మీరు మీదిగా తయారుచేసుకుని పెట్టుకుంటున్నారా! ఎక్కడైతే రావణుని వస్తువులు ఉంటాయో అక్కడ అశుద్ధత ఉంటుంది. అశుద్ధతతో పాటు శుద్ధ సంస్కారాలు ఏవిధంగా కలిసి ఉంటాయి? రాజ్యం ఎవరిది?అశుద్ధత యొక్క రాజ్యం, శుద్ధత యొక్క రాజ్యం కాదు కదా! అశుద్ధ రాజ్యం మరియు అశుద్ధ వస్తువులను మీ దగ్గర పెట్టుకుని సంభాళిస్తున్నారు. బంగారం, వజ్రాలను సంభాళించినట్లు సంభాళిస్తున్నారు. అందువలన శుద్ధత మరియు అశుద్దత రెండింటి యుద్ధం నడుస్తుంది కనుక మాటిమాటికి బ్రాహ్మణుల నుండి క్షత్రియులుగా అయిపోతున్నారు. నా సంస్కారం ఏమిటి? ఏదైతే బాబా సంస్కారం ఉందో అదే మన సంస్కారం - బాబా యొక్క సంస్కారాలు విశేషంగా

Created by Universal Document Converter

విశ్వకళ్యాణకారి, శుభచింతనదారి, అందరిపట్ల శుభభావన, శుభకామనదారి. అలాగే మన అసలైన సంస్కారాలు కూడా ఇవే, మిగిలినవి కావు. లోపల ఏదైతే అశుద్ధత దాగి ఉందో, అది సంపూర్ణశుద్ధంగా అవ్వటంలో విఘ్నం వేస్తుంది. అందువలన తయారవ్వాలనుకుంటున్నారు, లక్ష్యం పెట్టుకుంటున్నారు కానీ ప్రత్యక్షంలో తేడా వచ్చేస్తుంది.

ఎక్కువమంది ఆలోచిస్తున్నారు, కొంతమంది సంకల్పం కూడా చేసారు, వ్రాసారు కూడా, ఈ డైమండ్ జూబ్లీలో బాబా సమానంగా డైమండ్‌గా (వజ్రంగా) అవ్వాలి అని. ఈ సంకల్పం ఉందా, లేదా ఆలోచించాలా? ఆలోచించాలంటే ఆలోచించుకోండి. కానీ చివరి నెంబర్ లభిస్తుంది. ఏది చేస్తే అది పొందుతారు అంటారు కానీ ఏది ఆలోచిస్తే అది పొందుతారు అని అనరు కదా! సంకల్పం చాలా బాగా చేస్తున్నారు. బాప్‌దాదా కూడా చదివి లేదా విని సంతోషిస్తున్నారు. కానీ ఏవైతే రావణాసురుని వస్తువులు దాచి పెట్టి ఉంచారో అవి మనస్సుకి యజమానిగా కానివ్వటం లేదు. నా అలవాటు, నా స్వభావం, నా సంస్కారం, నా ప్రవర్తన - ఇవన్నీ రావణాసురుని ఆస్తి, ఇవన్నీ మనస్సులో పెట్టుకుంటే ఇక మనస్సులో మనోభిరాముడు ఎక్కడ కూర్చుంటారు! రావణాసురుని వారసత్వంపై కూర్చుంటారా ఏమిటి? కనుక ఇప్పుడు దానిని తొలగించండి.

ఎప్పుడైతే నాది అనే మాట అంటున్నారో అప్పుడు నా స్వభావం, నా సంస్కారం ఏమిటి అనేది స్మృతిలోకి తెచ్చుకోండి. మరియు మనస్సు అనేది గుఱ్ఱం లాంటిది, అది చాలా వేగంగా పరుగు పెడుతుంది అని ప్రపంచంవారు కూడా అంటారు కానీ మీ మనస్సు పరుగు పెట్టగలదా? మీకు శ్రీమతం యొక్క కళ్ళెం గట్టిగా ఉంది. కళ్ళెం గట్టిగా ఉంటే ఏ అలజడి రాదు. కానీ ఏమి చేస్తున్నారు? బాప్‌దాదా చూస్తూ ఉంటారు కదా, నవ్వు కూడా వస్తుంది. స్వారీ చేస్తున్నప్పుడు కళ్ళెం చేతిలోనే ఉంది కానీ, ఒకవేళ నడుస్తూ, నడుస్తూ కళ్ళెం పట్టుకునేవారి బుద్ధి లేదా మనస్సు ఏదైనా ప్రక్క దృశ్యం వైపు వెళ్ళితే ఏమౌతుంది? కళ్ళెం వదులు అవుతుంది. అలాగే శ్రీమతం అనే కళ్ళెం వదులు అవ్వటం ద్వారా మనస్సు చంచలం అయిపోతుంది. కనుక శ్రీమతం అనే కళ్ళెం సదా స్మృతిలో ఉంచుకోండి. ఏ విషయం వచ్చినా లేదా మనస్సు చంచలమైనా శ్రీమతం అనే కళ్ళెం బిగించుకోండి. ఇక ఏమి అవ్వదు. గమ్యానికి చేరుకోగలరు. ప్రతీ అడుగు కొరకు శ్రీమతం లభించింది. కేవలం బ్రహ్మాచారి అవ్వండి అనేదే శ్రీమతం కాదు. ప్రతీ కర్మకు శ్రీమతం ఉంది - నడవటం, తినటం, త్రాగటం, వినటం, వినిపించటం - వీటన్నింటికి శ్రీమతం ఉంది. ఉందా, లేదా? మీరు పరచింతన చేస్తున్నారు. ఇది శ్రీమతమా? శ్రీమతాన్ని వదులు (లూజ్) చేస్తే మనస్సుకి చంచలమయ్యే అవకాశం లభిస్తుంది, తర్వాత దానికి అలవాటు అయిపోతుంది. అలవాటు చేసిన వారు ఎవరు? మీరే కదా! మొదట మనస్సుకి రాజు అవ్వండి. పరిశీలించుకోండి - లోలోపలే ఈ మంత్రి తన రాజ్యాన్ని స్థాపన చేయటం లేదు కదా? అని. ఈరోజులలో రాజ్యంలో వేరే గ్రూప్ తయారు చేసేసి అధికారంలోకి వచ్చేస్తున్నారు లేదా అధికారంలో ఉన్న వారిని కదిలించడానికి ప్రయత్నిస్తున్నారుజ ఈ మనస్సు కూడా అలానే చేస్తుంది, బుద్ధిని కూడా తనదిగా చేసుకుంటుంది. నోటిని, చెవిని, అన్నింటినీ తనవిగా చేసుకుంటుంది. కనుక రోజు పరిశీలించుకోండి - సమాచారం అడగండి. - ఓ మనస్సు అనే మంత్రీ! నీవు ఏమి చేసావు, ఎక్కడా మోసం చేయలేదు కదా అని. లోలోపల గ్రూప్ తయారుచేసి, మిమ్మల్ని రాజుకు బదులు సేవాధారిగా చేసే విధంగా ఉండకూడదు. బ్రహ్మాబాబా ఆదిలో రోజూ దర్బారు పెట్టేవారు, ఆ దర్బారులో సహయోగి, సాథీలను ఆనాటి
Created by Universal Document Converter

సమాచారం అడిగేవారు. ఆదిలో రోజూ బ్రహ్మాబాబా యొక్క దినచర్య ఇది. విన్నారు కదా? బ్రహ్మాబాబా కూడా శ్రమ చేసారు కదా! ధ్యాస పెట్టుకున్నారు అప్పుడే స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారిగా అయ్యారు. శివబాబా అయితే నిరాకారుడు. కానీ బ్రహ్మాబాబా అయితే మీ సమానంగా మొత్తం జీవితం పురుషార్ధం ద్వారా ప్రాప్తి పొందారు. కనుక బ్రహ్మాబాబాని అనుసరించండి. ఈ మనస్సు చాలా చంచలమైనది మరియు చాలా వేగమైనది. ఒక్క సెకనులో విదేశం అంతా త్రిప్పి తీసుకువస్తుంది. కనుక ఏమి విన్నారు! పిల్లల నుండి యజమాని అవ్వాలి. పిల్లలుగా అయితే అయ్యాము. వారసత్వం లభించింది అని సంతోషపడిపోవటం కాదు. వారసత్వానికి యజమాని కాకపోతే బాలక్‌స్థితి ఏమి అవుతుంది? బాలక్ అంటేనే యజమాని. కానీ స్వరాజ్యానికి కూడా యజమాని అవ్వండి. కేవలం వారసత్వాన్ని చూసి సంతోషపడకండి, స్వరాజ్యాధికారిగా అవ్వండి. యజమానిగా కాకపోతే మోసం చేస్తుంది. బాప్‌దాదా పిల్లలందరినీ స్వరాజ్యాధికారి రాజాగా చూడాలనుకుంటున్నారు. అధికారిగా ఉండాలి, ఆధీనం కాకూడదు. అర్ధమైందా? ఏవిధంగా అవుతారు? పిల్లవాని నుండి యజమానిగా అవ్వాలి. రావణుని వస్తువులు ఈ హాలులోనే విడిచిపెట్టి వెళ్ళాలి. ఇది తపస్య స్థానం కదా! తపస్సుని అగ్ని అంటారు. అగ్నిలో అవన్నీ సమాప్తి అయిపోతాయి. బాప్‌దాదా చూశారు – పిల్లలకి రావణానిపై ఇప్పటికీ ప్రేమ ఉంది. మనస్సులో కోరుకోవటం లేదు, కానీ ఉండిపోయింది. ఇప్పుడు దీనిని తొలగించండి. టీచర్స్ ఏమి చేస్తారు? ఇక్కడే వదిలి వెళ్తారా లేదా ట్రైన్‌లోంచి విసిరి వేస్తారా? ఎందుకంటే 63 జన్మల నుండి పాత వస్తువులు కనుక కొద్దిగా ప్రేమ ఉంది. పాండవులు ఏమి చేస్తారు? ఇక్కడే వదిలి పెట్టి వెళ్తారా లేదా క్రింద ఆబూలో వదిలిపెడతారా? ఇక్కడే వదిలి వెళ్ళాలి. వదలటానికి తయారుగా ఉన్నారా? బలహీనంగా అవును అంటున్నారు. బాప్‌దాదా రోజూ పిల్లల విషయాలు ఏవో ఒకటి పరిశీలిస్తారు. మీరు కూడా పరిశీలించుకుంటేనే పరివర్తన అవుతారు. ఈ అవకాశం అదనంగా లభించింది. ఇది కూడా క్రొత్తవారికి లేక పాతవారికి అకస్మాత్తుగా లాటరీ లభించింది. అకస్మాత్తుగా లభించిన లాటరీకి గొప్పతనం ఉంటుంది కదా! కనుక ఈ లాటరీని ప్రత్యక్ష కర్మలోకి తీసుకువస్తూ పెంచుకుంటూ ఉండాలి. ఎంత స్వయం పట్ల, సర్వుల పట్ల కార్యంలో ఉపయోగిస్తారో, అంత పెరుగుతూ ఉంటుంది. కనుక పెంచుకుంటూ ఉండాలి. ఈ లాటరీ రోజుని మరచిపోకూడదు. స్మృతిలో ఉంచుకోవాలి.

**నలువైపుల ఉన్న బాలక్ సో మాలిక్ డబల్ అధికారం తీసుకునే శ్రేష్టాత్మలకు, సదా స్వరాజ్యాధికారియై తమ రాజ్యాన్ని నడిపించుకునే భాగ్యవాన్ ఆత్మలకి, సదా బాబా యొక్క సంస్కారమే నా సంస్కారం. ఈ విధి ద్వారా సేవలో ముందుకు వెళ్ళే శ్రేష్ట సేవాధారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

నవరత్నాలలోకి వచ్చేటందుకు 9 విషయాల నుండి ముక్తి అవ్వాలని
బాప్‌దాదా చెప్పారు, ఆ 9 విషయాలు –

1. క్రోధముక్తులు
2. వ్యర్ధసంకల్ప ముక్తులు
3. తగుల్పాటు ముక్తులు

Created by Universal Document Converter

4. పరమతం, పరచింతన మరియు పరదర్శన ముక్తులు
5. అభిమానం మరియు అవమాన ముక్తులు
6. గొడవల నుండి ముక్తులు
7. వ్యర్థమాటలు, అలజడి చేసే మాటల నుండి ముక్తులు
8. అప్రసన్నత ముక్తులు
9. బలహీనం అవ్వటం నుండి ముక్తులు.

## సమర్థంగా ఉండేటందుకు సహజ విధి - శుభచింతన చేయండి మరియు శుభచింతకులు అవ్వండి ... 18-1-96

ఈరోజు స్నేహ సంపన్న స్మృతిదివసం. నలువైపుల ఉన్న పిల్లల స్నేహం యొక్క, మనస్సు యొక్క ధ్వని బాప్‌దాదా దగ్గరకి చేరుకుంది. ఈ స్నేహం సుఖ స్వరూప స్నేహం, బాప్‌దాదా ఈరోజుని స్మృతి దివసంతో పాటు సమర్థ దివసం అని కూడా అంటున్నారు. ఎందుకంటే బ్రహ్మాబాబా సాకార స్వరూపంలో అన్ని కార్యాల యొక్క సమర్థతలు అంటే శక్తులు అన్నీ సాకార రూపంలో పిల్లలకి అర్పణ చేసారు. ఈరోజుని తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అనే వరదానం పొందిన రోజు అని అంటారు. సాకారరూపంలో పిల్లలని ముందుంచారు. మరియు ఫరిస్తా రూపంలో తన పిల్లల యొక్క మరియు విశ్వం యొక్క సేవని అరంభించారు. ఈ జనవరి 18 రోజు బ్రహ్మాబాబా సంపూర్ణ నష్టోమోహ స్మృతి స్వరూపంగా అయ్యారు. గీతలో 18 అధ్యాయాల సారం - భగవంతుడు అర్జునుడిని నష్టోమోహ స్మృతి స్వరూపంగా తయారు చేసాడు. ఇది జనవరి 18 యొక్క స్మృతి చిహ్నం. బాబా పిల్లలతో అతి స్నేహిగా ఉండేవారు. అనుభవీ అయిన పిల్లలు ఉన్నారు కదా! సదా సేవకి నిమిత్తంగా అయిన పిల్లలను ఎంతగా జ్ఞాపకం చేసేవారో అనుభవమే కదా! మోహం లేదు కానీ మనస్పూర్వక ప్రేమ ఉండేది. ప్రేమలో స్వార్థం ఉంటే దానిని మోహం అంటారు. కానీ బ్రహ్మాబాబాకి స్వార్థం లేదు, సేవార్థం పిల్లలపై అతి స్నేహం ఉండేది. వెంట ఉంటూ మరియు పిల్లలను ఎదురుగా చూస్తూ కూడా దేహరూపం యొక్క స్మృతి బాధించలేదు. పూర్తిగా అతీతంగా మరియు అతిప్రియంగా ఉండేవారు. అందువలనే నష్టోమోహ స్మృతి స్వరూప అని అంటారు. నాది అనే భావం ఏదీ ఉండేది కాదు. దేహాభిమానంతో కూడా నష్టోమోహగా ఉండేవారు. అందువలన ఈరోజు బ్రహ్మాబాబాని అనుసరించే పాఠాన్ని చదువుకునే రోజు.

ఈ అవ్యక్తదినోత్సవం అనేది అజ్ఞాని ఆత్మలను పరమాత్మ కార్యం వైపు మేల్కొల్పే రోజు. ఎందుకంటే ఎక్కువమంది ప్రజలు బ్రహ్మాబాబాని చూసి వీరి పరమాత్మ బ్రహ్మాయే అని అనుకునేవారు. ఈ బ్రహ్మాకుమారీలు బ్రహ్మానే భగవంతునిగా భావిస్తారు అని కానీ బ్రహ్మాబాబా సాకారంలో పాత్ర పరివర్తన చేసుకున్న తరువాత ఆలోచించడం ప్రారంభించారు. ఇప్పుడు బ్రహ్మాకుమారీల భగవంతుడు వెళ్ళిపోయాడు. ఇక వీళ్ళ పని ఈరోజు కాకపోతే రేపు పూర్తి అయిపోతుంది అని కానీ మీకు తెలుసు ఇదంతా బ్రహ్మా ద్వారా చేయించేవాడు పరమాత్మ కనుక

Created by Universal Document Converter

4. పరమతం, పరచింతన మరియు పరదర్శన ముక్తులు
5. అభిమానం మరియు అవమాన ముక్తులు
6. గొడవల నుండి ముక్తులు
7. వ్యర్ధమాటలు, అలజడి చేసే మాటల నుండి ముక్తులు
8. అప్రసన్నత ముక్తులు
9. బలహీనం అవ్వటం నుండి ముక్తులు.

## సమర్ధంగా ఉండేటందుకు సహజ విధి – శుభచింతన చేయండి మరియు శుభచింతకులు అవ్వండి ... 18-1-96

ఈరోజు స్నేహ సంపన్న స్మృతిదివసం. నలువైపుల ఉన్న పిల్లల స్నేహం యొక్క మనస్సు యొక్క ధ్వని బాప్‌దాదా దగ్గరకి చేరుకుంది. ఈ స్నేహం సుఖ స్వరూప స్నేహం, బాప్‌దాదా ఈరోజుని స్మృతి దివసంతో పాటు సమర్ధ దివసం అని కూడా అంటున్నారు. ఎందుకంటే బ్రహ్మాబాబా సాకార స్వరూపంలో అన్ని కార్యాల యొక్క సమర్ధతలు అంటే శక్తులు అన్నీ సాకార రూపంలో పిల్లలకి అర్పణ చేసారు. ఈరోజుని తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అనే వరదానం పొందిన రోజు అని అంటారు. సాకారరూపంలో పిల్లలని ముందుంచారు. మరియు ఫరిస్తా రూపంలో తన పిల్లల యొక్క మరియు విశ్వం యొక్క సేవని అరంభించారు. ఈ జనవరి 18 రోజు బ్రహ్మాబాబా సంపూర్ణ నష్టోమోహ స్మృతి స్వరూపంగా అయ్యారు. గీతలో 18 అధ్యాయాల సారం – భగవంతుడు అర్జునుడిని నష్టోమోహ స్మృతి స్వరూపంగా తయారు చేసాడు. ఇది జనవరి 18 యొక్క స్మృతి చిహ్నం. బాబా పిల్లలతో అతి స్నేహిగా ఉండేవారు. అనుభవీ అయిన పిల్లలు ఉన్నారు కదా! సదా సేవకి నిమిత్తంగా అయిన పిల్లలను ఎంతగా జ్ఞాపకం చేసేవారో అనుభవమే కదా! మోహం లేదు కానీ మనస్పూర్వక ప్రేమ ఉండేది. ప్రేమలో స్వార్ధం ఉంటే దానిని మోహం అంటారు. కానీ బ్రహ్మాబాబాకి స్వార్ధం లేదు, సేవార్ధం పిల్లలపై అతి స్నేహం ఉండేది. వెంట ఉంటూ మరియు పిల్లలను ఎదురుగా చూస్తూ కూడా దేహరూపం యొక్క స్మృతి బాధించలేదు. పూర్తిగా అతీతంగా మరియు అతిప్రియంగా ఉండేవారు. అందువలనే నష్టోమోహ స్మృతి స్వరూప అని అంటారు. నాది అనే భావం ఏదీ ఉండేది కాదు. దేహాభిమానంతో కూడా నష్టోమోహగా ఉండేవారు. అందువలన ఈరోజు బ్రహ్మాబాబాని అనుసరించే పాఠాన్ని చదువుకునే రోజు.

ఈ అవ్యక్తదినోత్సవం అనేది అజ్ఞాని ఆత్మలను పరమాత్మ కార్యం వైపు మేల్కొల్పే రోజు. ఎందుకంటే ఎక్కువమంది ప్రజలు బ్రహ్మాబాబాని చూసి వీరి పరమాత్మ బ్రహ్మాయే అని అనుకునేవారు. ఈ బ్రహ్మాకుమారీలు బ్రహ్మనే భగవంతునిగా భావిస్తారు అని కానీ బ్రహ్మాబాబా సాకారంలో పాత్ర పరివర్తన చేసుకున్న తరువాత ఆలోచించడం ప్రారంభించారు. ఇప్పుడు బ్రహ్మాకుమారీల భగవంతుడు వెళ్ళిపోయాడు. ఇక వీళ్ళ పని ఈరోజు కాకపోతే రేపు పూర్తి అయిపోతుంది అని కానీ మీకు తెలుసు ఇదంతా బ్రహ్మ ద్వారా చేయించేవాడు పరమాత్మ కనుక

Created by Universal Document Converter

అంతిమం వరకు నడుస్తుంది. ఇది పరమాత్మ కార్యం, వ్యక్తి యొక్క కార్యం కాదు. బ్రహ్మాబాబా సాకార పాత్ర పరివర్తన అయిన తర్వాత వీరిని ఏదో ఒక శక్తి నడిపిస్తుంది అని తెలుసుకున్నారు. ఇప్పుడు కూడా పరమాత్మని తెలుసుకోలేదు కానీ ఏదో ఒక శక్తి కార్యం చేస్తుంది ఆ శక్తి ఏమిటి అనేది చూస్తున్నారు, ఆలోచిస్తున్నారు చివరికి అర్ధం చేసుకోవలసిందే. అయితే ఇది ఎవరి కార్యం? బ్రహ్మాబాబా కార్యమా లేదా పరమాత్మ బ్రహ్మా ద్వారా చేయిస్తున్నారా? ఎవరి కార్యం? బ్రహ్మాబాబా అవ్యక్తం అయిపోయిన తరువాత వచ్చిన పిల్లలు అనుకుంటున్నారు – బ్రహ్మాబాబా ఇంత తొందరగా తన పాత్రను ఎందుకు పూర్తి చేశారు? అని. ఉంటే మేము కూడా చూసే వాళ్ళం కదా! మేము కూడా కలిసేవాళ్ళం అని ఆలోచిస్తున్నారు కదా? కానీ కల్పపూర్వపు మహిమ కూడా ఉంది. కౌరవ సేనకి నిమిత్తం అయిన మహావీరుల కళ్యాణం ఎవరి ద్వారా జరిగింది? శక్తి ద్వారానే అయ్యింది కదా! అందువలన డ్రామాలో శక్తుల పాత్ర సాకార రూపంలో నిర్ణయం అయిపోయింది. మాతృశక్తి లేకుండా ఈ విశ్వానికి కళ్యాణం జరగటం అసంభవం అని అందరూ ఒప్పుకుంటారు. అయితే బ్రహ్మాబాబా ఫరిస్తాగా ఎందుకు అయ్యారు? సాకార పాత్రను ఎందుకు పరివర్తన చేశారు? ఒకవేళ బ్రహ్మాబాబా ఫరిస్తా రూపం ధారణ చేసి ఉండకపోతే ఇంతమంది ఆత్మలు ఇక్కడికి చేరుకోలేరు. ఎందుకంటే వాయుమండలం యొక్క తరంగాలు ఈ విశ్వక్రాంతి కార్యాన్ని తేలిక చేస్తున్నాయి. బ్రహ్మాబాబా ముఖ్యంగా పిల్లల యొక్క భాగ్యాన్ని మేల్కొల్పడానికే ఫరిస్తాగా అయ్యారు. ఫరిస్తా రూపంలో సేవలో వచ్చిన తీవ్రవేగాన్ని మీరు చూస్తున్నారు కదా! వేగం తీవ్రం అయ్యిందా లేక తక్కువ అయ్యిందా? తీవ్రం అయ్యింది కదా! తీవ్రం అయ్యింది కనుకనే మీరు ఇక్కడికి చేరుకున్నారు. లేకపోతే ఈపాటికి బాగా నిద్రపోతూ ఉండేవారు. బ్రహ్మాబాబా అవ్యక్తం అయిపోయారు, అయిపోయారు అని బయటివారిలాగ అనుకోవడంకాదు. మేము కూడా బ్రహ్మా సమానంగా నష్టోమోహా స్మృతి స్వరూపులుగా అవుతాం అని బ్రహ్మాబాబాని అనుసరించే ఉత్సాహ ఉల్లాసాలు రావాలి. ఈరోజు ప్రత్యక్షపాఠం చదువుకునే రోజు.

ఈరోజు మీలో ఎవరికైనా మనస్సు నుండి దు:ఖం యొక్క కన్నీళ్ళు వచ్చాయా? బయటికి వచ్చాయా? లేక లోలోపల కొంచెమే వచ్చాయా? కొంచెం అయినా దు:ఖం యొక్క అల వచ్చిన వాళ్ళు చేతులెత్తండి. దు:ఖం వచ్చిందా? రాలేదా? ఈరోజు సేవలో బ్రహ్మాబాబాకి తోడు అయ్యే రోజు, మీరందరు సహయోగులేనా? లేక సాక్షిలా? సేవలో సాతీ మరియు మాయ యొక్క పరీక్షలలో సాక్షిగా ఉండాలి. మాయకి స్వాగతం చెప్పారా లేక అయ్యో! ఇలా అయిపోయింది ఏమిటి అని భయపడుతున్నారా? కొంచెం కొంచెం భయపడుతున్నారా? మాయ యొక్క తేలికైన రూపం గురించి అయితే మీకు కూడా తెలుసు కదా, వీళ్ళకి తెలిసిపోయింది. అని మాయ కూడా అనుకుంటుంది. కానీ మాయ విరాట రూపంలో వచ్చినా కూడా సదా సాక్షి అయ్యి ఆట ఆడండి. కుస్తీ ఆట ఉంటుంది కదా! ఆ ఆట చూసారా? లేక చూపించమంటారా? ఇక్కడి పిల్లలు చేసి చూపిస్తారు కదా! అలాగే మీరు కూడా కుస్తీ ఆట ఆడుతున్నారు. మాయని బాగా కొట్టండి. ఇది ఆట, భయపడకండి. సాక్షిగా అయ్యి ఆట ఆడితే మజా వస్తుంది. మాయ వచ్చేసింది, వచ్చేసింది. అనుకుంటే భయపడతారు. మాయలో ఇప్పుడు కొంచెం కూడా శక్తి లేదు. బయటికి సింహంలా ఉంది కానీ పిల్లి కూడా కాదు. మిమ్మల్ని భయపెట్టడానికి పెద్దగా వస్తుంది. దాన్ని చూసి ఇప్పుడు ఏమవుతుందో అనుకుంటున్నారు. ఏం చేయను, ఎలా అవుతుందో, ఏం అవుతుందో....అని

Created by Universal Document Converter

ఎప్పుడు అనకండి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా పాఠం చదివించారు. జరిగేదంతా మంచిదే, జరగబోయేది ఇంకా మంచిది అని. బ్రాహ్మణులుగా అవ్వటం అంటే మంచిదే మంచిది. కలలో కూడా అనుకోని విషయాలు వస్తాయి. కొన్ని విషయాలు అజ్ఞానకాలంలో కూడా జరగనివి వస్తాయి. ఉదాహరణకి అజ్ఞానంలో ఉన్నప్పుడు వ్యాపారంలో దెబ్బ తినలేదు. జ్ఞానంలోకి వచ్చిన తరువాత వ్యాపారంలో అలజడి వచ్చిందనుకోండి. అయితే జ్ఞానం వదిలేద్దాం అని భయపడుతున్నారు. కానీ ఏ పరిస్థితి వచ్చినా ఆ కొంచెం సమయం దానిని శిక్షకునిగా భావించండి. శిక్షకుడు ఏమి చేస్తాడు? శిక్షణ ఇస్తాడు. అలాగే పరిస్థితి కూడా విశేషంగా మిమ్మల్ని రెండు శక్తుల యొక్క అనుభవీగా చేస్తుంది. 1. సహనశక్తి, అతీత స్థితి, నష్టోమోహ 2. ఎదుర్కోనే శక్తి యొక్క పాఠం చదివిస్తుంది. ఈ పరిస్థితి ఈ రెండు పాఠాలను చదివించడానికి వచ్చింది అని ఆ రెండు పాఠాలను ఇక ముందు కోసం కూడా నేర్చుకోండి. మేము నిమిత్తులం నాది అంటూ ఏదీ లేదు అని అంటున్నారు. మోసం చేయడానికి అనటం లేదు కదా! మనస్సుతో అంటున్నారా? నిమిత్తులేనా? అప్పుడప్పుడు గృహస్థీలుగా, అప్పుడప్పుడు నిమిత్తులుగా అవుతున్నారా?

క్రొత్త సంవత్సరంలో బాప్‌దాదాకి రెండు - నాలుగు బొమ్మలు ఇచ్చారు, ఆ బొమ్మల్లో ఒకటి ఒకవైపు త్రిప్పితే అన్నయ్య, మరోవైపు త్రిప్పితే అక్కయ్య బొమ్మ వస్తుంది. ఒకే బొమ్మ మారుతూ ఉంటుంది. ఒక సెకనులో ఒక విధంగా, ఒక సెకనులో ఒక విధంగా అవుతుంది. మీరు అటువంటి బొమ్మ కాదు కదా! ఇప్పుడిప్పుడే గృహస్థీగా, ఇప్పుడిప్పుడే నిమిత్తులుగా ఉండటంలేదు కదా! కొద్దికొద్దిగా అప్పుడప్పుడు అలా అవుతున్నారా? భయపడుతున్నారు కదా మాయ, వీరు భయపడుతున్నారు అని అర్థం చేసుకుంటుంది. అందువలన భయపడకండి. నిమిత్తం అంటే మొదటి నుండి అన్నీ వదిలిపోవాలి. నిమిత్తులు అంటే అన్ని బాబాకి అర్పణ చేసేసారు. ఇక నాది అనేది ఏమి ఉంటుంది! చేస్తాను, చూస్తాను ఇలా "ను, ను," అంటే అలజడి అవుతుంది కదా !అన్ని మంచివే మరియు మంచిగా అవ్వాల్సిందే. నిశ్చితం అయిపోయింది - దీనినే సమర్థ స్వరూపం అంటారు. ఈరోజు ఏమి రోజు? సమర్థంగా, నష్టోమోహగా అయ్యే రోజు. కేవలం బాబా చాలా స్మృతి వచ్చారు అని పాట పాడడానికి కాదు. బ్రహ్మాబాబా ఫరిస్తాగా అవ్వటం డ్రామాలో పరమాత్మ కార్యం ప్రత్యక్షం చేయడానికి నిమిత్తమయ్యింది. బ్రహ్మాబాబా ఉన్నారా లేదా లేరా? (ఉన్నారు) కనిపించటం లేదు మరి!

ఎవరైతే వెనుక వచ్చారో వారు చాలా అదృష్టవంతులు! ఎందుకు? ఇప్పుడు సేవ యొక్క తయారైన సాధనాలు లభించే సమయానికి వచ్చారు. 60 సం॥లు వారు వెన్న తీసారు మరియు మీరు వెన్న తినే సమయంలో వచ్చారు. ఈరోజు బ్రహ్మాబాబా యొక్క చరిత్ర విన్నారు కదా ఆ సమయంలో ఉన్న శ్రమ మీకు ఉంటే మీరు పారిపోయేవారు. వర్తమాన సమయంలో సేవ యొక్క వాయుమండలం తయారై ఉంది. ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా, ఏ నేత అయినా ఎక్కువ మంది ఈ కార్యం మంచిది అని అంగీకరిస్తారు. వారు చేయటం, చేయలేకపోవటం అనేది వేరే విషయం. ప్రతి ఒక్కరిది ఎవరి పాత్ర వారిది కానీ ఈ కార్యం మంచిది మరియు ముందుకు వెళ్ళాలి అని అయితే అంటున్నారు కదా! ఆదిలో బ్రహ్మాకుమారీల ముఖం కూడా చూడకూడదు అనేవారు, ఆదిలో సందేశం ఇవ్వడానికి వెళ్తే తలుపులు మూసేసేవారు. మీరు అయితే మంచి సమయానికి వచ్చారు కదా! సేవ యొక్క అవకాశం చాలా ఉంది. ఎంత

Created by Universal Document Converter

సేవ చేయాలనుకుంటే అంత చేసుకోవచ్చు. ఇప్పుడు అందరు అర్థం చేసుకుంటున్నారు - సాకార బ్రహ్మాబాబా తర్వాత కూడా బ్రహ్మాకుమారీలు సిల్వర్ జూబ్లీ కూడా జరుపుకున్నారు, గోల్డెన్ జూబ్లీ కూడా జరుపుకున్నారు. ఇప్పుడు డైమండ్ వరకు చేరుకున్నారు అని. ఎందుకంటే ఎవరైనా పెద్ద గురువు చనిపోతే అలజడి అయిపోతారు. ఇక్కడ అలజడి అయ్యిందా? ఇక్కడైతే ఇంకా వృద్ధి అయ్యింది.పెరుగుతుంది. దీని ద్వారా ఏమి రుజువు అయ్యిందంటే ఈ కార్యం చేసేవారు పరమాత్మ తండ్రి, నిమిత్త మాధ్యమం బ్రహ్మాబాబా అని. ఇప్పుడు కూడా మాధ్యమం బ్రహ్మాబాబా ఉన్నారు కానీ పాత్ర వేరుగా ఉంది. డ్రామాలో మొదట మాధ్యమంగా సాకార బ్రహ్మా ఉండేవారు కానీ ఇప్పుడు ఫరిస్తా రూపంలో ఉన్నారు. బ్రహ్మాని తండ్రి అంటారు, బ్రహ్మా రచయిత కదా! ఈ పాత్ర మధ్యమధ్యలో పిల్లలని పాలన చేయడానికి నిమిత్తంగా ఉంది. బ్రహ్మాయే రచయిత మరియు రచన కార్యంలో ఇప్పుడు కూడా మరియు అంతిమం వరకు బ్రహ్మా పాత్రయే ఉంటుంది.

ఈరోజు రోజంతటిలో ఎవరి దగ్గరికి మాయ వచ్చింది? మనవడు, మనవరాలు ఎవరూ జ్ఞాపకం రాలేదా? సదా ఈవిధంగా సమర్థంగా ఉండండి మరియు దీనికి సహజవిధి - రెండు మాటలు స్మృతిఉంచుకోండి. రెండు మాటలైతే జ్ఞాపకం ఉంటాయి కదా? మురళీ అంతా మర్చిపోయినా కానీ రెండు మాటలు స్మృతి ఉంచుకోండి మరియు ప్రత్యక్షంలో చేస్తూ వెళ్ళండి. ఆ రెండు విషయాలు మీకు తెలుసు, క్రొత్త విషయాలేమీ కాదు. 1. శుభచింతన. వ్యతిరేకాన్ని కూడా మంచిగా చేసుకోండి, దీనినే శుభచింతన అంటారు. వ్యతిరేకం మంచిగా అవుతుందా మరియు మారుతుందా! పరిశీలించుకోండి - కర్మ చేస్తూ కూడా శుభచింతన నడుస్తుందా? అని 2. అందరిపట్ల శుభచింతకులుగా అవ్వాలి. శుభచింతన మరియు శుభ చింతకులు రెండింటికి సంబంధం ఉంది. శుభచింతన లేకపోతే శుభచింతకులుగా కూడా కాలేరు. కనుక ఈ రెండు విషయాల ధ్యాస ఉంచుకోవాలి. అర్థమైందా? ఏమి చేస్తారు? ఇది మర్చిపోకూడదు. ఎందుకంటే ఇప్పుడు చూస్తే చాలా సమస్యలు ఎలా వస్తున్నాయి అంటే ప్రజలు మీరు మాట ద్వారా చెప్తే అర్థం చేసుకోవటంలేదు కానీ శుభచింతకులుగా అయ్యి శుభమైన తరంగాలు ఇస్తే మారిపోతున్నారు. ఒక విషయంలో ముక్తులుగా కూడా అవ్వాలి. ఈ బ్రాహ్మణ జీవితంలో ముక్తులు అయ్యేవారు కదా! ముక్తి అవ్వడానికి 9 విషయాలు చెప్పాను. ఆ 9 విషయాలతో ముక్తి అయితే నవరత్నాలుగా అవుతారు.

ఈరోజు బాప్‌దాదా ఒక విషయం యొక్క స్మృతి ఇప్పిస్తున్నారు - ఎప్పుడైనా శారీరకంగా అనారోగ్యం వచ్చినా, మనస్సులో తుఫాను వచ్చినా, తనువులో అలజడి వచ్చినా, కుటుంబంలో అలజడి వచ్చినా, సేవలో కూడా అలజడి వచ్చినా ఏ రకమైన అలజడిలో కూడా బలహీనం కాకూడదు. విశాల హృదయం కలిగిన వారిగా అవ్వండి. బాబా హృదయం ఎంత ఉంటుంది, చిన్నదా ఏమిటి! బాబా విశాల హృదయుడు మరియు పిల్లలు చిన్న హృదయం గలవారిగా అయిపోతున్నారు. జబ్బు వస్తే ఏడవటం ప్రారంభిస్తున్నారు. జబ్బు వచ్చేసింది, జబ్బు వచ్చేసింది అని బలహీనం అవ్వడం మందా? ఇలా బలహీనం అయితే అనారోగ్యం పోతుందా లేదా పెరుగుతుందా? కర్మలఖాతా వచ్చింది, అనారోగ్యం వచ్చింది కానీ బలహీనత ద్వారా జబ్బు పెంచుకుంటున్నారు. అందువలన ధైర్యవంతులుగా అవ్వండి. బాబా కూడా సహాయకారి అవుతారు. ఏడుస్తూ - అయ్యో ఏమి చేయము, ఏమి చేయము అని అంటున్నారు మరియు మరలా బాబా

Created by Universal Document Converter

సహాయం చేయటం లేదు అంటున్నారు. ఇలా అనకండి. ఎవరైతే ధైర్యం పెట్టుకుంటారో వారికే సహాయం లభిస్తుంది. మొదట పిల్లల ధైర్యం తర్వాత బాబా సహాయం లభిస్తుంది. ధైర్యంలో ఓడిపోతున్నారు, మరలా బాబా సహాయం లభించడం లేదు అని ఆలోచిస్తున్నారు. బాబా కూడా సమయానికి చేయడం లేదు అంటున్నారు. కేవలం సగం పదాన్నే స్మృతి చేయకండి. బాబా సహాయకారియే కానీ ఎవరికి? సగం వాక్యం మరిచిపోతున్నారు. మహారథీలకే బాబా సహాయం చేస్తారేమో, మాకు చేయటమే లేదు, మాకు ఇవ్వడం లేదు అని సగమే జ్ఞాపకం ఉంచుకుంటున్నారు. కానీ బాబాకి మొదట మీరు; ఆ తర్వాత మహారథీలు. మనస్సుని బలహీనం చేసుకోవద్దు. మనస్సులో ఏదైనా అలజడి వస్తుంది కానీ  ఆ సమయంలో కూడా నిర్ణయశక్తి కావాలి. మీ మనస్సు బాబా వైపు ఉన్నప్పుడే ఆ నిర్ణయశక్తి కూడా వస్తుంది. ఆ అలజడితోనే ఉంటే అవునా – కాదా? అవునా – కాదా? అని అలజడిలోనే ఉండిపోతారు. అందువలన మనస్సుతో కూడా బలహీనులుగా అవ్వద్దు. అలాగే ధనంలో కూడా లోటుపాట్లు వస్తాయి. కోటీశ్వరులకే అలా జరుగుతున్నప్పుడు వారి ముందు మీరు ఎంత? అది అయితే జరగవలసిందే. కానీ మీకైతే పక్కా నిశ్చయం ఉంది కదా! బాబా మాకు తోడు అని సత్యంగా ఉంటే ఎటువంటి పరిస్థితులోనైనా బాప్‌దాదా పప్పు, రొట్టె తప్పక పెడతారు. రెండు, రెండు కూరలు పెట్టరు. కానీ పప్పు, రొట్టె పెడతారు అలాగని పనితో అలసిపోయి బాబా పప్పు, రొట్టె పెడతారని కూర్చోకండి.  ఇలా సోమరితనం, బద్ధకం ఉన్నవారికి లభించదు. సత్యమైన మనస్సుకే బాబా రాజీ అవుతారు. అలాగే కుటుంబంలో కూడా గొడవలు వస్తాయి. అతి తర్వాత అంతం అవుతుందని మీరు చెప్తారు కదా! అలాగే సమయం అతిలోకి వెళ్తుంది. వెళ్ళాలి కూడా. అటువంటి సమయంలో కుటుంబంలో గొడవలు  లేకుండా ఉండవు, గొడవలు వస్తాయి. కానీ మీరు నిమిత్తులుగా అయ్యి సాక్షిగా అయ్యి పరిస్థితిని బాబా యొక్క శక్తితో పరిష్కరించండి. గృహస్థీగా అయ్యి ఆలోచిస్తే ఇంకా అలజడి అవుతుంది. అందువలన మొదట పూర్తిగా అతీతంగా, నిమిత్తంగా అయిపోండి. నాది అనే భావన ఉండకూడదు.  ఈ నాది అనేది అంటే నా పేరు పాడైపోతుంది, నన్ను నిందిస్తారు, నా పిల్లలని మరియు నన్ను...... నా అత్తగారు నన్ను ఇలా చేస్తుంది..... ఇలా నాది అనే భావం వస్తే అన్ని విషయాలు వచ్చేస్తాయి. నాది అనేది ఎక్కడ వస్తుందో అక్కడ బుద్ధికి వలయం అయిపోతుంది. మారిపోతుంది. ఎక్కడైనా కానీ బుద్ధి అలజడిలో మారిపోయింది అంటే నాది అనే భావం ఉన్నట్లు భావించండి. దానిని పరిశీలించుకోండి, ఎంతగా పరిష్కరించాలనుకుంటే అంతగా అలజడి చేస్తుంది. అందువలన అన్ని విషయాలులో ఏవిధంగా అవ్వకూడదు? బలహీనులుగా అవ్వకూడదు. ఏవిధంగా అవ్వకూడదు? (బలహీనులుగా  కాకూడదు) కేవలం చెప్పటం కాదు, చేయాలి. భగవంతుని పిల్లలు ఇది అయితే పక్కా ప్రతిజ్ఞ కదా! దీనిని మాయకూడా చలింపచేయలేదు. ఇది పక్కా ప్రతిజ్ఞ. నిశ్చయం అయినా కానీ  భగవంతుని పిల్లలు కూడా బలహీనం అయిపోతుంటే ఇక  విశాల హృదయం పెట్టుకునే వారు ఎవరు అవుతారు? ఇంకెవరైనా అవుతారా? మీరే కదా! కనుక ఏమి చేస్తారు? ఇప్పుడు సమర్థంగా అవ్వండి మరియు తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలం అనే పాఠం పక్కా  చేసుకోండి. కచ్చాగా ఉండటం కాదు, పక్కా చేసుకోండి.అందరు ధైర్యవంతులే కదా? ధైర్యం ఉందా? డైమండ్ జూబ్లీ గురించి సంతోషంగా ఉంది కదా? బాప్‌దాదా సమాచారం వింటూనే ఉంటారు. మొదట ఢిల్లీలో ప్రారంభించారు, బాగా చేసారు. రాజస్థాన్‌లో మీ పాదం

Created by Universal Document Converter

పెట్టి జమ చేసుకున్నారు. ఇప్పుడు అందరు చేస్తున్నారు. కానీ స్మృతి ఉంచుకోవాలి. బాప్‌దాదా ఈ డైమండ్ జూబ్లీ సంవత్సరంలో ప్రతి జోన్‌కి ఏదోక పని ఇచ్చారు. యువకులకి పని ఇచ్చారు, కుమారీలకు పని ఇచ్చారు, కుటుంబం వారికి పని ఇచ్చారు ఆ పని చేయడం మర్చిపోకూడదు. బాప్‌దాదా దగ్గరికి ఏదోకటి, చిన్న నెక్లెస్ తయారుచేసి తీసుకురండి, కంకణం తయారుచేసి తీసుకురండి, పెద్దహారం తయారుచేసి తీసుకురండి కానీ ఏదోకటి తప్పనిసరిగా తీసుకురావాలి. ఖాళీ చేతులతో రాకూడదు. ధైర్యం ఉంది కదా? తయారుచేస్తారు కదా? బాప్‌దాదా అయితే కంకణమే తీసుకురండి అంటారు, ఎందుకంటే చాలా ఆత్మలు లోపల అలజడితో చాలా దు:ఖీగా ఉన్నారు, వారిలో ముందుకి వెళ్ళే ధైర్యం లేదు. మాస్టర్ సర్వశక్తివంతులైన అయిన మీరు వారికి ధైర్యం ఇస్తే వచ్చేస్తారు. ఎవరికైనా కాళ్ళు లేకపోతే కర్రకాళ్ళు తయారుచేసి ఇస్తే వాటి ఆధారంతో నడుస్తారు కదా! అలాగే మీరు ధైర్యం అనే కాళ్ళు ఇవ్వండి, కర్రవి కాదు. ధైర్యం అనే కాళ్ళు ఇవ్వండి. చాలా దు:ఖీగా ఉన్నారు, దయాహృదయులుగా అవ్వండి. బాప్‌దాదా అజ్ఞాని పిల్లలని కూడా చూస్తారు కదా - లోపల ఏమి పరిస్థితి ఉంది అని. బయటికి షోగా చాలా టిప్‌టాప్‌గా ఉన్నారు కానీ లోపల చాలా చాలా దు:ఖం ఉంది. మీరు చాలా మంచి సమయానికి పిల్లలు అయ్యారు అంటే రక్షించబడ్డారు. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ సమర్థ ఆత్మలకు, సర్వమాయాజీత్, ప్రకృతి జీత్ ఆత్మలకి, సదా తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలకు, సదా మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వజ్రోత్సవ సంవత్సరంలో విశేష ధ్యాస పెట్టుకుని సమయం మరియు సంకల్పం యొక్క ఖజానాలను జమ చేసుకోండి ... 16-2-96

ఈరోజు త్రిమూర్తి రచయిత అయిన శివబాబా పిల్లలకి మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లలు బాబాకి శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు. బాబా దానికి ఫలితంగా మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు.

1. శివజయంతి యొక్క 2. వజ్రోత్సవం యొక్క 3. వర్తమాన సమయంలో ఉత్సాహ, ఉల్లాసాలతో సేవ చేయడానికి, శుభాకాంక్షలు ఇస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలందరికి బాప్‌దాదా ఈ మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాబా దగ్గరికి అందరి మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో చేసిన సేవా సమాచారం చేరుకుంది. ఈ అలౌకిక జయంతి కల్పమంతటిలో ఇంకెప్పుడు జరగదు. ఎందుకంటే మొత్తం కల్పంలో దేవాత్మలైనా, మహాత్మలైనా, సాధారణాత్మలైనా కానీ ఆత్మలు, ఆత్మల జయంతి జరుపుకుంటారు. కానీ ఈ సంగమయుగంలో శ్రేష్టాత్మలైన మీరు ఎవరి జయంతి జరుపుకోవడానికి వచ్చారు? పరమాత్మ యొక్క జయంతి జరుపుకోవడానికి వచ్చారు మరియు పరమాత్మ పిల్లల జయంతి జరుపుతున్నారు. సత్య-త్రేతాయుగాలలో కూడా మీ జయంతిని పరమాత్మ జరుపరు. మీరు పరమాత్మ జయంతిని జరుపరు. అంటే మీరు ఎంత [illegible], పదమాపద

Created by Universal Document Converter

పెట్టి జమ చేసుకున్నారు. ఇప్పుడు అందరు చేస్తున్నారు. కానీ స్మృతి ఉంచుకోవాలి. బాప్‌దాదా ఈ డైమండ్ జూబ్లీ సంవత్సరంలో ప్రతి జోన్‌కి ఏదోక పని ఇచ్చారు. యువకులకి పని ఇచ్చారు, కుమారీలకు పని ఇచ్చారు, కుటుంబం వారికి పని ఇచ్చారు ఆ పని చేయడం మర్చిపోకూడదు. బాప్‌దాదా దగ్గరికి ఏదోకటి, చిన్న నెక్లెస్ తయారుచేసి తీసుకురండి, కంకణం తయారుచేసి తీసుకురండి, పెద్దహారం తయారుచేసి తీసుకురండి కానీ ఏదోకటి తప్పనిసరిగా తీసుకురావాలి. ఖాళీ చేతులతో రాకూడదు. ధైర్యం ఉంది కదా? తయారుచేస్తారు కదా? బాప్‌దాదా అయితే కంకణమే తీసుకురండి అంటారు, ఎందుకంటే చాలా ఆత్మలు లోపల అలజడితో చాలా దు:ఖీగా ఉన్నారు, వారిలో ముందుకి వెళ్ళే ధైర్యం లేదు. మాస్టర్ సర్వశక్తివంతులైన అయిన మీరు వారికి ధైర్యం ఇస్తే వచ్చేస్తారు. ఎవరికైనా కాళ్ళు లేకపోతే కర్రకాళ్ళు తయారుచేసి ఇస్తే వాటి ఆధారంతో నడుస్తారు కదా! అలాగే మీరు ధైర్యం అనే కాళ్ళు ఇవ్వండి, కర్రవి కాదు. ధైర్యం అనే కాళ్ళు ఇవ్వండి. చాలా దు:ఖీగా ఉన్నారు, దయాహృదయులుగా అవ్వండి. బాప్‌దాదా అజ్ఞాని పిల్లలని కూడా చూస్తారు కదా - లోపల ఏమి పరిస్థితి ఉంది అని. బయటికి షోగా చాలా టిప్‌టాప్‌గా ఉన్నారు కానీ లోపల చాలా చాలా దు:ఖం ఉంది. మీరు చాలా మంచి సమయానికి పిల్లలు అయ్యారు అంటే రక్షించబడ్డారు. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ సమర్థ ఆత్మలకు, సర్వమాయాజీత్, ప్రకృతి జీత్ ఆత్మలకి, సదా తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలకు, సదా మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వజ్రోత్సవ సంవత్సరంలో విశేష ధ్యాస పెట్టుకుని సమయం మరియు సంకల్పం యొక్క ఖజానాలను జమ చేసుకోండి ... 16-2-96

ఈరోజు త్రిమూర్తి రచయిత అయిన శివబాబా పిల్లలకి మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లలు బాబాకి శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు. బాబా దానికి ఫలితంగా మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు.

1. శివజయంతి యొక్క 2. వజ్రోత్సవం యొక్క 3. వర్తమాన సమయంలో ఉత్సాహ, ఉల్లాసాలతో సేవ చేయడానికి, శుభాకాంక్షలు ఇస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలందరికి బాప్‌దాదా ఈ మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాబా దగ్గరికి అందరి మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో చేసిన సేవా సమాచారం చేరుకుంది. ఈ అలౌకిక జయంతి కల్పమంతటిలో ఇంకెప్పుడు జరగదు. ఎందుకంటే మొత్తం కల్పంలో దేవాత్మలైనా, మహాత్మలైనా, సాధారణాత్మలైనా కానీ ఆత్మలు, ఆత్మల జయంతి జరుపుకుంటారు. కానీ ఈ సంగమయుగంలో శ్రేష్టాత్మలైన మీరు ఎవరి జయంతి జరుపుకోవడానికి వచ్చారు? పరమాత్మ యొక్క జయంతి జరుపుకోవడానికి వచ్చారు మరియు పరమాత్మ పిల్లల జయంతి జరుపుతున్నారు. సత్య-త్రేతాయుగాలలో కూడా మీ జయంతిని పరమాత్మ జరుపరు. మీరు పరమాత్మ జయంతిని జరుపరు. అంటే మీరు మంత పదమాపదమ

Created by Universal Document Converter

భాగ్యశాలి ఆత్మలు! ఇలా మీ శ్రేష్ఠ భాగ్యం గురించి ఎప్పుడైనా కలలో అయినా కానీ ఆలోచించారా? ఆలోచించలేదా? కానీ ఈరోజు సాకారరూపంలో జరుపుకుంటున్నారు. సంతోషంగా ఉంది కదా? భారత వాసీయులు అయినా, విదేశీయులు అయినా, మధువనం వారు అయినా కానీ ఈ గ్రూప్‌లో కూర్చున్న వారందరూ ఎంత అదృష్టవంతులు! లోపల ఏమి పాట పాడుతున్నారు? ఓహో నా భాగ్యం! బాబా కూడా పాట పాడుతున్నారు – ఓహో నా పిల్లల భాగ్యం! సేవాధారి గ్రూప్ కూర్చున్నారు కదా! అన్ని వైపుల యొక్క విశేషమైన వారు. విశేష సేవ యొక్క విశేష ప్రత్యక్షఫలం పొందే ఆత్మలు. బాబా కూడా ఇటువంటి శ్రేష్ఠ పిల్లలను చూసి హర్షిస్తున్నారు. పిల్లలు ఎక్కువగా హర్షిస్తున్నారా? బాబా ఎక్కువగా హర్షిస్తున్నారా? ఇద్దరూనా? లేక బాబాకి ఎక్కువ ఉంటుందా లేదా మీకు ఎక్కువగా ఉందా?

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సేవాధారి వజ్రాల మాలను చూస్తున్నారు. మీరందరు కూడా మాలలో ఉన్నారు కదా? బాబా కంఠానికి ఉన్న మాలలోని మెరిసే వజ్రంగా అయ్యారా లేక ఇంకెవరైనా ఉంటారా? మీరే కదా ఇతరులు కాదు కదా? 108 మాల అని ప్రజలు కూడా అంటారు. కానీ బాప్‌దాదా మెడలో వజ్రాలైన మీ అందరి యొక్క మాల ఎంత పెద్దదిగా ఉంది? కేవలం 108 అయితే క్రింద కూర్చున్నవారు సరిపోతారు. వెనుక ఉన్నవారు కూడా ఉన్నారు కదా? మొదట వెనుక ఉన్నవారే. బాప్‌దాదా వెనుక వారికి ఎక్కువ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇది కూడా త్యాగానికి ప్రత్యక్షఫలం. క్రింద (బయట) ఉన్నవారికి ఇంకా ఎక్కువ శుభాకాంక్షలు. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క విశేషత చూస్తున్నారు. సంపూర్ణంగా అవ్వకపోయినా, పురుషార్థి అయినా కానీ బాబా పిల్లలలో ఏ విశేషత లేకుండా ఒకరు కూడా లేరు. అందరిలో ఏదోక విశేషత ఉంటుంది. అన్నింటికంటే మొదటి విశేషత కోట్లలో కొద్దిమంది అనే జాబితాలోకి వచ్చారు కదా! పెద్ద పెద్ద తపస్వీలు, మహాన్ ఆత్మలు 16,108 జగద్గురువు అయినా, శాస్త్రవాదులైనా, మహామండలేశ్వరులు అయినా కానీ బాబాని తెలుసుకోలేదు. కానీ బాబా యొక్క పిల్లలందరు బాబాని తెలుసుకున్నారు కదా! బాబాని తెలుసుకోవటం అనేది ఎంత పెద్ద విశేషత. మనస్సుతో నా బాబా అంటున్నారు కదా! నా బాబా అన్నారు అంటే అధికారిగా అయిపోయారు కదా! దీనిని ఏమంటారు? బాబాని పరిశీలించారు, గుర్తించారు. ఇలా గుర్తించడం కూడా బుద్ధి యొక్క విశేషత, పరిశీలనా శక్తి. అంటే మీ అందరి పరిశీలనా శక్తి చాలా శ్రేష్ఠమైనది. మంచిది. ఈరోజు విశేషంగా జరుపుకోవడానికి వచ్చారు కదా? ఈరోజు జరుపుకునే రోజా లేక వినే రోజా? వినాలి కూడా? మంచిది.

శివరాత్రి అంటున్నారు కానీ మీ కోసం ఇప్పుడు ఏమిటి?మీకు రాత్రి కాకపోతే ఏమిటి? అమృతవేళ. మీరు రాత్రి నుండి తొలగిపోయారా లేదా  ఇంకా కొంచెం రాత్రి ఉందా? సెలవు తీసుకుని వెళ్ళిపోయిందా? కొంచెం అయినా  ఏ రకంగా అయినా అంధకారం ఉందా లేక సమాప్తి అయిపోయిందా? అమృతవేళ సదా వరదాని సమయం మీకు రోజూ వరదానం లభిస్తుంది కదా? బాబా రాత్రిలో వస్తారు అని మీరు చెప్తారు. కానీ మనకి అయితే అమృతవేళ స్వర్ణిమ ఉదయం, వజ్రతుల్య ఉదయం అయిపోయింది. మీ యొక్క ఈ వరదాని స్వరూపాన్ని చూస్తున్నారా? మాయ మీ వరదానాన్ని మరిపింపచేయటం లేదు కదా? మాయ వస్తుందా? అప్పుడప్పుడు వస్తుందా? మాయ అయితే అంతిమ ఘడియ వరకు వస్తుంది. మామూలుగా వెళ్ళిపోదు. కానీ మాయ పని

Created by Universal Document Converter

రావటం మరియు మీ పని దూరం నుండే పారద్రోలాలి. వచ్చిన తర్వాత పంపించడం కాదు. ఆ సమయం ఇప్పుడు సమాప్తి అయిపోయింది. మాయ వచ్చింది. మిమ్మల్ని కదిలించింది మరలా మీరు దానిని వెళ్ళగొట్టారు అంటే సమయం వ్యర్థం అయిపోయింది కదా! కానీ శాంతి యొక్క సాధనాల ద్వారా మీరు దూరం నుండే ఇది మాయ అని గ్రహిస్తున్నారు. దీనిలో కూడా సమయం వ్యర్ధం చేసుకోకండి మరియు మాయ కూడా చేస్తుంది రానిస్తున్నారు కదా అని. ఇక వచ్చేటువంటి అలవాటు అయిపోతుంది. ఎలా అయితే ఏదైనా పశువునైనా, జంతువునైనా మీ ఇంటికి వచ్చే అలవాటు చేస్తే మరలా మీరు విసిగిపోయి పారద్రోలినా కానీ అలవాటు అయిపోతుంది కదా! బాప్‌దాదా చెప్పారు కదా – కొంతమంది పిల్లలు మాయకి తేనీటి విందు ఇస్తున్నారు. ఏ తేనీరు త్రాగిస్తున్నారో తెలుసా? తెలుసు కదా? ఏమి చేయము, ఎలా చేయము, ఇప్పుడు పురుషార్ధులం, ఇప్పుడింకా సంపూర్ణంగా కాలేదు. చివరికి అయిపోతాము... ఈ సంకల్పాలే తేనీటివిందు. అది చూస్తుంది నీరు – టీ లభిస్తుంది అని. ఎవరికైనా టీ – నీరు ఇస్తే వారు వెళ్ళిపోతారా లేక కూర్చుంటారా? ఎప్పుడైనా పరిస్థితి వచ్చినప్పుడు ఎందుకు, ఏమిటి, ఈవిధంగా అప్పుడప్పుడు అవుతూనే ఉంటుంది. ఇప్పుడు ఎవరు పాస్ అయ్యారు. అందరి దగ్గర ఉంది అని అనటం అంటే మాయని ఆతిధ్యం ఇచ్చినట్లు. కొంచెం ఉప్పు కలిపిన పిండివంట (హాట్), కొంచెం తీపి కలిగినది (స్వీట్) కూడా తినిపిస్తున్నారు. మరలా ఏమి చేస్తున్నారు? మరలా విసిగిపోయి బాబా నీవే పారద్రోలు అంటున్నారు. మీరు రానిస్తున్నారు, బాబా పారద్రోలాలి, ఎందుకు? ఎందుకు రానిస్తున్నారు? మాయ మాటిమాటికి ఎందుకు వస్తుంది? ప్రతి సమయం, ప్రతి కర్మ చేస్తూ త్రికాలదర్శి సీట్‌పై సెట్ అవ్వటం లేదు. త్రికాలదర్శి అంటే భూతకాలం, వర్తమానం మరియు భవిష్యత్తు తెలిసినవారు. ఎందుకు, ఏమిటి అనరు. త్రికాలదర్శి అయిన కారణంగా మొదటే తెలుసుకుంటారు. ఈ విషయాలు రావలసిందే, జరగవలసిందే, స్వయం ద్వారా అయినా, ఇతరుల ద్వారా అయినా, మాయ ద్వారా అయినా, ప్రకృతి ద్వారా అయినా, అన్ని రకాలుగా పరిస్థితులు వస్తాయి; రావల్సిందే అని. కానీ స్వస్థితి శక్తిశాలిగా ఉంటే పరిస్థితి దాని ముందు ఏమి కాదు. పరిస్థితి ఉన్నతమైనదా లేక స్వస్థితి ఉన్నతమైనదా? లేదా అప్పుడప్పుడు స్వస్థితి ఉన్నతంగా. అప్పుడప్పుడు పరిస్థితి ఉన్నతంగా ఉంటుందా? దీనికి సాధనం 1. ఆది, మధ్య, అంత్యం మూడు కాలాలు పరిశీలించుకుని, అర్ధం చేసుకుని ఏదైనా చేయండి. కేవలం వర్తమానాన్ని చూడకండి. కేవలం వర్తమానాన్నే చూస్తే ఒకోసారి పరిస్థితి ఉన్నతంగా, ఒకోసారి స్వస్థితి ఉన్నతంగా అవుతుంది. ప్రపంచంలో కూడా చెప్తారు – మొదట ఆలోచించండి. తర్వాత చేయండి అని. ఆలోచించి చేయకుండా, చేసిన తర్వాత ఆలోచిస్తే పశ్చాత్తాపరూపం అవుతుంది. ఇలా చేయకూడదు. ఇలా చేయాలి, ఇలా వెనుక ఆలోచించడం అంటే పశ్చాత్తాపరూపం మరియు మొదట ఆలోచించటం అనేది జ్ఞానీ ఆత్మ గుణం. ద్వాపర, కలియుగాలలో అనేక రకాలుగా పశ్చాత్తాపమే పొందారు కదా? కానీ ఈ సంగమయుగంలో పశ్చాత్తాపపడటం అంటే జ్ఞానీ ఆత్మ కాదు. ఇలా మిమ్మల్ని మీరు తయారుచేసుకోండి – మీలో మీకు కూడా, మనస్సులో కూడా ఒక సెకను కూడా పశ్చాత్తాపం ఉండకూడదు.

ఈ వజ్రోత్సవంలో విశేషంగా రోజంతటిలో 1. సమయం మరియు 2. సంకల్పం ఈ రెండు ఖజానాలపై పూర్తి ధ్యాస పెట్టండి. ఖజానాలు చాలా ఉన్నాయి కానీ విశేషంగా ఈ రెండు

Created by Universal Document Converter

ఖజానాలపై ధ్యాస పెట్టండి. ప్రతి రోజూ శ్రేష్ఠ, శుభ సంకల్పాలు ఎన్ని జమ చేసుకున్నాను? అని. ఎందుకంటే మొత్తం కల్పానికి జమ చేసుకునే బ్యాంక్ ఇప్పుడే తెరిచి ఉంటుంది. సత్యయుగంలో జమ బ్యాంక్ మూసేస్తారు. ఈ బ్యాంక్ ఉండదు. మామూలు బ్యాంక్ కూడా ఉండదు. ఎవరి నుండి కొంచెం కూడా తీసుకోవలసిన అవసరం ఉండదు. అంతగా మీ దగ్గర ధనం ఉంటుంది. బ్యాంక్‌లో ధనం ఎందుకు ఉంచుకుంటారు? రక్షణ కోసం మరియు వడ్డీ లభిస్తుంది. కొందరు తెలివిగా ఆ వడ్డీతోనే నడుస్తారు. ఈ సమయంలో ఆ తెలివి ఉంటే మంచిది. జమ చేసుకుంటున్నారు కదా! కానీ ఆ వడ్డీని ఏవిధంగా ఉపయోగిస్తున్నారు అనేది చూసుకోవాలి. సత్యయుగంలో అయితే ఈ బ్యాంక్ ఉండదు మరియు ఆత్మిక ఖజానా జమ చేసుకునే బ్యాంక్ కూడా ఉండదు. రెండు బ్యాంకులు ఉండవు. ఈ సమయంలో అయితే ఒకటికి కోటానుకోట్ల రెట్లు లభించే బ్యాంక్ ఉంటుంది. లెక్క ఉంది. వజ్రోత్సవంలో సత్యమైన వజ్రంగా అవ్వవలసిందే; ఇది పక్కాయే కదా? అవ్వగలమో–లేదో? అనే సంకల్పం ఎప్పుడైనా వస్తుందా? ఏమో తెలియదు అనేది రావటం లేదు కదా? ఏదైనా కానీ, త్యాగం చేయవలసి వచ్చినా, తపస్సు చేయవలసి వచ్చినా, నిర్మానంగా అవ్వవలసి వచ్చినా ఏది ఏమైనా కానీ తప్పకుండా తయారవ్వాలి. అవుతారా? అవ్వరా? చెప్పండి (అవుతాం) అలాగే అనటం చాలా సహజం. కానీ అలా తయార్వటంలో ధ్యాస పెట్టాలి. మొట్టమొదట ఈ నేను అనే మాటను  త్యాగం చేయాలి. నేను అనే మాట చాలా పాతది. కానీ ఈరోజుల్లో ఇది చాలా రాయల్ రూపంగా అయిపోయింది. భాషలో కూడా నేను అనే మాట సమాప్తి అయిపోయి బాబా – బాబా అనే మాట రావాలి. సాధారణ విషయమే చెప్పటంలో ఎలా చెప్తారో చూడండి. నేను యోగ్యుడిని కదా అందువలన సౌకర్యాలు మరియు సేవ కూడా ఆవిధంగానే లభించాలి. నేను యోగ్యుడిని, నేను చేస్తున్నాను అని అనటం సత్యమేనా? చేసేది మీరే కదా అయితే నేను చేస్తున్నాను అని ఎందుకు అనకూడదు! నేను సత్యం, నేను అసత్యం, నేను చేస్తున్నాను...... ఇలా అంటున్నారంటే మీరే  చేస్తున్నారు కదా కానీ చేస్తున్నాను అని ఎందుకు అనకూడదు! మీరు చేయటంలేదా? బాబా చేస్తున్నారా? బాబా చేయించేవారు కానీ చేసేవారు మీరే. అయితే నిజానికి నేను అనటం తప్పు ఎలా అయ్యింది? నేను అనే మాటను ప్రయోగిస్తున్నారు వాస్తవానికి నేను అనే మాట ఎవరికి వర్తిస్తుంది? ఆత్మకా లేక శరీరానికా? నేనెవరు? ఆత్మ  కదా, శరీరం కాదు. ఆత్మాభిమానిగా అయ్యి నేను ఆత్మను అనే స్మృతిలో నేను అనే మాట వాడితే అది సత్యమే  కానీ దేహాభిమానంతో నేను అని అనటం తప్పు. రోజంతటిలో నేను అనే మాట చాలా సార్లు వస్తుంది మరియు రావల్సిందే. నేను అనే మాట వస్తున్నప్పుడు నేనెవరు? అనేది అభ్యాసం చేయండి. వాస్తవానికి నేను అంటేనే ఆత్మ. శరీరాన్ని నాది అంటారు. ఆత్మాభిమానిగా అయ్యి నేను అని అంటే ఆత్మకి స్వతహాగానే బాబా స్మృతి ఉంటుంది. చెప్పవలసిన అవసరం లేదు. నేను ఆత్మను అనే అభ్యాసం చేయండి. నేను అని అన్నప్పుడు మీ నామ రూపాల స్మృతి సహజంగా వచ్చే అభ్యాసం అయిపోయింది కదా! నేనెవరు? అంటే నేను ఫలానా అని సహజంగా వచ్చేస్తుంది. ఆలోచించవలసిన పని ఉండటం లేదు. ఇలా వ్యతిరేక భావంతో నేను అనే మాటని వాడుతున్నారు. కనుకనే శ్రమ ఎక్కువ మరియు ప్రాప్తి తక్కువ అయిపోతుంది. కొంతమంది పిల్లలు అంటున్నారు – చాలా సేవ చేస్తున్నాం. చాలా శ్రమ చేస్తున్నాం కానీ ఫలం అంతగా రావటంలేదు అని దానికి కారణం ఏమిటి? వరదానం అయితే అందరికీ ఒక్కటే, 60 సంవత్సరాల వారు అయినా, ఒక

Created by Universal Document Converter

నెల వారికి అయినా ఒక్కటే. ఖజానా అందరికీ ఒకే విధంగా లభించింది. పాలన, దినచర్య, మర్యాదలు అందరికీ ఒక్కటే. వేర్వేరుగా లేవు. విదేశీయులకి ఒకవిధమైన మర్యాదలు, భారతవాసీయులకి ఒకవిధమైన మర్యాదలు అలా లేవు కదా! కొంచెం కొంచెం తేడా ఉందా? లేదు కదా! అన్నీ ఒకటే అయినప్పుడు కొందరికి సఫలత లభిస్తుంది, కొందరికి తక్కువ లభిస్తుంది. దానికి కారణం ఏమిటి? బాబా తక్కువ సహాయం చేస్తున్నారా? కొందరికి ఎక్కువ, కొందరికి తక్కువ ఇస్తున్నారా? లేదు! అయినా ఎందుకు అలా అవుతుంది? దాని అర్ధం ఏమిటి? అది మీ పొరపాటు. ఒక్కొక్కసారి వస్తే దేహాభిమానం యొక్క నేను అనే భావం వస్తుంది. ఒక్కొక్కసారి తోటి వారి సఫలత చూసి ఈర్ష్య కూడా వస్తుంది. ఆ ఈర్ష్య కారణంగా మనస్సుతో సేవ చేయవలసింది, బుద్ధితో చేస్తున్నారు కానీ మనస్సుతో చేసిన సేవకే ఫలితం లభిస్తుంది. కొన్నిసార్లు పిల్లలు బుద్ధితో సేవ చేస్తున్నారు. మనస్సు మరియు బుద్ధి కలిపి చేయడంలేదు. మంచి బుద్ధి ఉంది దానిని కార్యంలో ఉపయోగించటం మంచిదే కానీ కేవలం బుద్ధినే కాదు. మనస్సుతో చేసేవారి మనస్సులో బాబా యొక్క స్మృతి కూడా సదా ఉంటుంది. కేవలం బుద్ధితో చేస్తే బుద్ధిలో కొంచెం సమయమే స్మృతి ఉంటుంది - బాబా చేయించేవారు, చేయించేవారు బాబా అనుకుంటారు మరలా కొంచెం సమయం తర్వాత నేను అనే భావం వచ్చేస్తుంది. అందువలన బుద్ధి మరియు మనస్సు రెండింటి యొక్క సమానత ఉంచుకోండి.

వజ్రోత్సవంలో ఏమి చేయాలో చెప్పాను కదా! విశేషంగా పొదుపుఖాతాను జమ చేసుకోండి. రోజంతటిలో నా ద్వారా ఎటువంటి పొరపాటు జరగలేదు, ఎవరికి దు:ఖం ఇవ్వలేదు, ఎవరితో గొడవ పడలేదు. అంటే ఏమి పోగొట్టుకోలేదు మంచి విషయమే. ఏమీ పోగొట్టుకోలేదు సరే కానీ జమ చేసుకున్నారా? సేవ కూడా చేసారు. కానీ మీ ఆత్మీయతతో సేవలో సఫలత పొందారా? సఫలతను జమ చేసుకున్నారా? సమయాన్ని సేవలో ఉపయోగించారు మంచిదే. కానీ ఏ విధితో సేవ చేసారు? కొందరు అంటున్నారు - మేము రోజంతా ఎంతగా సేవలో బిజీగా ఉంటున్నామో మాకే తెలియదు. అలా బిజీగా ఉంటున్నారు మంచిదే. కానీ సేవ యొక్క ప్రత్యక్షఫలం జమ అయ్యిందా? లేక కేవలం శ్రమ చేసారా? 8 గంటలు సేవలో వినియోగించారు. కానీ 8 గంటలు సేవలో జమ అయ్యాయా? సమయం అంతా జమ అయ్యిందా? లేక సగం జమ అయ్యి మిగతా సగం పెరిగెత్తడం మరియు ఆలోచించడంలో పోయిందా? శ్రేష్ట సంకల్పాలు, శుభభావన, శుభకామన యొక్క సంకల్పాలు జమ అవుతాయి. రోజంతటి యొక్క జమ ఖాతాను వ్రాసుకోండి. జమ ఖాతా పెరుగుతూ ఉంటే స్వతహాగానే వజ్రంగా అవ్వవలసిందే. ఇప్పుడు కూడా సమయం మరియు సంకల్పాలు మంచిగా ఉంటంలేదు. చెడులో ఉండటంలేదు. చెడుగా ఉండటంలేదు అంటే రక్షించుకున్నారు. కానీ మంచిలో జమ అయినవా? అర్ధమైందా? సమయం మరియు సంకల్పాలను పొదుపు చేయండి. ఇప్పుడు ఎంతగా పొదుపు చేస్తారో, జమ చేస్తారో అంతగానే మొత్తం కల్పంలో రాజ్యం చేస్తారు మరియు పూజ్యులుగా కూడా అవుతారు. సాకారరూపంలో ద్వాపరయుగం నుండి పడిపోయే కళలోకి వచ్చేస్తారు. కానీ మీరు జమ చేసుకున్న ఖాతా మీ జడ చిత్రాలను పూజ్యనీయంగా చేస్తుంది. సమయం వ్యర్ధంగా లేదా సాధారణంగా పోతుందా అనేది వ్రాసుకోండి. అప్పుడు మీకే తెలిసిపోతుంది. సాధారణ సంకల్పాలు ఎన్ని ఉంటున్నాయి? అనేది కూడా పరిశీలించుకోండి. కానీ ఒక్క విషయం జ్ఞాపకం ఉంచుకోండి. ఒకవేళ ఈరోజు మీ యొక్క జమ ఖాతా చాలా తక్కువ

Created by Universal Document Converter

అయ్యింది అనుకోండి. దాన్ని చూసి మీరు బలహీనులుగా అవ్వకండి. జమ చేసుకోవడానికి ఇప్పుడు కూడా అవకాశం ఉంది అని భావించండి. ఇలా మీకు మీరు ఉత్సాహ ఉల్లాసాలలోకి రండి. మీతో మీరు పోటీపడండి, ఇతరులతో కాదు. ఈరోజు 8 గంటలు జమ అయితే రేపు 10 గంటలు జమ చేసుకుంటాను అని మీతో మీరు పోటీ పడండి అంతే కానీ బలహీనులుగా అవ్వకూడదు. ఎందుకంటే ఇప్పుడు కూడా జమ చేసుకునే సమయం మిగిలి ఉంది. బాగా ఆలస్యం అయిపోయింది అనే బోర్డు ఇంకా పెట్టలేదు. అంతిమ ఫలితం యొక్క సమయం ఇప్పుడు ఇంకా చెప్పలేదు. లౌకికంలో కూడా పేపర్ యొక్క తారీఖు నిర్ణయం అయినప్పుడు మంచి పురుషార్థీలు ఏమి చేస్తారు? భాధపడతారా? లేక పురుషార్థాన్ని పెంచుకుంటారా? అలాగే మీరు కూడా బలహీనంగా అవ్వకండి. నేను ఇంకా నా ఖాతాను పెంచుకోవాలి అనే మరింత ఉత్సాహ ఉల్లాసాలలోకి వచ్చి ధృడసంకల్పం చేయండి. అర్థమైందా? బలహీనంగా అవ్వరు కదా! ఒకవేళ అయితే బాబా మరలా శ్రమ చేయవలసి ఉంటుంది. ఏమయిపోయిందో... ఇలా అయిపోయింది... బాబా రక్షించు, రక్షించు అంటూ పెద్ద, పెద్ద ఉత్తరాలు వ్రాయటం మొదలు పెడతారు. ఇక అలా చేయకూడదు. మమ్మల్ని రక్షించు అని, మీ జడచిత్రాల దగ్గరకు వెళ్ళి అడుగుతారు కదా! అంటే మీరు రక్షించేవారు అంతేకానీ రక్షించు, రక్షించు అనేవారు కాదు.

మాకు కూడా పూజ జరుగుతుంది అని డబల్ విదేశీయులు భావిస్తున్నారా! లేదా భారతవాసీయులకే జరుగుతుందా? ఎవరికి జరుగుతుంది? మీకు జరుగుతుందా? సదా మీ రాజ్యాధికారి స్వరూపం మరియు పూజ్య స్వరూపం అంటే నేను పూజ్య ఆత్మను, ఇతరులకి ఇచ్చే దాతను తీసుకునేవాడిని కాదు, దేవతను అని స్మృతి ఉంచుకోండి. బాబా తనకి తానుగా ఇచ్చారు కదా లేక మీరు అడిగితే ఇచ్చారా? మీకు అయితే అడగటం కూడా రాదు కదా! భక్తిలో ఏమి అడిగేవారు? సంతానం కావాలి, ఇల్లు కావాలి లేదా పరీక్షలో పాస్ అవ్వాలి అని కోరుకునేవారు. వారసత్వానికి అధికారులుగా భావించేవారు కాదు మరియు బాబా అయితే వారసత్వంలో అన్నీ ఇచ్చేశారు. తన దగ్గర ఏమైనా ఉంచుకున్నారా? అడగకుండానే ఇచ్చారు. మేము విశ్వానికి రాజు అవుతాం అని ఎప్పుడైనా ఆలోచించారా? సంగమయుగి బ్రాహ్మణులుగా అవుతాం అని ఎప్పుడైనా ఆలోచించారా? అందువలన జమ చేస్కోండి ఎందుకంటే బాప్‌దాదా చూసారు, చాలా శ్రమ పడుతున్నారు కానీ జమ ఖాతా ఎంత ఉండాలో అంత లేదు. తారీఖు చెప్పేసిన తర్వాత మాకు తెలియదు తెలిస్తే చేసేసేవాళ్ళం అంటే కుదరదు. అందువలన ఈ వజ్రోత్సవంలో స్మృతితో, సేవతో, శుభభావన, శుభకామనతో ఖాతాను జమ చేసుకోండి. ఏమి చేయాలో అర్థమైందా? జమ చేసుకోవాలి. అందరి ఖాతాలు బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటాయి. మీకు మీరు ఒక నెల యొక్క ఫలితం చూసుకోండి. ఇక్కడికి ఉత్తరం వ్రాసి పంపటం కాదు. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి మరియు పరిశీలన చేసుకుని పరివర్తన చేసుకోండి. బలహీనంగా అవ్వవద్దు, పరివర్తన అవ్వండి. బాబా తోడుగా ఉన్నారు కదా బాబాని ఉపయోగించుకోండి, తక్కువగా ఉపయోగించు కుంటున్నారు. బాబా తోడు ఉన్నారు, ఉన్నారు అని అంటున్నారు కానీ బాబాని ఉపయోగించుకోండి. సర్వశక్తివంతుడు తోడు ఉంటే సఫలత మీ చరణాల దగ్గరికి పరిగెత్తుకుని వస్తుంది.

మంచిది. శివజయంతి లేదా శివరాత్రికి సంబంధించి మీ యొక్క కంబైండ్ రూపానికి మహిమ ఉంది అది ఏమిటి? (శివశక్తి) పక్కాయేనా? లేక శక్తి వేరు - శివుడు వేరా? శివశక్తి

Created by Universal Document Converter

అంటేనే కంబైండ్ రూపం, వేరు కాదు. అయితే మరలా ఎలా వేరు చేసేస్తున్నారు? వేరు అవ్వగలరా? మరలా ఎలా అవుతున్నారు? కలిసి ఉంటే మరలా ఎలా వేరు అయిపోతున్నారు? కలిసి ఉన్న వారు వేరవ్వరు. కానీ మాయ ముఖం త్రిప్పేస్తుంది. అందువలన వేరు అయిపోతున్నారు. నేను శివశక్తిని అనే స్మృతియే ఈనాటి శివజయంతి యొక్క స్మృతిచిహ్నం. పాండవులు ఎవరు? మీరు శివశక్తులేనా? లేదా శివ పాండవులా? ఎవరు? శక్తులే కదా!

పిల్లలు అడిగారు - భవిష్యత్తులో ఎలాంటి సేవ జరుగుతుంది? అని. బాబా ఇంతకు ముందు కూడా చెప్పారు. ఎంత వీలైతే అంత తయారైన వేదికపై మీరు ముఖ్య అతిథిగా అయ్యి వెళ్ళాలి, ఆ సేవను పెంచండి. దీని కొరకు పెద్ద పెద్ద అసోసియేషన్స్ లేదా కంపెనీలు, సొసైటీలలో ఉండే విశేషమైన ఆత్మలకు పరిచయాన్నిచ్చి సమీపంగా తీసుకురండి అప్పుడు ఒక్కొక్కరికి వేరుగా సేవ చేయడానికి బదులు ఒకే సమయంలో అనేక ఆత్మల సేవ అయిపోతుంది. దీనిపై మరింత ధ్యాస ఉంచుకుని దీనిని పెంచండి. ఇప్పుడు మీరు పెద్ద స్పీకర్‌ని తయారుచేయండి. పెద్ద మైక్ అయితే ఎలాగూ తయారుచేయాలి అదివేరే విషయం. కానీ సంపర్కంలో ఉండే వారిని జ్ఞానంలోకి తీసుకురండి. మీ జ్ఞానం యొక్క విషయాలు మీరు చెప్పడం కాదు కానీ ఈ విషయం ఈ కారణంగా యదార్ధమైనది అని ఈ విషయాన్ని వారు ఋజువు చేసి చెప్పాలి. ఇప్పుడు శాంతి మరియు ప్రేమ వరకూ చేరుకున్నారు. ఇక్కడ ప్రేమ లభించింది, శాంతి అనుభవం అయ్యింది. బ్రహ్మాబాబా యొక్క అద్భుతం ఇప్పటికి ఇంతవరకు వచ్చారు కానీ బ్రహ్మాబాబాలో ఉన్న పరమపిత అద్భుతం అనేంతవరకు చేరుకోవాలి. విదేశీయులకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ధైర్యం ఉంచుకుని విశేషవ్యక్తులని సమీపంగా తీసుకువచ్చారు. ప్రతి సంవత్సరం రోజురోజుకి ఎంతో కొంత ముందుకు వెళ్తున్నారు. కానీ ఇప్పుడు ఒక 10-15 మంది ఉండాలి. ఎక్కువమంది కాదు. కానీ పొజిషన్‌లో ఉన్నవాళ్ళు ఉండాలి. వినే వారిపై వారి ప్రభావం పడే విధంగా ఉండాలి. భారతదేశంలోనైనా విదేశంలోనైనా అటువంటి వారిని జ్ఞానానికి సమీపంగా తీసుకురండి. పరమాత్మ జ్ఞానాన్ని వారు అర్ధం చేసుకుని వారే ఇతరులకి స్పష్టం చేసే విధంగా ఉండాలి. దీనిలో శ్రమ ఉంది కానీ బాబా యొక్క మరియు పరమాత్మ యొక్క ప్రత్యక్షత డైమండ్ జూబ్లీ తర్వాత కూడా చేయకపోతే ఇంకెప్పుడు చేస్తారు! ఇప్పుడు 62 దేశాలలో సేవాకేంద్రాలు ఉన్నాయి. కానీ ప్రతీ ఒక్క దేశంలో పెద్ద మైక్ కంటే ముందు ఇటువంటి చిన్న,పెద్ద స్పీకర్స్‌ని తయారు చేయండి. భారతదేశంలోని మరియు ప్రతి దేశంలో కూడా ఇటువంటి గ్రూప్‌ని లేదా ఒకరిద్దరిని తయారుచేయండి. ఇతరులు ఋజువు చేసినప్పుడే బాబా ప్రత్యక్షత జరుగుతుంది. ఇంత వరకు చేసిన సేవలో ఇతరుల యొక్క అనుభవం ద్వారా మీ పరిచయం విని వృద్ధి జరిగింది. అక్కడ స్వర్గంలా ఉంది, శాంతి ఉంది, ప్రేమ ఉంది. ఇలా ఒకరిద్దరి అనుభవం విని త్వరగా వృద్ధి అయ్యింది. ఇలా ఇంత వరకు సేవ చేసారు. దానికి శుభాకాంక్షలు. కానీ ఇక ముందు ఏమి చేయాలి? ఈవిధంగా సమీపంగా తీసుకురండి. వారి కొరకు వేరుగా జ్ఞానయుక్త శ్రమ చేయండి. సంఘటనలో కుదరదు. ప్రత్యేకంగా వారి గురించి శ్రమ చేసి సంపర్కంలో ఉన్నవారిని సేవలో పెట్టండి. ఇప్పటి వరకు భూమిని తయారుచేసారు కానీ ఆ భూమిలో పరమాత్మ జ్ఞానం, పరమాత్మ గుర్తింపు అనే బీజాలు వేసే లక్ష్యం పెట్టుకోండి. దీని కొరకు సమయం పడుతుంది. విదేశీ సేవ గురించి లక్ష్యం పెట్టుకుని చేసారు కనుక సఫలత లభించింది కదా! లేకపోతే ఇంతకు ముందు అనుకునేవారు. విదేశాల నుండి ఇక్కడికి ఎలా

Created by Universal Document Converter

వస్తారు? చాలా కష్టం అని కానీ ఇప్పుడు 200-250 మంది వస్తున్నారు కదా? అంటే ఇప్పుడు ఈ విధంగా భూమిని తయారుచేసారు, దున్నారు, మంచి శ్రమ చేసారు, అలాగే ఇప్పుడు ఇటువంటి గ్రూప్‌ని తయారుచేయండి. పరమాత్మ సర్వవ్యాపి కాదు అనేటటువంటి కఠినమైన విషయాలు వారు స్పష్టం చేయలేకపోయినా కానీ తక్కువలో తక్కువ, ఇది పరమాత్మ శక్తి అని స్పష్టం చేయగలిగి ఉండాలి. బ్రహ్మని వేరుగా చేయడం కాదు. పరమాత్మ శక్తి బ్రహ్మ ద్వారా కార్యం చేయించింది అని బాబా యొక్క గుర్తింపు ఇవ్వాలి. ఇది ఏదో ఒక శక్తి అన్నంత వరకూ వచ్చారు కానీ ఇది పరమాత్మ కార్యం అని రావాలి. పరమాత్మ యొక్క గుర్తింపు లభించినప్పుడే సమాప్తి అవుతుంది. ఇంత వరకు చేసింది మంచిగా చేసారు. కానీ ఇప్పుడు ఇంకా మంచిగా చేయాలి. దీని కొరకు చాలా కష్టపడవలసి వస్తుంది అని బాబాకి తెలుసు కానీ చేయవలసిందే ఇటువంటి కార్యక్రమం తయారు చేయండి. దానికి యోగ్యులుగా భావించే వారిని చిన్న చిన్న గ్రూప్‌లని తయారు చేసి సమీపంగా తీసుకురండి. ఒక్కొక్కరు  చేసినా పర్వాలేదు. చిన్న చిన్న గ్రూప్‌లుగా అయ్యి చేసినా పర్వాలేదు. ఎటువంటి వ్యక్తియో ఆవిధమైన సేవ చేయండి. ఏమి చేయాలో అర్ధమైందా?

నలువైపుల ఉన్న శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇచ్చే పిల్లలకు, సదా బాబాతో పాటు ఉండే కంబైండ్ రూపధారి పిల్లలకు, సదా ఉత్సాహ ఉల్లాసాల ద్వారా స్వయాన్ని మరియు ఇతరులకి కూడా ముందుకి తీసుకువెళ్ళే పిల్లలకు, నాలుగువైపుల ఉన్న సేవలో ముందుకు వెళ్ళే సేవాధారి పిల్లలకు, బాప్‌దాదా యొక్క పదమాపద శుభాకాంక్షలు. ప్రియస్మృతులతో పాటూ బాబా కూడా పిల్లల యొక్క  శుభాకాంక్షలు. ప్రియస్మృతులు స్వీకరిస్తున్నారు. చూస్తున్నారు - అన్ని వైపుల నుండి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు అనే మనస్సు యొక్క పాట వినబడుతుంది. ఇలా శుభాకాంక్షలు ఇచ్చే మరియు తీసుకునే  ఇలా రెండింటి సంగమం యొక్క విశేష ప్రియస్మృతులు  మరియు నమస్తే.

## సత్యత యొక్క పునాది పవిత్రత మరియు దానికి గుర్తు - నడవడిక లేదా ముఖకవళికల్లో దివ్యత ... 27-2-96

ఈరోజు సత్యమైన తండ్రి, టీచర్, సద్గురువు తన యొక్క నలువైపుల ఉన్న సత్యత యొక్క శక్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. సత్యతకి పునాది పవిత్రత. సత్యతకి ప్రత్యక్ష ఋజువు ముఖంలో మరియు నడవడికలో దివ్యత ఉంటుంది. ప్రపంచంలో అనేక ఆత్మలు తమని తాము సత్యవాదిగా భావిస్తారు. కానీ పవిత్రత ఆధారంగానే సంపూర్ణ సత్యత ఉంటుంది. పవిత్రత లేకపోతే సదా సత్యత ఉండదు. మీ అందరి పునాది ఏమిటి? పవిత్రత. పవిత్రత ఆధారంగానే సత్యత యొక్క స్వరూపం స్వతహాగా మరియు సహజంగా సదా ఉంటుంది. కేవలం సత్యం మాట్లాడటం, చేయడాన్ని సత్యత అని అనరు. కానీ అన్నింటికంటే మొదటి సత్యం, దీని ద్వారానే మీకు పవిత్రత యొక్క లేదా సత్యతాశక్తి వచ్చింది, ఆ మొదటి విషయం- మీ సత్య స్వరూపాన్ని తెలుసుకున్నారు. నేను ఆత్మను అనే ఈ సత్యస్వరూపం ఇంతకు ముందు తెలియదు. కానీ మొదటగా మీ స్వరూపం

Created by Universal Document Converter

వస్తారు? చాలా కష్టం అని కానీ ఇప్పుడు 200-250 మంది వస్తున్నారు కదా? అంటే ఇప్పుడు ఈ విధంగా భూమిని తయారుచేసారు, దున్నారు, మంచి శ్రమ చేసారు, అలాగే ఇప్పుడు ఇటువంటి గ్రూప్‌ని తయారుచేయండి. పరమాత్మ సర్వవ్యాపి కాదు అనేటటువంటి కఠినమైన విషయాలు వారు స్పష్టం చేయలేకపోయినా కానీ తక్కువలో తక్కువ, ఇది పరమాత్మ శక్తి అని స్పష్టం చేయగలిగి ఉండాలి. బ్రహ్మని వేరుగా చేయడం కాదు. పరమాత్మ శక్తి బ్రహ్మ ద్వారా కార్యం చేయించింది అని బాబా యొక్క గుర్తింపు ఇవ్వాలి. ఇది ఏదో ఒక శక్తి అన్నంత వరకూ వచ్చారు కానీ ఇది పరమాత్మ కార్యం అని రావాలి. పరమాత్మ యొక్క గుర్తింపు లభించినప్పుడే సమాప్తి అవుతుంది. ఇంత వరకు చేసింది మంచిగా చేసారు. కానీ ఇప్పుడు ఇంకా మంచిగా చేయాలి. దీని కొరకు చాలా కష్టపడవలసి వస్తుంది అని బాబాకి తెలుసు కానీ చేయవలసిందే ఇటువంటి కార్యక్రమం తయారు చేయండి. దానికి యోగ్యులుగా భావించే వారిని చిన్న చిన్న గ్రూప్‌లని తయారు చేసి సమీపంగా తీసుకురండి. ఒక్కొక్కరు  చేసినా పర్వాలేదు. చిన్న చిన్న గ్రూప్‌లుగా అయ్యి చేసినా పర్వాలేదు. ఎటువంటి వ్యక్తియో ఆవిధమైన సేవ చేయండి. ఏమి చేయాలో అర్ధమైందా?

నలువైపుల ఉన్న  శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇచ్చే పిల్లలకు, సదా బాబాతో పాటు ఉండే కంబైండ్ రూపధారి పిల్లలకు, సదా ఉత్సాహ ఉల్లాసాల ద్వారా స్వయాన్ని మరియు ఇతరులకి కూడా ముందుకి తీసుకువెళ్ళే పిల్లలకు, నాలుగువైపుల ఉన్న సేవలో ముందుకు వెళ్ళే సేవాధారి పిల్లలకు, బాప్‌దాదా యొక్క పదమాపద శుభాకాంక్షలు. ప్రియస్మృతులతో పాటూ బాబా కూడా పిల్లల యొక్క  శుభాకాంక్షలు. ప్రియస్మృతులు స్వీకరిస్తున్నారు. చూస్తున్నారు - అన్ని వైపుల నుండి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు అనే మనస్సు యొక్క పాట వినబడుతుంది. ఇలా శుభాకాంక్షలు ఇచ్చే మరియు తీసుకునే  ఇలా రెండింటి సంగమం యొక్క విశేష ప్రియస్మృతులు  మరియు నమస్తే.

## సత్యత యొక్క పునాది పవిత్రత మరియు దానికి గుర్తు - నడవడిక లేదా ముఖకవళికల్లో దివ్యత ... 27-2-96

ఈరోజు సత్యమైన తండ్రి, టీచర్, సద్గురువు తన యొక్క నలువైపుల ఉన్న సత్యత యొక్క శక్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. సత్యతకి పునాది పవిత్రత. సత్యతకి ప్రత్యక్ష ఋజువు ముఖంలో మరియు నడవడికలో దివ్యత ఉంటుంది. ప్రపంచంలో అనేక ఆత్మలు తమని తాము సత్యవాదిగా భావిస్తారు. కానీ పవిత్రత ఆధారంగానే సంపూర్ణ సత్యత ఉంటుంది. పవిత్రత లేకపోతే సదా సత్యత ఉండదు. మీ అందరి పునాది ఏమిటి? పవిత్రత. పవిత్రత ఆధారంగానే సత్యత యొక్క స్వరూపం స్వతహాగా మరియు సహజంగా సదా ఉంటుంది. కేవలం సత్యం మాట్లాడటం, చేయడాన్ని సత్యత అని అనరు. కానీ అన్నింటికంటే మొదటి సత్యం, దీని ద్వారానే మీకు పవిత్రత యొక్క లేదా సత్యతాశక్తి వచ్చింది, ఆ మొదటి విషయం- మీ సత్య స్వరూపాన్ని తెలుసుకున్నారు. నేను ఆత్మను అనే ఈ సత్యస్వరూపం ఇంతకు ముందు తెలియదు. కానీ ఇప్పుడు మీ స్వరూపం

Created by Universal Document Converter

యొక్క సత్యాన్ని తెలుసుకున్నారు. నేను ఫలానా, ఫలానా అని దేహాభిమానం లెక్కతో అనుకుంటే అది సత్యస్వరూపమా? సత్య స్వరూపం అంటే మొదట స్వస్వరూపం మరియు బాబా యొక్క సత్య పరిచయాన్ని తెలుసుకున్నారు. మీ సత్య స్వరూపం మరియు బాబా యొక్క సత్యపరిచయాన్ని బాగా తెలుసుకున్నారా? మూడవవిషయం – సృష్టిచక్రాన్ని కూడా సత్యంగా తెలుసుకున్నారు. ఈ చక్రం ఏమిటి మరియు దీనిలో నా పాత్ర ఏమిటి? అని మీ పాత్ర గురించి స్పష్టంగా తెలుసుకున్నారా? మీ పాత్ర బావుంది కదా? అన్నింటికంటే సంగమయుగంలోనే మంచి పాత్ర ఉంటుంది. కానీ దేవాత్మలైన మీ యొక్క పాత్ర కూడా విశ్వంలోని, చక్రంలోని ఆత్మలు అందరికంటే శ్రేష్టమైనది. ధర్మాత్మలు, మహాన్ ఆత్మలు కూడా పాత్ర అభినయిస్తారు. కానీ వారు ఆత్మ మరియు శరీరం రెండింటితో పవిత్రంగా ఉండరు. కానీ దేవాత్మలైన మీ శరీరం మరియు ఆత్మ రెండూ పవిత్రంగా ఉంటాయి. మొత్తం కల్పంలో ఇక ఏ ఆత్మ ఇలా ఉండదు. అంటే పవిత్రత యొక్క పునాది మీకు తప్ప ఇక ఏ ఆత్మకి శ్రేష్టంగా ఉండదు. మీకు దేవాత్మ యొక్క పాత్ర జ్ఞాపకం ఉందా? పాండవులకి జ్ఞాపకం ఉందా? దేవాత్మలకు పవిత్రత సహజ రూపంలో ఉంటుంది. మహాన్ ఆత్మలు, ఆత్మలు పవిత్రంగా అవుతారు కానీ చాలా పురుషార్థంతో పవిత్రంగా అవుతారు కానీ అది సహజంగా ఉండదు. సంస్కారంగా ఉండదు. కానీ అక్కడ ఏ పురుషార్థం ఉండదు. ఇక్కడ చేసిన పురుషార్థం ద్వారా అక్కడ సహజం అయిపోతుంది. ఎందుకంటే అక్కడ అపవిత్రత యొక్క నామరూపాలు ఉండవు. అపవిత్రత కూడా ఉంటుంది అనేదే తెలియదు. అందువలన మీ పవిత్రత యొక్క ప్రత్యక్ష స్వరూపం దేవత అంటే దివ్యత. ఈ ప్రపంచంలో వారు ఎంతగా తమనితాము సత్యవాదిగా బావించినా కానీ వారికి అసలు స్వస్వరూపం యొక్క సత్యమే తెలియదు. బాబా యొక్క సత్య పరిచయం కూడా తెలియదు. అందువలన వారిని సంపూర్ణ సత్యస్వరూపులు అనరు. మీలో కూడా సత్యతాశక్తి సదా ఎప్పుడుంటుందంటే స్వయం యొక్క మరియు బాబా యొక్క సత్యస్వరూపం స్మృతిలో ఉన్నప్పుడే ఉంటుంది. మరియు స్వతహాగానే ప్రతి సంకల్పం కూడా సత్యంగా ఉంటుంది. ఇప్పుడు ఒక్కొక్కసారి మరిచిపోతున్నారు, దేహాభిమానంలోకి వచ్చేస్తున్నారు. అందువలన సదా సంకల్పం సత్యత మరియు పవిత్రత యొక్క శక్తితో శక్తిశాలిగా ఉండటంలేదు. సదా సత్యంగా ఉంటుందా లేక వ్యర్థం కూడా ఉంటుందా? వ్యర్థాన్ని సత్యం అంటారా? అబద్ధం మాట్లాడలేదు కదా అయితే సత్యం ఎందుకు అవ్వదు? నేను ఎప్పుడు అసత్యం మాట్లాడను, సదా సత్యమే మాట్లాడతాను అని అనుకున్నా కానీ సత్యత యొక్క పరిశీలన – సంకల్పం, మాట, కర్మ, సంబంధ, సంపర్కాలు అన్నింటిలో దివ్యత అనుభవం అవుతుంది. మాట సత్యంగానే ఉండవచ్చు కానీ దివ్యత లేదు. నేను సత్యం మాట్లాడతాను, మాట్లాడతాను అని అనేకసార్లు అంటారు. మీరు సత్యమే కానీ మాటలో, కర్మలో దివ్యత లేకపోతే ఇతరులకి మీ సత్యం, సత్యంగా అనిపించదు. వీరు తమని తాము ఋజువు చేసుకుంటున్నారు అని అనుకుంటారు కానీ ఇది సత్యం అని అనిపించదు. సత్యం ఋజువు అవ్వడానికి ఋజువు చేయవలసిన పని లేదు. ఒకవేళ మీరు మొండిగా సత్యాన్ని ఋజువు చేస్తే అది దివ్యతగా కనిపించదు. ఇది సాధారణత. ఇలా ప్రపంచంలో వారు కూడా చేస్తున్నారు. బాప్‌దాదా సత్యానికి గుర్తుగా ఒక స్లోగన్ చెప్తున్నారు. సాకార బ్రహ్మా ద్వారా కూడా విన్నారు. సత్యంగా ఉండేవారు ఎలా కనిపిస్తారు. సత్యంగా ఉండేవారు సదా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. కానీ మీరు మొండిగా ఋజువు చేసినప్పుడు మీ ముఖం

Created by Universal Document Converter

లేదా ఇతరుల ముఖం సంతోషంగా కనిపించదు. కొంచెం ఆలోచిస్తున్నట్లు మరియు కొంచెం ఉదాసీనంగా కనిపిస్తుంది. నాట్యం చేసే విధంగా ఉండదు. సత్యమైన వారు సంతోషంతో నాట్యం చేస్తారు. రేయింబవళ్ళు జీవితంలో సంతోషంగా ఉంటారు. ఒకవేళ కొంచెం అయినా సత్యంలో అసత్యం కలిస్తే ఆ సమయంలో జీవితంలో రేయింబవళ్ళు బావుంటాయి. ఒకవేళ కొంచెం అయినా సత్యంలో అసత్యం కలిస్తే ఆ సమయంలో జీవితం అంత బాగా అనిపించదు. సత్యత అంటే సత్య స్వరూపంలో స్థితులై సంకల్పం, మాట, కర్మ చేయాలి.

ఈనాటి ప్రపంచంలోని వారు అంటారు – ఈరోజుల్లో సత్యంగా నడవటం కష్టం, అసత్యం మాట్లాడవలసే ఉంటుంది అని. కొన్ని సమయాల్లో, కొన్ని పరిస్థితులలో బ్రాహ్మణాత్మలు కూడా నోటితో పైకి అనటం లేదు కానీ అక్కడక్కడ చతురంగా నడవవలసిందే అని అనుకుంటున్నారు. అసత్యం అని అనరు కానీ చతురత అంటారు. అయితే ఆ చతురత ఏమిటి? ఇలా చేయవలసి వస్తుంది అని అంటున్నారు. వారు స్పష్టంగా అంటున్నారు బ్రాహ్మణులు రాయల్ భాషలో అంటున్నారు. మరలా అంటున్నారు – ఇది నా భావం కాదు, నా భావన కాదు, కానీ చేయవలసి వస్తుంది, అలా నడవవలసి వస్తుంది. కానీ సాకారంలో బ్రహ్మాబాబాని చూసారు కదా! సాకారుడే కదా, నిరాకారుడి గురించి అయితే మీరు ఆలోచిస్తున్నారు, శివబాబా అయితే నిరాకారుడు, మజాగా పైన కూర్చున్నారు, ఆయన కూడా క్రిందకి వస్తే తెలుస్తుంది అని అంటారు కానీ బ్రహ్మాబాబా అయితే సాకార స్వరూపంలో మీ అందరితో పాటూ ఉన్నారు కదా! విద్యార్థిగా కూడా ఉన్నారు మరియు సత్యత లేదా పవిత్రత గురించి ఎంత వ్యతిరేకత జరిగింది అయితే అప్పుడు చతురతతో ఉన్నారా? మీరు డైరక్టుగా, పవిత్రంగా ఉండండి అని చెప్పకండి. కొంచెం కొంచెం ఉండండి అని చెప్పండి అని ఇతరులు సలహా ఇచ్చారు అయినా కానీ బ్రహ్మాబాబా భయపడ్డారా? సత్యతా శక్తి ధారణ చేయడంలో సహనశక్తి కూడా అవసరం. సహించవలసి వస్తుంది, ఒంగవలసి వస్తుంది, ఓటమి అంగీకరించవలసి వస్తుంది. కానీ అది ఓటమి కాదు. ఆ సమయానికి ఓటమిలా అనిపిస్తుంది కానీ అది సదాకాలిక విజయం.

సత్యతాశక్తితోనే ఈరోజు వజ్రోత్సవం జరుపుకుంటున్నారు. పవిత్రత మరియు సత్యత లేకపోతే ఈరోజు మీ ముఖంలో, నడవడికలో ఏదైతే దివ్యత అనుభవం అవ్వాలో అది అనుభవం అవ్వదు. కాలిబలంవారైనా కానీ, నెంబర్‌వారీగా ఉండవల్సిందే. మహారథీ అంటే పేరుకి మహారథీగా ఉండటం కాదు, సత్యతాశక్తితో నడిచే మహారథీలే సత్యమైన మహారదీథీలు. పరిస్థితిని చూసి సత్యతను కొంచెం కూడా వదలకూడదు. కొందరు అంటున్నారు. ఏమీ చేయలేదు. కానీ ఒకటి, రెండు మాటలు మాట్లాడేసాము, మనస్ఫూర్వకంగా అనలేదు. బయటికి అలా అన్నాము అంతే అని అంటారు. కానీ ఇది కూడా సంపూర్ణ సత్యత కాదు. సత్యత గురించి ఎంత సహించవలసి వచ్చినా అది సహించటం కాదు. బయటికి మేము చాలా సహిస్తున్నాము అని అనిపించినా కానీ అది సహనశక్తి రూపంలో మీ ఖాతాలో జమ అయిపోతుంది. కొంచెం అయినా కానీ సహించటంలో బలహీనంగా ఉంటే వారు తప్పనిసరిగా అసత్యం వారి సహాయం తీసుకోవలసి వస్తుంది. వారి సహాయం అందింది. సరైపోయింది అని ఆ సమయంలో అనిపిస్తుంది. కానీ వారి ఖాతాలో సహనశక్తి జమ అవ్వదు. మేము చాలా మంచిగా నడుస్తున్నాము. మాకు చాలా చతురత వచ్చింది అని అనుకుంటున్నారు. కానీ స్వయం యొక్క ఖాతా చూసుకుంటే జమా ఖాతా చాలా తక్కువగా

Created by Universal Document Converter

ఉంటుంది. అందువలన చతురతతో నడవకండి. ఒకరిని చూసి ఒకరు కాపీ చేస్తున్నారు. వీరు ఇలా నడుస్తున్నారు కదా! అందువలన వీరికి చాలా పేరు వచ్చేసింది, చాలా ముందుకు వెళ్ళిపోయారు. కానీ మేము సత్యంగా నడుస్తున్నాము కనుక వెనుక ఉండిపోయాము అని అనుకుంటున్నారు. కానీ అది వెనుక ఉండటం కాదు. ముందుకు వెళ్ళటం. బాబా దృష్టిలో మున్ముందుకి వెళ్తున్నారు. ఇతరులకి వెనుక ఉన్నట్లు కనిపించినా కానీ మీకు పని ఎవరితో ఉంది? బాబాతో ఉందా? లేక ఆత్మలతో ఉందా? (బాబాతో) అయితే బాబా హృదయంలో ముందుకు వెళ్ళటం అంటే మొత్తం కల్పం యొక్క ప్రాలబ్ధంలో ముందుకు వెళ్ళటం. ఒకవేళ ఇక్కడ ముందుకు వెళ్ళటంలో ఆత్మలని కాపీ చేస్తే ఆ సమయంలో పేరు, గౌరవం వస్తుంది, ఉపన్యాసం చెప్పేవారి జాబితాలో ఉంటారు, సెంటర్ సంభాళించే జాబితాలో ఉంటారు కానీ మొత్తం కల్పం యొక్క ప్రాలబ్ధం ఉండదు. దీనినే బాప్‌దాదా అంటారు – శ్రమ చేసారు, బీజం వేసారు, వృక్షాన్ని పెద్దది చేసారు, ఫలం కూడా వచ్చింది. కానీ వచ్చి ఫలం తినేసారు అంటే సదాకాలిక ప్రాలబ్ధం అనే ఫలం సమాప్తి అయిపోయింది. అల్పకాలిక పేరు, గౌరవం కోసం ఒకరినొకరు కాపీ చేయకండి. ఇక్కడ పేరు లేకపోయినా కానీ బాప్‌దాదా హృదయంలో మీ పేరు మొదటి నెంబర్‌లో ఉంటుంది. అందువలన డైమండ్‌గా అవ్వాలంటే ఇవన్నీ పరిశీలించుకోండి. కొంచెం కూడా రాయల్ రూపం యొక్క మచ్చ వజ్రంలో దాగి ఉండకూడదు. సత్యతాశక్తితో దివ్యతను ధారణ చేయండి. ఎంత సహించాల్సి వచ్చినా భయపడకండి. సమయానుసారంగా సత్యత దానంతట అదే ఋజువు అయిపోతుంది. సత్యమైన నావ ఊగుతుంది కానీ మునగదు అని అంటారు కదా! చివరికి ఒడ్డుకి చేరుకుంటుంది అందువలన నిర్భయులుగా అవ్వండి. ఎక్కడైనా ఎదుర్కోనవలసి వస్తే బ్రహ్మాబాబా జీవితాన్ని ఎదురుగా పెట్టుకోండి. బ్రహ్మాబాబా ముందు ప్రపంచం యొక్క పరిస్థితులైతే ఉన్నాయి. కానీ వాటితో పాటు రకరకాలైన పిల్లల యొక్క పరిస్థితులు ఉన్నా కానీ సంఘటనలో ఉంటూ బాధ్యత ఉన్నా కానీ సత్యతాశక్తితో విజయిగా అయ్యారు. పిల్లల యొక్క గొడవలు బ్రహ్మాబాబా చూడలేదా? బ్రహ్మాబాబా దగ్గర కూడా ప్రపంచం యొక్క పరిస్థితులు కూడా ఉన్నాయి మరియు రకరకాల సంస్కారాలు కలిగిన ఆత్మలు ఉండేవారు కానీ అన్ని పరిస్థితులు ఉన్నా కానీ సత్యత యొక్క స్వస్థితి సంపూర్ణంగా తయారు చేసింది.

మీరందరు ఏవిధంగా తయారవ్వాలి? చతురత లేదు కదా! చాలా మంచిగా మాట్లాడతారు. నేను ఏమి చేయలేదు, కొంచెం చతురతతో నడవల్సివస్తుంది అని. కానీ ఎంతవరకు నడుస్తారు? సహనశక్తిని ధారణ చేసి అసత్యతను ఎదుర్కోండి, ప్రభావంలోకి వచ్చేయకండి. కొందరు అంటున్నారు – మేము మహారథీలలోనే ఇలా చూసాము. మహారథీలను అనుసరించాలి కదా! ఇప్పుడు బ్రహ్మాబాబా ఎదురుగా లేరు. మహారథీలు ఉన్నారు కనుక వారిని అనుసరించాము అంటున్నారు. కానీ ఒకవేళ మహారథీలు కూడా కల్తీ చేస్తున్నారు, చతురతతో నడుస్తున్నారు అంటే ఆ సమయంలో ఆ మహారథి మహారథీ కాదు, ఆ సమయంలో వారికి గ్రహచారం పట్టింది. మహారథీలు కాదు. అందువలనే బాప్‌దాదా ఏమి స్లోగన్ ఇచ్చారు? తండ్రిని అనుసరించమని చెప్పారా? లేదా అక్కయ్యని, అన్నయ్యని అనుసరించమని చెప్పారా? సాకార కర్మలో బ్రహ్మాబాబాని ఎదురుగా ఉంచుకుని అనుసరించండి మరియు అశరీరిగా అవ్వటంలో నిరాకారి శివబాబాను అనుసరించండి. మంచి మంచి పిల్లలు కూడా ఉన్నారు. కానీ వారు కూడా తండ్రినే అనుసరిస్తారు.

Created by Universal Document Converter

మరి మీరేం చేయాలి? తండ్రిని అనుసరించాలి. పక్కాయేనా? లేక కొంచెం కొంచెం లాభం లభిస్తే తీసుకోండి. భవిష్యత్తు గురించి తర్వాత చూడచ్చు అని కొందరు అనుకుంటున్నారు. కొందరు సత్యయుగంలో తక్కువ పదవి పొందినా కానీ సుఖమే ఉంటుంది. దు:ఖం ఉండనే ఉండదు. సర్వప్రాప్తులు ఉంటాయి. ప్రజలకి కూడా ప్రజలు ఉన్నా కానీ అప్రాప్తి ఉండదు. అందువలన ఇప్పుడు మజాగా ఉందాం తర్వాత చూసుకోవచ్చు అనుకుంటారు. కానీ ఈ అల్పకాలిక మజా శిక్షని అనుభవించే విధంగా చేస్తుంది. దానికి మంజూరేనా? కొంచెం శిక్ష అనుభవిస్తారా? దాని మజా కూడా పొందండి. వద్దా? అయితే మూడు విషయాలు జ్ఞాపకం ఉంచుకోండి - పవిత్రత, సత్యత మరియు దివ్యత. సాధారణమాట, సాధారణ సంకల్పం ఉండకూడదు, దివ్యత ఉండాలి. దివ్యత అంటే దివ్యగుణాల ద్వారా కర్మ చేయాలి, సంకల్పం చేయాలి; అదే దివ్యత. పాపకర్మ అంటే ఏమిటి? అని ప్రజలు అడుగుతారు కదా! ఏదైనా వికారానికి వశం అయ్యి కర్మ చేయటమే పాపం అని మీరు చెప్తారు కదా! అయితే దివ్యత అంటే దివ్యగుణాల ఆధారంగా మనస్సు, వాక్కు, కర్మ ఉండాలి. సత్యత యొక్క మహత్వం తెలిసిందా? (వ్యాయామం) ఒక సెకనులో మిమ్మల్ని మీరు అశరీరిగా చేసుకోగలుగుతున్నారా? ఎందుకు? నేను అశరీరి ఆత్మను అని సంకల్పం చేయటానికి ఎంత సమయం పట్టింది? ఒక్క సెకను పట్టింది కదా! ఒక్క సెకనులో అశరీరిగా అతీతంగా మరియు బాబా ప్రియంగా అయిపోవాలి. ఈ వ్యాయామం రోజంతటిలో మధ్యమధ్యలో చేస్తూ ఉండండి. చేయటం వస్తుంది కదా! అయితే ఇప్పుడు ఒక్క సెకనులో అన్నింటిని మర్చిపోయి ఒక్కసారిగా అశరీరిగా అయిపోండి. (5 నిమిషాలు బాప్‌దాదా ఈ వ్యాయామం చేయించారు)

మంచిది. నలువైపుల ఉన్న సర్వ పవిత్రతల యొక్క పునాదిని సదా గట్టిగా ఉంచుకునేవారికి, సదా సత్యత యొక్క శక్తి ద్వారా విశ్వంలో కూడా సత్యయుగం అంటే సత్యత శక్తి యొక్క తరంగాలు వెదజల్లే వారికి, సదా ప్రతి సమయం మనసా, వాచా, కర్మణా మూడింటిలో దివ్యతని ధారణ చేసేవారికి, సదా ఫాలోఫాదర్ చేసే సహజ అభ్యాసి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## చేసి చేయించేవారి యొక్క స్మృతి ద్వారా కర్మాతీత స్థితి యొక్క అనుభవం ... 10-3-96

ఈరోజు కళ్యాణకారి బాప్‌దాదా తన తోటి కళ్యాణకారి పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరు చాలా సంలగ్నతతో, ప్రేమతో కళ్యాణం యొక్క కార్యంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. అటువంటి తోడు అయిన వారిని చూసి బాప్‌దాదా సదా ఓహో నా సహయోగి పిల్లలు! ఓహో!! ఓహో!! అని పాట పాడుతున్నారు. మీరందరూ కూడా ఓహో! ఓహో!! అనే పాట పాడుతున్నారా? ఈరోజు బాప్‌దాదా నలువైపుల యొక్క సేవా వేగాన్ని చూసారు. మరియు స్వపురుషార్థం యొక్క వేగాన్ని కూడా చూసారు. సేవ మరియు స్వపురుషార్థం రెండింటిలో ఏమి చూసి ఉంటారు? మీకు తెలుసా? సేవ యొక్క వేగం తీవ్రంగా ఉందా? లేక స్వ పురుషార్థం యొక్క వేగం తీవ్రంగా ఉందా? ఎలా ఉంది? రెండింటి సమానత ఉందా? లేదా! విశ్వపరివర్తన చేసే ఆత్మలకి మరియు ప్రకృతికి

Created by Universal Document Converter

మరి మీరేం చేయాలి? తండ్రిని అనుసరించాలి. పక్కాయేనా? లేక కొంచెం కొంచెం లాభం లభిస్తే తీసుకోండి. భవిష్యత్తు గురించి తర్వాత చూడచ్చు అని కొందరు అనుకుంటున్నారు. కొందరు సత్యయుగంలో తక్కువ పదవి పొందినా కానీ సుఖమే ఉంటుంది. దు:ఖం ఉండనే ఉండదు. సర్వప్రాప్తులు ఉంటాయి. ప్రజలకి కూడా ప్రజలు ఉన్నా కానీ అప్రాప్తి ఉండదు. అందువలన ఇప్పుడు మజాగా ఉందాం తర్వాత చూసుకోవచ్చు అనుకుంటారు. కానీ ఈ అల్పకాలిక మజా శిక్షని అనుభవించే విధంగా చేస్తుంది. దానికి మంజూరేనా? కొంచెం శిక్ష అనుభవిస్తారా? దాని మజా కూడా పొందండి. వద్దా? అయితే మూడు విషయాలు జ్ఞాపకం ఉంచుకోండి - పవిత్రత, సత్యత మరియు దివ్యత. సాధారణమాట, సాధారణ సంకల్పం ఉండకూడదు, దివ్యత ఉండాలి. దివ్యత అంటే దివ్యగుణాల ద్వారా కర్మ చేయాలి, సంకల్పం చేయాలి; అదే దివ్యత. పాపకర్మ అంటే ఏమిటి? అని ప్రజలు అడుగుతారు కదా! ఏదైనా వికారానికి వశం అయ్యి కర్మ చేయటమే పాపం అని మీరు చెప్తారు కదా! అయితే దివ్యత అంటే దివ్యగుణాల ఆధారంగా మనస్సు, వాక్కు, కర్మ ఉండాలి. సత్యత యొక్క మహత్వం తెలిసిందా? (వ్యాయామం) ఒక సెకనులో మిమ్మల్ని మీరు అశరీరిగా చేసుకోగలుగుతున్నారా? ఎందుకు? నేను అశరీరి ఆత్మను అని సంకల్పం చేయటానికి ఎంత సమయం పట్టింది? ఒక్క సెకను పట్టింది కదా! ఒక్క సెకనులో అశరీరిగా అతీతంగా మరియు బాబా ప్రియంగా అయిపోవాలి. ఈ వ్యాయామం రోజంతటిలో మధ్యమధ్యలో చేస్తూ ఉండండి. చేయటం వస్తుంది కదా! అయితే ఇప్పుడు ఒక్క సెకనులో అన్నింటిని మర్చిపోయి ఒక్కసారిగా అశరీరిగా అయిపోండి. (5 నిమిషాలు బాప్‌దాదా ఈ వ్యాయామం చేయించారు)

**మంచిది. నలువైపుల ఉన్న సర్వ పవిత్రతల యొక్క పునాదిని సదా గట్టిగా ఉంచుకునేవారికి, సదా సత్యత యొక్క శక్తి ద్వారా విశ్వంలో కూడా సత్యయుగం అంటే సత్యత శక్తి యొక్క తరంగాలు వెదజల్లే వారికి, సదా ప్రతి సమయం మనసా, వాచా, కర్మణా మూడింటిలో దివ్యతని ధారణ చేసేవారికి, సదా ఫాలోఫాదర్ చేసే సహజ అభ్యాసి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## చేసి చేయించేవారి యొక్క స్మృతి ద్వారా కర్మాతీత స్థితి యొక్క అనుభవం ... 10-3-96

ఈరోజు కళ్యాణకారి బాప్‌దాదా తన తోటి కళ్యాణకారి పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరు చాలా సంలగ్నతతో, ప్రేమతో కళ్యాణం యొక్క కార్యంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. అటువంటి తోడు అయిన వారిని చూసి బాప్‌దాదా సదా ఓహో నా సహయోగి పిల్లలు! ఓహో!! ఓహో!! అని పాట పాడుతున్నారు. మీరందరూ కూడా ఓహో! ఓహో!! అనే పాట పాడుతున్నారా? ఈరోజు బాప్‌దాదా నలువైపుల యొక్క సేవా వేగాన్ని చూసారు. మరియు స్వపురుషార్థం యొక్క వేగాన్ని కూడా చూసారు. సేవ మరియు స్వపురుషార్థం రెండింటిలో ఏమి చూసి ఉంటారు? మీకు తెలుసా? సేవ యొక్క వేగం తీవ్రంగా ఉందా? లేక స్వ పురుషార్థం యొక్క వేగం తీవ్రంగా ఉందా? ఎలా ఉంది? రెండింటి సమానత ఉందా? లేదా? విశ్వపరివర్తన చేసే ఆత్మలకి మరియు ప్రకృతికి

Created by Universal Document Converter

ఎప్పుడు ఆశీర్వాదాలు లభిస్తాయి? ఎందుకంటే సమానత ద్వారా మీరు పొందిన ఆశీర్వాదాలే ఇతరులకి లభిస్తాయి. తేడా ఎందుకు ఉంది? కర్మయోగి అని పిలుచుకుంటున్నారా? లేక కేవలం యోగి అంటున్నారా? కర్మ యోగులు కదా! పక్కాయే కదా! సేవ కూడా కర్మయే కదా! కర్మలోకి వస్తున్నారు,మాట్లాడుతున్నారు లేదా దృష్టి ఇస్తున్నారు, కోర్స్ చెప్తున్నారు, మ్యూజియంలో పరిచయం ఇస్తున్నారు ఇవన్నీ శ్రేష్టకర్మలు అంటే సేవ. కర్మయోగి అంటే కర్మ చేస్తున్న సమయంలో కూడా యోగం యొక్క సమానత ఉండాలి కానీ సమానత తక్కువ అయిపోతుంది అని మీరే చెప్తున్నారు. దీనికి కారణం ఏమిటి? మీకు అది బాగా తెలుసు, క్రొత్త విషయం కాదు. చాలా పాత విషయం. బాప్‌దాదా చూసారు – సేవ లేదా కర్మ మరియు స్వ పురుషార్థం అంటే యోగయుక్తస్థితి రెండింటి సమానత ఉంచుకునేటందుకు విశేషంగా ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోండి. అది ఏమిటి? బాబా చేయించేవారు, నేను ఆత్మను, చేసేవాడిని, చేసి చేయించేవాడు బాబా. ఈ ఒక్క మాట మీ సమానతను సహజం చేస్తుంది. స్వ పురుషార్థం యొక్క సమానత లేదా వేగం ఒక్కొక్కసారి తక్కువ అయిపోతుంది. దానికి కారణం ఏమిటి? నేను చేసేవాడిని అని అనుకోవడానికి బదులు నేనే చేసేవాడిని లేదా చేసేదాన్ని అని ఇలా చేసే వారికి బదులు చేయించేవారిగా భావిస్తున్నారు. నేను చేస్తున్నాను అంటున్నారు. ఏదైనా కానీ, ఏ రకంగానైనా మాయ వస్తుంది అంటే దానికి ద్వారం ఏమిటి? మాయకి అన్నింటికంటే మంచి, సహజ ద్వారం మీకు తెలుసు. అది – "నేను" అనే భావం. ఈ ద్వారాన్ని ఇప్పుడింకా పూర్తిగా మూసివేయలేదు. మాయ సహజంగా తెరుచుకుని లోపలికి వచ్చేసే విధంగా మూసారు అంతే. నేను చేసేవాడిని అని అనుకుంటే చేయించేవారు సహజంగానే జ్ఞాపకం వస్తారు. నేను చేస్తున్నాను కానీ చేయించేవారు బాబా, చేయించేవారు లేకుండా చేసేవారిగా అవ్వలేరు. చేయించేవారి స్మృతి డబల్‌రూపంలో ఉండాలి. 1. బాబా చేయించేవారు 2. నేను ఆత్మను ఈ కర్మేంద్రియాల ద్వారా చేయించేవాడిని. దీని ద్వారా కర్మ చేస్తూ కూడా కర్మ యొక్క మంచి లేదా చెడు యొక్క ప్రభావంలోకి రారు. దీనినే కర్మాతీత స్థితి అంటారు.

మీ అందరి లక్ష్యం ఏమిటి? కర్మాతీతంగా అవ్వాలి కదా! లేదా కొద్దికొద్దిగా కర్మ బంధన ఉన్నా పర్వాలేదా? ఉండాలా లేక ఉండకూడదా? కర్మాతీతంగా అవ్వాలా? బాబాపై ప్రేమకి గుర్తు – కర్మాతీతంగా అవ్వటం. కనుక "చేసేవారు" అయ్యి కర్మ చేయండి, చేయించండి, కర్మేంద్రియాలు మీచే చేయించకూడదు కానీ మీరు కర్మేంద్రియాలతో చేయించండి. పూర్తిగా మిమ్మల్ని మీరు అతీతంగా భావించి కర్మ చేయించాలి –ఈ భావం ప్రత్యక్షంగా ఉండాలి. గుప్తంగా ఉండటం కాదు. గుప్త రూపంలో అప్పుడప్పుడు "చేయించేవారు" దీనికి బదులు కర్మేంద్రియాలు అంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలకు వశం అయిపోతున్నారు. కారణం ఏమిటి? చేయించే ఆత్మను, యజమానిని, విశేష ఆత్మను, మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మను... ఈ స్మృతి యాజమానత్వం యొక్క స్మృతి ఇప్పిస్తుంది. లేకపోతే ఒక్కొక్కసారి మనస్సు మిమ్మల్ని నడిపిస్తుంది, ఒక్కొక్కసారి మీరు మనసుని నడిపిస్తారు. అందువలన సదా సహజంగా మన్మనాభవ యొక్క స్థితి ఉండటం లేదు. నేను పూర్తిగా వేరు అనుకోవాలి కేవలం వేరు కాదు యజమానిని. బాబాని స్మృతి చేయటంలో నేను పిల్లవాడిని, కర్మ చేయించే యజమానిని. ఇప్పుడు ఈ అభ్యాసం పై ధ్యాసలో లోపం ఉంది. సేవలో చాలా మంచిగా నిమగ్నం అయ్యి ఉన్నారు కానీ లక్ష్యం ఏమిటి? సంపూర్ణంగా అవ్వ

Created by Universal Document Converter

లక్ష్యమా? లేక కర్మాతీతంగా అయ్యే లక్ష్యమా? లేక రెండూ వెనువెంట అవుతారా? ఈ అభ్యాసం పక్కాయేనా? ఇప్పుడిప్పుడే కొంచెం సమయం ఈ అభ్యాసం చేయగలరా? వేరు అయిపోగలరా? లేక అతీతంగా అవ్వటంలో సమయం పట్టే విధంగా తగుల్కొని ఉన్నారా? ఎంత సమయంలో వేరవ్వగలరు? అయిదు నిమిషాలు కావాలా, ఒక నిమిషం కావాలి లేక ఒక్క సెకను కావాలా? ఒక్క సెకనులో అవ్వగలరా?

పాండవులు ఒక్క సెకనులో ఒకేసారి వేరు అయిపోగలరా? ఆత్మ వేరు యజమాని మరియు కర్మచారీలు అయిన కర్మేంద్రియాలు వేరు. ఈ అభ్యాసం ఎప్పుడు కావాలంటే అప్పుడు జరగాలి మంచిది. ఇప్పుడిప్పుడే ఒక్క సెకనులో అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అయిపోండి. నేను అతీతం, ఈ కర్మేంద్రియాలు నాకు సహయోగీలు, కర్మకి తోడు కానీ నేను పూర్తిగా అతీతం మరియు అతిప్రియం అని శక్తిశాలి అభ్యాసం చేయండి. ఇప్పుడు ఒక్క సెకనులో ఈ అభ్యాసాన్ని పెంచండి. సహజం అనిపిస్తుందా లేక కష్టం అనిపిస్తుందా? సహజమే అయితే రోజంతటిలో కర్మ సమయంలో ఈ అభ్యాసం చేయండి. అప్పుడు కర్మాతీత స్థితి యొక్క అనుభవం సహజం అవుతుంది. ఎందుకంటే సేవని లేదా కర్మని వదలగలరా? వదిలేస్తారా? చేయవలసిందే. తపస్సులో కూర్చోవటం కూడా ఒక కర్మ (పని) అంటే కర్మ లేకుండా, సేవ లేకుండా ఉండలేరు మరియు ఉండకూడదు కూడా. ఎందుకంటే సమయం తక్కువగా ఉంది. సేవ ఇప్పుడింకా చాలా ఉంది. సేవ యొక్క రూపురేఖ మారింది. కానీ ఇప్పుడు కూడా ఇంకా కొన్ని ఆత్మల నింద మిగిలి ఉంది. అందువలన సేవ మరియు స్వ పురుషార్థం రెండింటి సమానత ఉంచుకోండి. సేవలో చాలా బిజీగా ఉన్నాం కనుక స్వపురుషార్థం తక్కువ అయిపోయింది అని అనకండి. సేవలో, స్వపురుషార్థం యొక్క ధ్యాస మరింత ఉండాలి. ఎందుకంటే సేవలో చాలా రకాలుగా మాయ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. పేరు సేవ కానీ ఉండేది స్వార్థం. స్వయం ముందుకి వెళ్ళాలి. వెళ్తూ సమానతని మర్చిపోకూడదు. ఎందుకంటే సేవలోనే స్వభావ, సంబంధాల యొక్క విస్తారం ఉంటుంది మరియు మాయ కూడా అవకాశం తీసుకుంటుంది. కొంచెం అయినా సమానత తక్కువ అయ్యింది అంటే మాయ క్రొత్త - క్రొత్త రూపాలను ధరిస్తుంది. పాత రూపంలో రాదు. క్రొత్త,క్రొత్త రూపాలలో, క్రొత్త,క్రొత్త పరిస్థితుల రూపంలో, సంపర్కం రూపంలో వస్తుంది. సేవను వదిలేసి వేరుగా ఒక నెల లేదా 15 రోజులు యోగంలో బాప్‌దాదా కూర్చోబెడితే కర్మాతీతంగా అయిపోతారా? ఇంకేమీ చేయవద్దు. కూర్చుని తపస్సు చేయండి. భోజనం కూడా ఒకేసారి తయారు చేసుకోండి అంటే అప్పుడు కర్మాతీతంగా అయిపోతారా? అవ్వరా?

సమానత యొక్క అభ్యాసం లేకపోతే ఒక నెల లేదా రెండు నెలలు అయినా కూర్చుని తపస్సు చేసినా తనువు కూర్చుంటుంది కానీ మనస్సు కూర్చోదు. కేవలం తనువునే కాదు, మనస్సుని కూడా కూర్చోబెట్టాలి. తనువుతో పాటూ మనస్సుని కూడా కూర్చోబెట్టాలి. బాబా మరియు నేను అంతే రెండవవారు లేరు. ఒక నెల ఇలా తపస్సు చేయగలరా లేదా సేవ జ్ఞాపకం వస్తుందా? బాప్‌దాదా చెప్తున్నారు లేదా డ్రామా చూపిస్తుంది. రోజురోజుకి సేవ పెరగవలసిందే ఇక ఎలా కూర్చుంటారు? ఇంతకు ముందు సంవత్సరం కంటే ఈ సంవత్సరం యొక్క సేవ పెరిగిందా లేక తగ్గిందా? పెరిగిపోయింది కదా! వద్దనుకున్నా కానీ సేవ యొక్క బంధనలో బంధించబడి ఉన్నారు. కానీ సమానత ద్వారా సేవాబంధన అనేది బంధనగా కాదు, సంబంధంగా అవుతుంది. లౌకిక

Created by Universal Document Converter

సంబంధంలో కూడా 1. కర్మ బంధన 2. సేవా సంబంధం. బంధనగా అనుభవం అవ్వదు. సేవ మధుర సంబంధం. అయితే ఏమి ధ్యాస ఉంచుకుంటారు? సేవ మరియు స్వపురుషార్థం రెండూ సమానంగా ఉండాలి. అతిగా సేవలోకి వెళ్ళకండి. నేనే చేయాలి, నేనే చేయగలను అని అనుకోకూడదు. చేయించేవారు చేయిస్తున్నారు. నేను కేవలం నిమిత్తంగా చేసేవాడిని అనుకోండి అప్పుడు బాధ్యత ఉన్నా కానీ అలసట తగ్గుతుంది. కొంతమంది పిల్లలు అంటున్నారు - చాలా సేవ చేసాం కదా అందువలన అలసిపోయాం, తల బరువు అయిపోయింది. కానీ సేవ వలన తల బరువు అవ్వదు. చేయించే బాబా చాలా మంచిగా మసాజ్ చేస్తారు. తల ఇంకా తాజాగా అయిపోతుంది, అలసట అనిపించదు, ఇంకా ఎక్కువ శక్తి వస్తుంది. సైన్స్ యొక్క మందులు శరీరానికి శక్తి ఇస్తున్నాయి అయితే బాబా యొక్క స్మృతితో ఆత్మలో శక్తి రాలేదా? ఆత్మకి శక్తి వస్తే అది స్వతహాగానే తనువుపై ప్రభావం వేస్తుంది. అనుభవీలే కదా! అప్పుడప్పుడు అనుభవం అవుతుంది కదా - మరలా నడుస్తూ, నడుస్తూ లైన్ మారిపోతుంది, అది తెలియటం లేదు మరలా ఉదాసీనత, అలసట లేదా తల బరువు అయిపోయినప్పుడు ఏమి అయ్యింది? ఎందుకు అయ్యింది? అని తెలివి వస్తుంది. చేసేవారు మరియు చేయించేవారిని జ్ఞాపకం ఉంచుకోండి. సహజమా లేక కష్టమా? అలాగే అని చెప్పండి. మంచిది.

ఇప్పుడు 9 లక్షల ప్రజలని తయారుచేసారా? విదేశాలలో ఎంత మంది తయారయ్యారు? 9 లక్షలు తయారయ్యారా? భారతదేశంలో తయారయ్యారా? తయారవ్వలేదు. మీరే సమాప్తి యొక్క ముల్లుని ముందుకి వెళ్ళనివ్వటం లేదు. సమానత ఉంచుకోండి. వజ్రోత్సవం కదా! బాగా సేవ చేయండి కానీ సమానత ఉంచుకుని సేవ చేయండి. అప్పుడు తొందరగా ప్రజలు తయారవుతారు, సమయం పట్టదు. ప్రకృతి కూడా చాలా అలసిపోయింది. ఆత్మలు కూడా నిరాశ అయిపోయారు. నిరాశ అయినప్పుడు ఎవరిని జ్ఞాపకం చేస్తున్నారు? భగవంతుడిని, బాబాని జ్ఞాపకం చేస్తారు. కానీ పూర్తి పరిచయం లేని కారణంగా దేవీదేవతలైన మిమ్మల్ని ఎక్కువ జ్ఞాపకం చేస్తున్నారు. కానీ నిరాశా ఆత్మల యొక్క పిలుపు మీకు వినబడటం లేదా? వినబడుతుందా? లేక మీలోనే లీనం అయిపోయారా? దయాసాగరులు కదా! బాబాని కూడా ఏమంటారు? దయాసాగరుడు అంటారు. అన్ని ధర్మాల వారు దయ తప్పక అడుగుతారు. సుఖం అడగరు కానీ దయ అందరికీ కావాలి. ఇచ్చేవారు ఎవరు? మీరు ఇచ్చేవారే కదా? లేక తీసుకునేవారా? తీసుకుని ఇచ్చేవారు. దాత యొక్క పిల్లలు కదా! మీ సోదరీసోదరులపై దయాహృదయులు అవ్వండి. దయాహృదయులుగా అయ్యి సేవ చేస్తే దానిలో నిమిత్త భావం స్వతహాగానే ఉంటుంది. ఎవరైనా ఎంత చెడుగా ఉన్నా కానీ వారి పట్ల మీకు దయాభావన ఉంటే ఎప్పుడూ వారి పట్ల ఈర్ష్య, అసూయ లేదా క్రోధం యొక్క భావన ఉత్పన్నం అవ్వదు అంటే దయాభావన సహజంగానే నిమిత్త భావనని తీసుకువస్తుంది. స్వార్థపూరితమైన దయ ఉంకూడదు సత్యమైన దయ ఉండాలి. స్వార్థంతో కూడిన దయ కూడా ఉంటుంది. ఏదోక ఆత్మపై లోపల తగుల్పాటు ఉంటుంది కానీ వారిపై దయాభావన ఉంచుకుంటున్నాను అని అనుకుంటారు; అది స్వార్థపూరితమైన దయ అయ్యింది. సత్యమైన దయ కాదు. సత్యమైన దయలో ఏ తగుల్పాటు ఉండదు, ఏ దేహాభిమానం ఉండదు. ఆత్మ ఆత్మపై దయ చూపిస్తున్నారు. దానిలో దేహాభిమానం లేదా దేహ ఆకర్షణ యొక్క నామరూపాలు ఏవీ ఉండవు. కొందరికి శరీరంతో తగుల్పాటు ఉంటుంది. కొందరికి గుణాలతో,

Created by Universal Document Converter

విశేషతలతో ఉంటుంది. కానీ విశేషత లేదా గుణాలు ఇచ్చేవారు ఎవరు? ఆత్మ ఎంత గొప్పది అయినా బాబా నుండి తీసుకోవలసిందే. అది మీ స్వంతం కాదు. బాబా ఇచ్చారు. అయితే బాబా నుండే ప్రత్యక్షంగా ఎందుకు తీసుకోరు? అందువలనే స్వార్ధపూరితమైన దయ ఉండకూడదు అని చెప్పారు. కొంతమంది పిల్లలు ఒయ్యారం చూపిస్తున్నారు. ఉండేది స్వార్ధం కానీ దయ చూపిస్తున్నాను అంటారు. ఇంకేమీ కాదు. కేవలం దయ ఉంది అంతే అంటారు. కానీ పరిశీలించుకోండి – నిస్వార్ధ దయ ఉందా? మోహముక్త దయ ఉందా? ఏదైనా అల్పకాలిక ప్రాప్తి కారణంగా దయ లేదు కదా! అని. మరలా చాలా మంచివారు కదా! చాలా మంచిగా ఉన్నారు కదా అంటారు. అందువలన కొంచెం... అంటారు. ఆ కొంచెం కొరకు కూడా అనుమతి లేదు. కర్మాతీతంగా అవ్వాలంటే ఈ విఘ్నాలన్నీ దేహాభిమానంలోకి తీసుకువచ్చేస్తాయి. మంచివారే కానీ తయారుచేసేవారు ఎవరు? మంచిని ధారణ చేయండి. కానీ మంచికి ప్రభావితం అయిపోకండి. అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండండి. బాబాకి ప్రియమైనవారు సదా రక్షణగా ఉంటారు. అర్ధమైందా!

సేవని పెంచుతున్నారు కదా! పెంచవలసిందే. స్థాపనని కూడా సమీపంగా తీసుకురావాలా? లేదా? ఎవరు తీసుకువస్తారు? బాబా తీసుకువస్తారా? అందరు తీసుకువస్తారు. మీరందరు కూడా బాబాకి సహయోగీలు కదా! బాబా కూడా ఒంటరిగా ఏమీ చేయలేరు. పిల్లలు లేకుండా ఏమి చేయలేరు. ఎవరికైనా చెప్పాలంటే కూడా శరీరాన్ని ఆధారంగా తీసుకోవలసి ఉంటుంది. శరీరం లేకుండా మాట్లాడగలరా? పాత బండి అయినా, మంచిది అయినా కానీ ఆధారంగా తీసుకోవలసిందే. ఆధారం లేకుండా చేయలేరు. బ్రహ్మాబాబాని తోడు తీసుకున్నారు కదా అప్పుడే బ్రాహ్మణులైన మీరు తయారయ్యారు. బ్రహ్మాకుమారులు అంటున్నారు కానీ శివకుమారులు అనటం లేదు. ఎందుకంటే నిరాకార బాబా కూడా సాకారాన్ని ఆధారంగా తీసుకోవలసిందే. సాకారంలో బ్రహ్మాబాబాని ఆధారంగా తీసుకున్నారు. ఇప్పుడు కూడా బ్రహ్మని అవ్యక్త ఫరిస్తా రూపంలో ఆధారం తీసుకోకుండా మీ పాలన చేయలేరు. సాకారంలో తీసుకున్నా లేదా ఆకారంలో తీసుకున్నా కానీ ఆత్మ యొక్క ఆధారం లేదా తోడు తీసుకోవలసిందే. బాబా సర్వ శక్తివంతుడు. వినాశి గారడి చేసేవారు ఒక్క సెకనులో ఆట చూపించగలరు. సర్వశక్తివంతుడు ఏది కావాలంటే అది చేయలేరా? చేయగలరా? ఇప్పుడిప్పుడే వినాశనం చేయగలరా? ఒంటరిగా చేయగలరా? ఒంటరిగా చేయలేరు. సర్వశక్తివంతుడైన కానీ సహయోగులైన మీ అందరి సంబంధంతో బంధించబడి ఉన్నారు. బాబాకి మీరంటే ఎంత ప్రేమ ఉంది కావాలంటే చేయగలరు. కానీ చేయటంలేదు. గారడి యొక్క కర్ర తిప్పలేరనుకుంటున్నారా? కానీ బాబా అంటున్నారు రాజ్యాధికారిగా ఎవరు అవుతారు? బాబా అవుతారా? మీరే అవుతారు. స్థాపన, వినాశనం రెండూ బాబాయే చేసేస్తే రాజ్యం ఎవరు చేస్తారు? మీరు లేకుండా పని అవుతుందా? అందువలన బాబా మిమ్మల్ని అందరిని కర్మాతీతంగా తయారుచేయవలసిందే. తయారవ్వలిసిందేనా? లేక బలవంతంగా బాబా తయారుచేయాలా? బాబా తయారుచేయాలి మరియు మీరందరూ తయారవ్వాల్సిందే; ఇదే మధురమైన డ్రామా. డ్రామా మంచిగా అనిపిస్తుంది కదా? ఇలా తయారయ్యిందేమిటి అని అప్పుడప్పుడు విసిగిపోతున్నారా? ఈ డ్రామా మారాలి అని అనుకుంటున్నారా? బాబా కూడా అంటున్నారు. అనాదిగా తయారైపోయిన డ్రామా దీన్ని ఎవరూ మార్చలేరు. పునరావృతం అవ్వవలసిందే కానీ మార్చలేరు.

Created by Universal Document Converter

డ్రామాలో మీ అంతిమ జన్మకి చాలా శక్తులు ఉన్నాయి. అవ్వడానికి ఇది డ్రామాయే కానీ ఈ డ్రామాలో ఈ శ్రేష్ఠ బ్రాహ్మణ జన్మలో చాలా శక్తులు లభించాయి. బాబా విల్ చేసారు. అందువలన విల్ పవర్ ఉంది. అయితే ఏ మాట జ్ఞాపకం ఉంచుకుంటారు? చేసి చేయించేవారి యొక్క స్మృతి ఉండాలి. పక్కాయేనా? లేక విమానంలో వెళ్తూ వెళ్తూ మర్చిపోతారా? మర్చిపోకూడదు. ఇప్పుడు మరలా ఈ శరీరం యొక్క బంధనకి అతీతంగా కర్మాతీత స్థితి అంటే కర్మ చేస్తున్నారు కానీ అతీతం. చూస్తున్నారు, మాట్లాడుతున్నారు కానీ అతీతంగా, యజమానులు మరియు బాబా ద్వారా నిమిత్తం అయిన ఆత్మను అనే స్మృతిలో మనస్సు మరియు బుద్ధిని స్థితులు చేయండి (ఆత్మిక వ్యాయామం)

మంచిది. నలువైపుల ఉన్న సదా సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండే సేవాధారి ఆత్మలకు, సదా స్వపురుషార్థం మరియు సేవ రెండింటి సమానత ఉంచుకునే దయాసాగర ఆత్మలకు, సదా నిస్వార్థ దయా హృదయులుగా అయ్యి సర్వాత్మల పట్ల సత్యమైన దయ చూపించే విశేష ఆత్మలకు, సదా ఒక్క సెకనులో స్వయాన్ని కర్మబంధన లేదా అనేక రాయల్ బంధనాల నుండి ముక్తి చేసుకునే తీవ్ర పురుషార్థి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణ జీవితం యొక్క వ్యక్తిత్వం – అన్నిప్రశ్నల నుండి అతీతంగా సదా ప్రసన్నచిత్తంగా ఉండటం ... 22-3-96

ఈరోజు సర్వప్రాప్తుల దాత అయిన బాప్‌దాదా తన సర్వప్రాప్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా ద్వారా చాలా ప్రాప్తులు లభించాయి వాటిని వర్ణన చేస్తే చాలా ఉంటాయి. అంత పెద్ద జాబితా చెప్పడానికి బదులు ఒక మాటలో అంటారు. "బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు లేదు", అయితే బాప్‌దాదా చూస్తున్నారు ప్రాప్తులు చాలా ఉన్నాయి. పెద్ద జాబితా ఉంది కదా! ఎవరికైతే సర్వప్రాప్తులు లభించాయో వారి జీవితంలో ఏమి గుర్తు కనిపిస్తుంది? అది మీకు తెలుసు కదా? సర్వ ప్రాప్తులు లభించిన దానికి గుర్తు – సదా వారి ముఖంలో మరియు నడవడికలో ప్రసన్నత యొక్క వ్యక్తిత్వం కనిపిస్తుంది. వ్యక్తిత్వం అనేది ఎవరినైనా ఆకర్షితం చేస్తుంది. సర్వప్రాప్తులకు గుర్తు – ప్రసన్నత యొక్క వ్యక్తిత్వం, దీనిని సంతుష్టత అని కూడా అంటారు. కానీ ఈరోజుల్లో ముఖంలో ఏదైతే ప్రసన్నత యొక్క మెరుపు కనిపించాలో అది కనిపించటం లేదు. ఒక్కొక్కసారి ప్రసన్నచిత్తులుగా, ఒక్కొక్కసారి ప్రశ్నచిత్తులుగా ఉంటున్నారు. రెండురకాలుగా ఉంటున్నారు. 1. కొంచెం పరిస్థితి రాగానే ఎందుకు, ఏమిటి, ఎలా, ఎప్పుడు..... ఇలా ప్రశ్నచిత్తులుగా అయిపోతున్నారు. ప్రాప్తి స్వరూపులు సదా ప్రసన్న చిత్తులుగా ఉంటారు. వారికి ఎప్పుడూ ఏ విషయంలో ప్రశ్నలు రావు ఎందుకంటే సర్వప్రాప్తులతో సంపన్నంగా ఉంటారు. ఈ ఏమిటి, ఎందుకు అనేవి అలజడి చేస్తాయి కానీ సంపన్నంగా ఉండేవారిలో అలజడి ఉండదు. మిమ్మల్ని మీరు అడగండి నేను సదా ప్రసన్నచిత్త్‌గా ఉన్నానా లేదా ఉంటున్నానా? అని. అప్పుడప్పుడు కాదు సదా ఉండాలి 10 సంవత్సరాల వారు సదా ఉంటున్నారా లేదా? అవును అనటం లేదు,

Created by Universal Document Converter

డ్రామాలో మీ అంతిమ జన్మకి చాలా శక్తులు ఉన్నాయి. అవ్వడానికి ఇది డ్రామాయే కానీ ఈ డ్రామాలో ఈ శ్రేష్ట బ్రాహ్మణ జన్మలో చాలా శక్తులు లభించాయి. బాబా విల్ చేసారు. అందువలన విల్ పవర్ ఉంది. అయితే ఏ మాట జ్ఞాపకం ఉంచుకుంటారు? చేసి చేయించేవారి యొక్క స్మృతి ఉండాలి. పక్కాయేనా? లేక విమానంలో వెళ్తూ వెళ్తూ మర్చిపోతారా? మర్చిపోకూడదు. ఇప్పుడు మరలా ఈ శరీరం యొక్క బంధనకి అతీతంగా కర్మాతీత స్థితి అంటే కర్మ చేస్తున్నారు కానీ అతీతం. చూస్తున్నారు, మాట్లాడుతున్నారు కానీ అతీతంగా, యజమానులు మరియు బాబా ద్వారా నిమిత్తం అయిన ఆత్మను అనే స్మృతిలో మనస్సు మరియు బుద్ధిని స్థితులు చేయండి (ఆత్మిక వ్యాయామం)

మంచిది. నలువైపుల ఉన్న సదా సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండే సేవాధారి ఆత్మలకు, సదా స్వపురుషార్థం మరియు సేవ రెండింటి సమానత ఉంచుకునే దయాసాగర ఆత్మలకు, సదా నిస్వార్థ దయా హృదయులుగా అయ్యి సర్వాత్మల పట్ల సత్యమైన దయ చూపించే విశేష ఆత్మలకు, సదా ఒక్క సెకనులో స్వయాన్ని కర్మబంధన లేదా అనేక రాయల్ బంధనాల నుండి ముక్తి చేసుకునే తీవ్ర పురుషార్థి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణ జీవితం యొక్క వ్యక్తిత్వం – అన్నిప్రశ్నల నుండి అతీతంగా సదా ప్రసన్నచిత్తంగా ఉండటం ... 22-3-96

ఈరోజు సర్వప్రాప్తుల దాత అయిన బాప్‌దాదా తన సర్వప్రాప్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా ద్వారా చాలా ప్రాప్తులు లభించాయి వాటిని వర్ణన చేస్తే చాలా ఉంటాయి. అంత పెద్ద జాబితా చెప్పడానికి బదులు ఒక మాటలో అంటారు. "బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు లేదు", అయితే బాప్‌దాదా చూస్తున్నారు ప్రాప్తులు చాలా ఉన్నాయి. పెద్ద జాబితా ఉంది కదా! ఎవరికైతే సర్వప్రాప్తులు లభించాయో వారి జీవితంలో ఏమి గుర్తు కనిపిస్తుంది? అది మీకు తెలుసు కదా? సర్వ ప్రాప్తులు లభించిన దానికి గుర్తు – సదా వారి ముఖంలో మరియు నడవడికలో ప్రసన్నత యొక్క వ్యక్తిత్వం కనిపిస్తుంది. వ్యక్తిత్వం అనేది ఎవరినైనా ఆకర్షితం చేస్తుంది. సర్వప్రాప్తులకు గుర్తు – ప్రసన్నత యొక్క వ్యక్తిత్వం, దీనిని సంతుష్టత అని కూడా అంటారు. కానీ ఈరోజుల్లో ముఖంలో ఏదైతే ప్రసన్నత యొక్క మెరుపు కనిపించాలో అది కనిపించటం లేదు. ఒక్కొక్కసారి ప్రసన్నచిత్తులుగా, ఒక్కొక్కసారి ప్రశ్నచిత్తులుగా ఉంటున్నారు. రెండురకాలుగా ఉంటున్నారు. 1. కొంచెం పరిస్థితి రాగానే ఎందుకు, ఏమిటి, ఎలా, ఎప్పుడు..... ఇలా ప్రశ్నచిత్తులుగా అయిపోతున్నారు. ప్రాప్తి స్వరూపులు సదా ప్రసన్న చిత్తులుగా ఉంటారు. వారికి ఎప్పుడూ ఏ విషయంలో ప్రశ్నలు రావు ఎందుకంటే సర్వప్రాప్తులతో సంపన్నంగా ఉంటారు. ఈ ఏమిటి, ఎందుకు అనేవి అలజడి చేస్తాయి కానీ సంపన్నంగా ఉండేవారిలో అలజడి ఉండదు. మిమ్మల్ని మీరు అడగండి నేను సదా ప్రసన్నచిత్త్‌గా ఉన్నానా లేదా ఉంటున్నానా? అని. అప్పుడప్పుడు కాదు సదా ఉండాలి 10 సంవత్సరాల వారు సదా ఉంటున్నారా లేదా? అవును అనటం లేదు,

Created by Universal Document Converter

ఆలోచిస్తున్నారు. ప్రసన్నత తక్కువగా ఉంది అంటే దానికి కారణం ప్రాప్తి తక్కువగా ఉంది. మరియు ప్రాప్తి తక్కువగా ఉండటానికి కారణం ఏదోక కోరిక. కోరికకి పునాది ఈర్ష్య మరియు అప్రాప్తి. చాలా సూక్ష్మకోరికలు అప్రాప్తి వైపు ఆకర్షితం చేసేస్తాయి. మరలా రాయల్‌గా అంటారు – నాకు కోరిక లేదు కానీ అలా అయితే బావుంటుంది అంటారు. కానీ ఎక్కడ అల్పకాలిక కోరిక ఉంటుందో అక్కడ మంచిగా అవ్వలేరు. పరిశీలించుకోండి – జ్ఞాని జీవితంలో జ్ఞానం యొక్క రాయల్ కోరికలు, పెద్దపెద్ద కోరికలు అయినా కానీ అంటే ఇప్పుడు పెద్దపెద్ద కోరికలైతే సమాప్తి అయిపోయినవి కానీ రాయల్ కోరికలు జ్ఞానంలోకి వచ్చిన తరువాత కూడా సూక్ష్మరూపంలో ఉంటాయి, వాటిని పరిశీలించుకోండి. ఎందుకంటే బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరిని బాబా సమానంగా, సంపన్నంగా, సంపూర్ణంగా తయారు చేయాలనుకుంటున్నారు. ఎవరిపై ప్రేమ ఉంటుందో వారి సమానంగా అవ్వటం కష్టమేమి కాదు.

బాప్‌దాదాపై అందరికీ చాలా ప్రేమ ఉందా? లేక ప్రేమ ఉందా? (చాలా ప్రేమ ఉంది) పక్కాయేనా? ప్రేమలో త్యాగం చేయటం లేదా పరివర్తన అవ్వటం గొప్ప విషయమా? (కాదు) అయితే పూర్తిగా త్యాగం చేశారా? బాబా ఏదైతే చెప్తారో, ఏదైతే కావాలనుకుంటారో అది చేసారా? సదా చేసారా? అప్పుడప్పుడు చేస్తే పని జరగదు. రాజ్యభాగ్యం యొక్క ప్రాప్తి సదా కావాలా లేక అప్పుడప్పుడు కావాలా? సదా కావాలి కదా? అయితే సదా ప్రసన్నత కనిపించాలి. ఇక ఏ భావము ముఖంలో లేదా నడవడికలో కనిపించకూడదు. ఒక్కొక్కసారి అంటారు కదా ఈరోజు అక్కయ్యగారి లేదా అన్నయ్యగారి మూడ్ వేరుగా ఉంది. మీరు కూడా అంటారు కదా ఈరోజు నా మూడ్‌వేరుగా ఉంది. దీనిని ఏమంటారు? సదా ప్రసన్నంగా ఉన్నట్లా? కొంతమంది పిల్లలు పొగడ్త ఆధారంగా ప్రసన్నంగా ఉంటున్నారు. కానీ ఆ ప్రసన్నత అల్పకాలికం. ఈరోజు ఉంటుంది, కొంచెం సమయం తరువాత సమాప్తి అయిపోతుంది. ఇది కూడా పరిశీలించుకోండి – నా ప్రసన్నత పొగడ్త ఆధారంగా లేదు కదా? ఈరోజుల్లో ఇల్లు కట్టడానికి సిమెంట్‌తో పాటూ ఇసుక శాతం ఎక్కువ కలిపేస్తున్నారు. అలాగే ఇక్కడ కూడా పునాదిలో కల్తీ అయిపోతుంది, యదార్ధంగా ఉండటంలేదు. కొంచెంగా పరిస్థితి అనే తుఫాను వచ్చినా లేదా ఏ రకమైన అలజడి వచ్చినా ప్రసన్నతను సమాప్తి చేసేస్తుంది. ఇటువంటి పునాది లేదు కదా?

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు మరియు ఇప్పుడు మరలా అండర్‌లైన్ చేయిస్తున్నారు. రాయల్ కోరికల యొక్క స్వరూపం పేరు, గౌరవం మరియు మర్యాద. సేవని ఆధారంగా చేసుకుని పేరు కోసం సేవ చేస్తున్నారు. కానీ పేరు కోసం సేవ చేసే వారికి అల్పకాలికంగా పేరు వస్తుంది, చాలా మంచి సేవాధారులు, చాలా మంచిగా ఆకర్షించేవారు అని అంటారు. కానీ పేరు ఆధారంగా సేవ చేసే వారి యొక్క పేరు ఉన్నత పదవిలో వెనుక ఉంటుంది. ఎందుకంటే పచ్చి కాయ తినేసారు, పండిన ఫలం కాదు కనుక ఇక పండిన ఫలం ఎలా తింటారు? ఇప్పుడిప్పుడే సేవ చేశారు, ఇప్పుడిప్పుడే పేరు పొందారు ఇదే పచ్చికాయ. నేను చాలా సేవ చేసాను, అందరికంటే ఎక్కువ సేవకి నేను నిమిత్తం అయ్యాను ఇలా అనుకోవటం అంటే పేరు ఆధారంగా సేవ చేయటం, వీరినే పచ్చికాయ తినేవారు అని అంటారు. పచ్చికాయలో శక్తి ఉంటుందా? సేవ చేశారు. సేవా ఫలితంలో నాకు గౌరవం కావాలని అనుకోవటం అంటే ఇది గౌరవం కాదు అభిమానం. ఎక్కడ అభిమానం ఉంటుందో అక్కడ ప్రసన్నంగా ఉండలేరు. అన్నింటికంటే పెద్ద గౌరవం – బాప్‌దాదా

Created by Universal Document Converter

యొక్క హృదయంలో గౌరవం పొందండి. ఆత్మల హృదయంలో ఉండే గౌరవం పొందితే ఆ ఆత్మ కూడా బాబా నుండి తీసుకోవల్సిందే. మాస్టర్ దాత కానీ దాత కాదు. అందువలన గౌరవ, మర్యాదలు కావాలంటే బాబా హృదయంలో గౌరవాన్ని పొందండి. ఈ రాయల్ కోరికలు అన్నీ ప్రాప్తి స్వరూపులుగా అవ్వనివ్వవు. అందువలన ప్రసన్నత యొక్క వ్యక్తిత్వం సదా ముఖంలో లేదా నడవడికలో కనిపించడం లేదు. ఎటువంటి పరిస్థితులలో అయినా ప్రసన్నత యొక్క మూడ్ పరివర్తన అయ్యింది అంటే దానిని సదాకాలిక ప్రసన్నత అనరు. బ్రాహ్మణ జీవితంలో మూడ్ సదా హర్షితంగా మరియు జాగ్రత్తగా ఉండాలి. (ఛీర్ ఫుల్ మరియు కేర్‌ఫుల్) మూడ్ మారిపోకూడదు. మరలా రాయల్‌గా అంటున్నారు –ఈరోజు నాకు చాలా ఏకాంతం కావాలి అని. ఎందుకు కావాలి? ఎందుకంటే సేవ మరియు పరివారం నుండి వేరుగా ఉండాలి అని అనుకుంటున్నారు. శాంతి కావాలి, ఏకాంతం కావాలి అంటారు. ఈరోజు నా మూడ్ ఇలా ఉంది అంటున్నారు. ఇలా మూడ్‌ని మార్చుకోకండి. కారణం ఏదైనా కానీ మీరు కారణాన్ని నివారణ చేసేవారా లేక కారణంలోకి వచ్చేవారా? నివారించేవారు. మీరు కాంట్రాక్టర్ కదా? ఏమి కాంట్రాక్టు తీసుకున్నారు? ప్రకృతి యొక్క మూడ్‌ని కూడా పరివర్తన చేస్తాం అని. ప్రకృతిని కూడా మార్చాలి కదా? ప్రకృతి పరివర్తన చేసేవారు మీ మూడ్‌ని పరివర్తన చేసుకోలేరా? మూడ్ మారిపోతుందా? లేదా? అప్పుడప్పుడు మారిపోతుందా? సాగరం ఒడ్డుకి వెళ్ళి కూర్చుందాం అనుకుంటారు, జ్ఞాన సాగరం దగ్గర కాదు, స్థూల సాగరం దగ్గర కూర్చుందాము అనుకుంటారు. విదేశీయులు ఇలా చేస్తారు కదా? లేదా ఈరోజు చాలా ఒంటరితనం అనిపిస్తుంది అని అంటారు. అయితే బాబా యొక్క కంబైండ్ రూపం ఎక్కడికి వెళ్ళిపోయింది? వేరు చేసేశారా? కంబైండ్‌గా ఉండేవారిని వేరు చేసేసారు. దానిని ప్రేమ అంటారా? మూడ్ ఆఫ్ అయిపోవటం చాలా పెద్ద విషయం కానీ మూడ్ మారిపోవటం అనేది కూడా ఉండకూడదు. మూడ్ ఆఫ్ అయిపోయిన వారు చాలా రకరకాల ఆటలు ఆడతారు. బాప్‌దాదా చూస్తున్నారు, పెద్దవారికి చాలా ఆటలు చూపిస్తున్నారు లేదా తమ సహయోగులకు చూపిస్తున్నారు, అటువంటి ఆటలు ఆడకండి. ఎందుకంటే బాప్‌దాదాకి పిల్లందరిపై ప్రేమ ఉంది. విశేషంగా నిమిత్తమైన వారు బాబా సమానంగా అవ్వాలి. మిగిలిన వాళ్ళు అయినా అవ్వకపోయినా పర్వాలేదు అని బాప్‌దాదా అనుకోరు. అందరినీ సమానంగా చేయాలి అనుకుంటారు; ఇదే బాప్‌దాదా యొక్క ప్రేమ. ప్రేమకి బదులు ఇవ్వటం వస్తుందా? లేక ఒయ్యారంగా బదులు ఇస్తున్నారా? ఒక్కొక్కసారి ఒయ్యారాలు చూపిస్తున్నారు. ఒక్కొక్కసారి సమానంగా అయ్యి చూపిస్తున్నారు. ఇప్పుడు ఇక ఆ సమయం సమాప్తి అయిపోయింది.

ఇప్పుడు వజ్రోత్సవం జరుపుకుంటున్నారు కదా! 60 సంవత్సరాల తరువాత వానప్రస్థం ప్రారంభం అవుతుంది. ఇప్పుడిక చిన్న పిల్లలు కాదు, వానప్రస్థీలు అంటే అన్నీ తెలిసిన వారు, అనుభవీ ఆత్మలు, జ్ఞానవంతులు, శక్తివంతులు, విజయవంతులు. ఎలాగైతే సదా జ్ఞానవంతంగా ఉంటున్నారో అలాగే శక్తివంతంగా మరియు విజయవంతంగా కూడా ఉంటున్నారా? ఒక్కొక్కసారి విజయవంతంగా ఎందుకు అవ్వటం లేదు? దానికి కారణం ఏమిటి? సఫలత మా అందరి జన్మ సిద్ధ అధికారం అని అంటారు కదా! కేవలం అంటున్నారా లేక అంగీకరిస్తున్నారా? సఫలత ఎందుకు లభించటం లేదు? కారణం ఏమిటి? మీ జన్మ సిద్ధ అధికారం పొందటంలో, అనుభవం అవ్వటంలో లోపం ఎందుకు ఉంది? కారణం ఏమిటి? బాప్‌దాదా చూస్తున్నారు. చాలా మంది

Created by Universal Document Converter

ముందుగానే అవుతుందో అవ్వదో తెలియదు అనే బలహీన సంకల్పాలు ప్రత్యక్షం చేస్తున్నారు. ఈ బలహీన సంకల్పాలు ప్రసన్నచిత్‌గా కాదు కానీ ప్రశ్నచిత్‌గా తయారుచేస్తాయి. అవుతుందో,అవ్వదో ఏమవుతుందో తెలియదు... ఇటువంటి సంకల్పాలు ఒక గోడగా అయిపోతున్నాయి మరియు సఫలత ఆ గోడ లోపల దాగిపోతుంది. దాని కారణంగా సఫలత ఆగిపోతుంది. "నిశ్చయబుద్ధి విజయంతి" ఇది మీ స్లోగన్ కదా! ఈ స్లోగన్ ఇప్పటిదే, భవిష్యత్తుది కాదు. అయితే సదా ప్రసన్నచిత్తంగా ఉండాలా? లేక ప్రశ్నచిత్తంగా ఉండాలా? మాయ మీ ద్వారానే బలహీన సంకల్పాలు అనే జాలాన్ని పరిపిస్తుంది, మిమ్మల్నే జాలంలో ఇరికిస్తుంది. మేమే విజయీలం ఈ స్మృతిలో బలహీన సంకల్పాల యొక్క జాలాన్ని సమాప్తి చేయండి, దానిలో చిక్కుకోకండి, సమాప్తి చేయండి. సమాప్తి చేసే శక్తి ఉందా? నెమ్మదినెమ్మదిగా చేయకండి. ఒకేసారి ఒక్క సెకనులో ఈ జాలాన్ని పెంచకుండా చేసేయండి. ఒక్కసారైనా ఈ జాలంలో చిక్కుకున్నారంటే బయటకు రావటం చాలా కష్టం. విజయం లేదా సఫలత నా జన్మ సిద్ధ అధికారం అనుకోండి. మీ జన్మ సిద్ధ అధికారం, పరమాత్మ జన్మ సిద్ధ అధికారం కనుక ఎవరూ దొంగలించలేరు. ఇలా నిశ్చయబుద్ధిగా ఉన్నవారు సదా సహజంగా స్వతహాగానే మరియు ప్రసన్నచిత్తంగా ఉంటారు, శ్రమ చేయవలసిన అవసరం ఉండదు.

అసఫలతకి రెండవ కారణం ఏమిటి? సమయం, సంకల్పం, ధనం అన్నీ సఫలం చేసుకోండి అని మీరు ఇతరులకు చెప్తారు కదా! సఫలం చేసుకోవటం అంటే సఫలత పొందటం. సఫలం చేసుకోవటమే సఫలతకి ఆధారం. ఒకవేళ సఫలత లభించలేదు అంటే తప్పకుండా ఏదొక ఖజానాని సఫలం చేయలేనట్లే. ఖజానాల యొక్క జాబితా తెలుసు కదా! అయితే పరిశీలించుకోండి. ఏ ఖజానాను సఫలం చేసుకోలేదు మరియు ఏ ఖజానాను వ్యర్థంగా పోగొట్టాను? అని అప్పుడు స్వతహాగానే సఫలత లభిస్తుంది. "సఫలం చేసుకోండి మరియు సఫలత పొందండి" అనేది వారసత్వం మరియు వరదానం కూడా! సఫలం చేయడం వస్తుందా? లేదా? అయితే సఫలత లభిస్తుందా? సఫలం చేసుకోవటం అనేది బీజం మరియు సఫలత అనేది ఫలం. బీజం మంచిగా ఉంటే ఫలం రాకుండా ఉండదు. సఫలం చేసుకోవటం అనే బీజంలో ఏదో లోపం ఉంది. అప్పుడే సఫలత ఫలం కూడా లభించదు. అయితే ఇప్పుడు ఏమి చేయాలి? సదా ప్రసన్నత యొక్క వ్యక్తిత్వంలో ఉండండి. ప్రసన్నచిత్‌గా ఉంటే చాలా మంచి అనుభవం చేసుకుంటారు. ఎవరైనా ప్రసన్నచిత్‌గా కనిపిస్తే ఎంత మంచిగా అనిపిస్తుంది. వారితో ఉండటం, వారితో మాట్లాడటం, వారితో కూర్చోవటం ఎంత బాగా అనిపిస్తుంది. ఎవరైనా ప్రశ్నచిత్‌గా ఉన్న వారు వస్తే విసిగిపోతాం. అందువలన ఈ లక్ష్యం పెట్టుకోండి. ఏవిధంగా తయారవ్వాలి? ప్రశ్నచిత్తంగా కాదు, ప్రసన్నచిత్తంగా అవ్వాలి.

ఈరోజు సీజన్ యొక్క చివరి రోజు. చివరిలో ఏం చేస్తారు? ఏదైనా యజ్ఞం రచించినప్పుడు అంతిమంలో ఏం చేస్తారు? స్వాహా చేస్తారు. అయితే మీరేం చేస్తారు? ప్రశ్నచిత్తాన్ని స్వాహా చేయండి. ఇది ఎందుకు జరుగుతుంది? ఏం జరుగుతుంది? అని అనకూడదు. జ్ఞానవంతులు కదా! ఎందుకు, ఏమిటి అనకూడదు. ఈరోజు నుండి ఈ వ్యర్థ ప్రశ్నలని స్వాహా చేసేయండి. అప్పుడు మీ సమయం మరియు ఇతరుల సమయం కూడా రక్షింపబడుతుంది. ఇది ఎందుకు? ఇది ఏమిటి? ఇది ఎలా? దీనిలోనే దాదీలకు కూడా సమయం అయిపోతుంది. అందువలన

Created by Universal Document Converter

స్వయం మరియు ఇతరుల యొక్క సమయాన్ని పొదుపు చేయండి. పొదుపు ఖాతాను జమ చేసుకోండి, అప్పుడు 21 జన్మలు విశ్రాంతిగా తినండి, త్రాగండి, మజాగా ఉండండి. అక్కడ జమ చేసుకోవలసిన అవసరం లేదు. అయితే స్వాహా చేసారా? లేదా ఆలోచిస్తారా? ఆలోచించాలి అనుకుంటే ఆలోచించుకోండి. ఇది ఎలా అవుతుంది? చేయగలనా లేక లేదా? అని ఒక్క సెకనులో ఆలోచించుకోండి. పని పక్కాగా చేయండి. మీతో మీరు ఎన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటే అన్ని ప్రశ్నలు ఒక్క సెకనులో అడగండి. అడిగేసారా? స్వాహా కూడా చేసేసారా? లేక కేవలం ప్రశ్నలే అడిగారా? ఇక ముందు ప్రశ్నలు ఉండకూడదు. (ఒక నిమిషం మౌనం తరువాత) సమాప్తి చేసేసారా? (చేసేసాం) మామూలుగా అలాగే అనటం కాదు. చాలా కాలం యొక్క అనుభవం ఉంది కదా! ప్రశ్నచిత్‌గా ఉండటం అంటే అలజడి అవ్వటం, అలజడి చేయడం. ఇది బాగా అనుభవం కదా! మీ యొక్క నిశ్చయం, జన్మ సిద్ధ అధికారం యొక్క గౌరవంలో ఉండండి. అప్పుడు అలజడి అవ్వరు. దీని నుండి వేరు అయినప్పుడు అలజడి అవుతారు. అర్ధమైందా? బాగా అర్ధమైందా? లేదా ఇప్పుడు అలాగే అర్ధమైంది అని మరలా విదేశానికి వెళ్ళిన తరువాత కష్టమంటారా? అలా అనరు కదా!

**నలువైపుల ఉన్నటువంటి ప్రశ్నచిత్తం నుండి పరివర్తన అయ్యేవారికి, సదా ప్రసన్నచిత్ యొక్క వ్యక్తిత్వంలో ఉండే శ్రేష్ట ఆత్మలకు, సదా స్వయం యొక్క విజయం మరియు జన్మ సిద్ధ అధికారం యొక్క స్మృతిలో ఉండేవారికి స్మృతి స్వరూప విశేష ఆత్మలకు సదా సఫలం చేసుకోవటం ద్వారా సఫలతను అనుభవం చేసుకునేవారికి, బాబాకి సమీపంగా ఉండే సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

నలువైపుల ఉన్న డబల్ విదేశీయులలో 10 సంవత్సరాలు నిండిన పిల్లలకు
బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు విశేష శుభాకాంక్షలు.

## సేవతో పాటూ బేహద్ వైరాగ్య వృత్తి ద్వారా పాత లేదా వ్యర్ధ సంస్కారాల నుండి ముక్తులు అవ్వండి ... 3-4-96

ఈరోజు బేహద్ బాబా తన బేహద్ సదా సహయోగి, తోడు అయిన పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న సదా సహయోగి పిల్లలు సదా బాబా యొక్క హృదయ సింహాసనాధికారులు, నిరాకారుడైన బాబాకి అయితే తన అకాల సింహాసనం కూడా లేదు. కానీ పిల్లలైన మీకు ఎన్ని సింహాసనాలు ఉన్నాయి? బాప్‌దాదా సింహాసనాధికారి పిల్లలను చూసి ఓహో నా సింహాసనాధికారి పిల్లలూ!అని సంతోషపడతారు. మీరందరూ కూడా బాప్‌దాదాని చూసి సంతోషిస్తున్నారు కదా! కానీ బాప్‌దాదా ఎంత మంది పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎందుకంటే ప్రతి ఒక్కరు విశేషాత్మ. చివరి నెంబర్ అయినా కానీ కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమందిలోని వారిగా అయ్యారు కదా! అందువలన ఒక్కొక్క బిడ్డని చూసి బాబాకి ఎక్కువ సంతోషం ఉంటుందా లేదా మీకు ఉంటుందా? (ఇద్దరికీ) బాబాకి ఎంతమంది పిల్లలు? ఎంతమంది పిల్లలో అంత సంతోషం.

Created by Universal Document Converter

స్వయం మరియు ఇతరుల యొక్క సమయాన్ని పొదుపు చేయండి. పొదుపు ఖాతాను జమ చేసుకోండి, అప్పుడు 21 జన్మలు విశ్రాంతిగా తినండి, త్రాగండి, మజాగా ఉండండి. అక్కడ జమ చేసుకోవలసిన అవసరం లేదు. అయితే స్వాహా చేసారా? లేదా ఆలోచిస్తారా? ఆలోచించాలి అనుకుంటే ఆలోచించుకోండి. ఇది ఎలా అవుతుంది? చేయగలనా లేక లేదా? అని ఒక్క సెకనులో ఆలోచించుకోండి. పని పక్కాగా చేయండి. మీతో మీరు ఎన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటే అన్ని ప్రశ్నలు ఒక్క సెకనులో అడగండి. అడిగేసారా? స్వాహా కూడా చేసేసారా? లేక కేవలం ప్రశ్నలే అడిగారా? ఇక ముందు ప్రశ్నలు ఉండకూడదు. (ఒక నిమిషం మౌనం తరువాత) సమాప్తి చేసేసారా? (చేసేసాం) మామూలుగా అలాగే అనటం కాదు. చాలా కాలం యొక్క అనుభవం ఉంది కదా! ప్రశ్నచిత్‌గా ఉండటం అంటే అలజడి అవ్వటం, అలజడి చేయడం. ఇది బాగా అనుభవం కదా! మీ యొక్క నిశ్చయం, జన్మ సిద్ధ అధికారం యొక్క గౌరవంలో ఉండండి. అప్పుడు అలజడి అవ్వరు. దీని నుండి వేరు అయినప్పుడు అలజడి అవుతారు. అర్థమైందా? బాగా అర్థమైందా? లేదా ఇప్పుడు అలాగే అర్థమైంది అని మరలా విదేశానికి వెళ్ళిన తరువాత కష్టమంటారా? అలా అనరు కదా!

**నలువైపుల ఉన్నటువంటి ప్రశ్నచిత్తం నుండి పరివర్తన అయ్యేవారికి, సదా ప్రసన్నచిత్ యొక్క వ్యక్తిత్వంలో ఉండే శ్రేష్ట ఆత్మలకు, సదా స్వయం యొక్క విజయం మరియు జన్మ సిద్ధ అధికారం యొక్క స్మృతిలో ఉండేవారికి స్మృతి స్వరూప విశేష ఆత్మలకు సదా సఫలం చేసుకోవటం ద్వారా సఫలతను అనుభవం చేసుకునేవారికి, బాబాకి సమీపంగా ఉండే సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

నలువైపుల ఉన్న డబల్ విదేశీయులలో 10 సంవత్సరాలు నిండిన పిల్లలకు
బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు విశేష శుభాకాంక్షలు.

## సేవతో పాటూ బేహద్ వైరాగ్య వృత్తి ద్వారా పాత లేదా వ్యర్థ సంస్కారాల నుండి ముక్తులు అవ్వండి ... 3-4-96

ఈరోజు బేహద్ బాబా తన బేహద్ సదా సహయోగి, తోడు అయిన పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న సదా సహయోగి పిల్లలు సదా బాబా యొక్క హృదయ సింహాసనాధికారులు, నిరాకారుడైన బాబాకి అయితే తన అకాల సింహాసనం కూడా లేదు. కానీ పిల్లలైన మీకు ఎన్ని సింహాసనాలు ఉన్నాయి? బాప్‌దాదా సింహాసనాధికారి పిల్లలను చూసి ఓహో నా సింహాసనాధికారి పిల్లలూ!అని సంతోషపడతారు. మీరందరూ కూడా బాప్‌దాదాని చూసి సంతోషిస్తున్నారు కదా! కానీ బాప్‌దాదా ఎంత మంది పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎందుకంటే ప్రతి ఒక్కరు విశేషాత్మ. చివరి నెంబర్ అయినా కానీ కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమందిలోని వారిగా అయ్యారు కదా! అందువలన ఒక్కొక్క బిడ్డని చూసి బాబాకి ఎక్కువ సంతోషం ఉంటుందా లేదా మీకు ఉంటుందా? (ఇద్దరికీ) బాబాకి ఎంతమంది పిల్లలు? అనంతమంది పిల్లలో అంత సంతోషం.

Created by Universal Document Converter

మీకు కేవలం డబల్ సంతోషం అంతే. మీకు అయితే పరివారం యొక్క సంతోషం కూడా ఉంది. కానీ బాబా యొక్క సంతోషం సదాకాలికమా? లేక మీ సంతోషం సదాకాలికమా? లేక అప్పుడప్పుడు అలజడి అవుతుందా?

బాప్‌దాదా అనుకుంటున్నారు. బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస - సంతోషం. సంతోషం లేకపోతే బ్రాహ్మణ జీవితం లేదు. అది కూడా అవినాశి సంతోషం ఉండాలి, అప్పుడప్పుడు ఉండటం కాదు. శాతం ఉండకూడదు. సంతోషమే సంతోషం. ఈరోజు 50 శాతం సంతోషం. రేపు 100 శాతం ఉంటే జీవితం యొక్క శ్వాస పైకి, క్రిందకి అయినట్లు కదా! బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు. ప్రాణం పోయినా కానీ సంతోషం వదలకూడదు. ఈ పాఠం సదా పక్కాగా ఉందా లేదా కొంచెం కొంచెం పచ్చిగా ఉందా? సదా అండర్‌లైన్ చేసుకుంటున్నారా? అప్పుడప్పుడు ఉండేవారు ఏవిధంగా అవుతారు? సదా సంతోషంలో ఉండేవారు పాస్ విత్ ఆనర్ అవుతారు మరియు అప్పుడప్పుడు సంతోషంలో ఉండేవారు ధర్మరాజుపురిని దాటవలసి ఉంటుంది. పాస్ విత్ ఆనర్ అయ్యేవారు ఒక్క సెకనులో బాబా వెంట వెళ్ళిపోతారు. ఆగరు. అయితే మీరందరూ ఎవరు? వెంట వెళ్ళేవారా లేక ఆగిపోయేవారా? (వెంట వెళ్ళేవాళ్ళం) అయితే చార్ట్ ఆవిధంగా ఉందా? ఎందుకంటే విశేషంగా వజ్రోత్సవ సంవత్సరంలో బాప్‌దాదాకి ప్రతి ఒక్క బిడ్డపై ఏ శుభ ఆశ ఉందో తెలుసు కదా?

బాప్‌దాదా పిల్లలందరి చార్ట్ పరిశీలించారు. దానిలో ఏమి చూశారంటే వర్తమాన సమయం అనుసారంగా ఒక విషయంపై విశేష ధ్యాస కావాలి. సేవలో అయితే చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ముందుకి వెళ్తున్నారు. వజ్రోత్సవ సంవత్సరంలో విశేషంగా సేవలో చాలా ఉత్సాహ ఉల్లాసాలతో ఉన్నారు. దీనిలో అయితే పాస్ అయిపోయారు. ప్రతి ఒక్కరు శక్తిననుసరించి సేవ చేస్తున్నారు మరియు చేస్తూనే ఉంటారు. కానీ ఇప్పుడు విశేషంగా ఏమి కావాలి? సమయం సమీపంగా ఉంది, సమయం యొక్క సమీపత అనుసారంగా ఇప్పుడు ఏ అల కావాలి? (వైరాగ్యం) ఎటువంటి వైరాగ్యం? హద్దులో వైరాగ్యమా లేదా బేహద్ వైరాగ్యమా? ఎంతగా సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయో అంతగానే సమయానుసారంగా స్వస్థితిలో బేహద్ వైరాగ్యం ఎంత వరకు ఉంది? ఎందుకంటే మీ సేవ యొక్క సఫలత ఏమిటంటే త్వరత్వరగా ప్రజలు తయారైపోవాలి అని అందువలనే సేవ చేస్తున్నారు కదా? ఎంత వరకు నిమిత్త ఆత్మలైన మీలో బేహద్ వైరాగ్యవృత్తి రాదో అంతవరకు ఇతరాత్మలకు కూడా వైరాగ్య వృత్తి రాదు. వైరాగ్యవృత్తి లేనంత వరకు మీరు కోరుకున్నట్లుగా బాబా పరిచయం అందరికి లభించదు. బేహద్ వైరాగ్యం సదాకాలికంగా ఉండాలి. ఒకవేళ సమయానుసారంగా లేదా పరిస్థితులనుసారంగా వైరాగ్యం వస్తే సమయం మొదటి నెంబర్ అయిపోతుంది, మీరు రెండవనెంబర్ అయిపోతారు. అంటే పరిస్థితి లేదా సమయం వైరాగ్యం ఇప్పించింది. పరిస్థితి సమాప్తి అయిపోతే లేదా సమయం వెళ్ళిపోతే వైరాగ్యం కూడా వెళ్ళిపోతుంది. దీనిని ఏమి అంటారు? బేహద్ వైరాగ్యం అంటారా లేక హద్దు వైరాగ్యం అంటారా? కానీ ఇప్పుడు బేహద్ వైరాగ్యం కావాలి. వైరాగ్యం ఖండితం అయిపోతుందంటే దానికి ముఖ్య కారణం - దేహాభిమానం. దేహాభిమానంపై వైరాగ్యం రానంతవరకు ఏ విషయం యొక్క వైరాగ్యం సదాకాలికంగా ఉండదు. అల్పకాలికంగానే ఉంటుంది. సంబంధాలతో వైరాగ్యం అనేది గొప్ప విషయమేమి కాదు. అది అయితే ప్రపంచంలోని వారికి కూడా కొందరికి మనస్సుతో వైరాగ్యం

Created by Universal Document Converter

వచ్చేస్తుంది. కానీ దేహాభిమానానికి రకరకాల రూపాలు ఉన్నాయి. అవి మీకు తెలుసు కదా? దేహాభిమానం యొక్క రూపాలు ఎన్ని వాటి విస్తారం మీకు తెలుసు కానీ ఈ అనేక దేహాభిమానం యొక్క రూపాలను తెలుసుకుని బేహద్ వైరాగ్యంలో ఉండాలి. దేహాభిమానం అనేది దేహీ అభిమానంలోకి మారిపోవాలి. దేహాభిమానం ఏవిధంగా అయితే సహజం అయిపోయిందో అలాగే దేహీ అభిమానం (ఆత్మాభిమానం) కూడా సహజం అయిపోవాలి. ఎందుకంటే ప్రతి విషయంలో మొదట "దేహం" అనే మాటే వస్తుంది. సంబంధాలు అంటే దేహసంబంధాలు, పదార్ధాలు అంటే దైహిక పదార్ధాలు అంటే ముఖ్య ఆధారం దేహాభిమానం. ఏరకంగా అయినా దేహాభిమానం ఉంది అంటే వైరాగ్యవృత్తి రాదు. బాప్‌దాదా చూసారు - వర్తమాన సమయంలో దేహాభిమానం యొక్క విఘ్నానికి కారణం దేహం యొక్క పాత సంస్కారాలతో వైరాగ్యం రాలేదు. మొదట దేహం యొక్క పాత సంస్కారాలతో వైరాగ్యం రావాలి. సంస్కారాలు స్థితి నుండి క్రిందకి తీసుకువచ్చేస్తాయి. సంస్కారాల కారణంగా సేవలో లేదా సంబంధ సంపర్కాలలో విఘ్నం వచ్చేస్తుంది. చివరికి ఫలితంలో ఏమి చూసారంటే - ఎంత వరకు దేహం యొక్క పాత సంస్కారాలతో వైరాగ్యం రాదో అంత వరకు బేహద్ వైరాగ్యం సదా ఉండదు. సంస్కారాలు రకరకాల రూపాలతో ఆకర్షితం చేసేస్తాయి. ఎక్కడైనా, ఏదైనా ఆకర్షణ ఉంటే అక్కడ వైరాగ్యం ఉండదు. అయితే పరిశీలించుకోండి. నేను నా పాత లేదా వ్యర్ధ సంస్కారాలతో ముక్తి పొందానా? అని. ఎంత ప్రయత్నం చేసినా కానీ లేదా చేస్తున్నా కానీ వైరాగ్యవృత్తిలో ఉండాలి అనుకుంటున్నారు కానీ సంస్కారాలు కొందరి దగ్గరికి లేదా ఎక్కువ మందికి ఏదోక రూపంలో ప్రబలంగా తమ వైపు ఆకర్షితం చేసుకుంటున్నాయి కనుక మొదట పాతసంస్కారాలతో వైరాగ్యం రావాలి. సంస్కారాలు వద్దనుకున్నా కానీ ఎందుకు బయటికి వస్తున్నాయి? కావాలనుకోవటం లేదు కానీ సూక్ష్మంగా సంస్కారాలని భస్మం చేయలేదు. ఎక్కడో అక్కడ అంశమాత్రంగా ఉండిపోయినవి, దాగి ఉన్నాయి. అవి సమయానికి వద్దనుకున్నా కానీ వచ్చేస్తున్నాయి. అప్పుడు అంటున్నారు - కావాలనుకోలేదు కానీ ఏమి చేయము? అయిపోయింది. అయిపోతుంది.... ఇలా ఎవరు మాట్లాడతారు? దేహాభిమానం ఉన్నవారా లేక ఆత్మాభిమానం ఉన్నవారా?

బాప్‌దాదా చూసారు సంస్కారాలపై వైరాగ్యవృత్తిలో బలహీనంగా ఉన్నారు. సమాప్తి చేసారు కానీ అంశమాత్రం కూడా ఉండకుండా సమాప్తి చేయలేదు. ఎక్కడ అంశం ఉంటుందో అక్కడ వంశం ఉండనే ఉంటుంది. ఈరోజు అంశం కానీ సమయానికి అది వంశ రూపం అయిపోతుంది, పరవశం చేసేస్తుంది. చెప్పడానికి అయితే అందరూ ఏమి చెప్తారు? బాబా ఏవిధంగా అయితే జ్ఞానసాగరులో అలాగే మేము కూడా మాస్టర్ జ్ఞానసాగరులం అని కానీ సంస్కారాలు యుద్ధం చేసినపుడు జ్ఞానసాగరులా లేక జ్ఞానం ఇంకిపోయిందా? ఏమిటి? జ్ఞానసాగరులకి బదులు జ్ఞానం ఇంకిపోతుంది. ఆ సమయంలో ఎవరైనా అడిగితే అవును నేను కూడా అనుకుంటున్నాను, అవ్వకూడదు, చేయకూడదు అని కానీ అయిపోతుంది అంటారు. అంటే జ్ఞానసాగరులు అయ్యారా లేక జ్ఞానం ఇంకిపోయిందా. జ్ఞానసాగరులు అయినవారిపై ఏ సంస్కారం, సంబంధం లేదా పదార్ధం యుద్ధం చేయలేవు.

వజ్రోత్సవం జరుపుకుంటున్నారు. వజ్రోత్సవం అంటే వజ్రంగా తయారవ్వటం అంటే బేహద్ వైరాగిగా అవ్వాలి. ఎంతగా సేవ యొక్క ఉల్లాసం ఉందో అలాగే వైరాగ్యవృత్తి పై ధ్యాస

Created by Universal Document Converter

లేదు.దీనిలో సోమరితనంగా ఉన్నారు, నడుస్తున్నాం...అవుతాము.....అయిపోతుంది .... సమయంలో వస్తే సరి అయిపోతాం..... అంటున్నారు అంటే మీకు సమయం శిక్షకుడా లేదా బాబా శిక్షకుడా?ఎవరు? సమయానుసారంగా పరివర్తన అయితే సమయమే మీ శిక్షకుడు అయ్యింది. మీ రచన మీకు శిక్షకుడు అయితే బావుంటుందా? పరిస్థితి వచ్చినప్పుడు ఏమంటున్నారు? సమయానికి సరి అయిపోతాం, అయిపోతుంది. బాబాకి కూడా ధైర్యం ఇప్పిస్తున్నారు - బాబా చింతించకండి. అయిపోతుంది, సమయానికి పూర్తిగా ముందుకు వెళ్ళిపోతాం అని. సమయాన్ని మీ శిక్షకునిగా చేసుకోవటం అనేది మాస్టర్ రచయితలు అయిన మీకు శోభిస్తుందా? బాగుంటుందా? లేదు. సమయం మీ రచన మీరు మాస్టర్ రచయిత. రచన మాస్టర్ రచయితకి శిక్షకునిగా అయితే అది మాస్టర్ రచయితలకు శోభించదు. బాప్‌దాదా ఇప్పుడు సమయం ఇచ్చారు. దానిలో వైరాగ్య వృత్తిని ప్రత్యక్షం చేయండి, ఎందుకంటే సేవ యొక్క తగుల్పాటులో వైరాగ్యవృత్తి సమాప్తి అయిపోతుంది. సేవలో సంతోషం కూడా వస్తుంది, శక్తి కూడా లభిస్తుంది మరియు ప్రత్యక్షఫలం కూడా లభిస్తుంది. కానీ సేవలోనే బేహద్ వైరాగ్య వృత్తి కూడా సమాప్తి అయిపోతుంది. అందువలన ఇప్పుడు మీలో వైరాగ్య వృత్తిని మేల్కొల్పండి. కల్పపూర్వం కూడా అయ్యారు. మీరే కదా లేక ఇంకెవరైనా ఉన్నారా? మీరే కదా! గుప్తంగా ఉన్న దానిని ప్రత్యక్షం చేయండి. సేవా పద్ధతులను ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు కదా అప్పుడే సఫలత లభిస్తుంది. అదేవిధంగా ఇప్పుడు బేహద్ వైరాగ్య వృత్తిని ప్రత్యక్షం చేయండి. ఎన్ని సాధనాలు లభించినా కానీ, రోజురోజుకి ఎక్కువ సాధనాలు లభిస్తాయి. కానీ బేహద్ వైరాగ్య వృత్తి యొక్క సాధన గుప్తం అవ్వకూడదు. ప్రత్యక్షంగా ఉండాలి. సాధనాలు మరియు సాధన రెండూ సమానంగా ఉండాలి. ఎందుకంటే మున్ముందు ప్రకృతి మీకు దాసీ అయిపోతుంది, గౌరవం లభిస్తుంది, స్వమానం లభిస్తుంది అన్నీ ఉన్నా కానీ బేహద్ వైరాగ్యవృత్తి తక్కువ కాకూడదు. అయితే స్వయంలో బేహద్ వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలాన్ని అనుభవం చేసుకుంటున్నారా లేక సేవలోనే నిమగ్నం అయిపోయారా? ప్రపంచం వారికి సేవ యొక్క ప్రభావం చూపిస్తున్నారు కదా అలాగే బేహద్‌వైరాగ్యవృత్తి యొక్క ప్రభావం చూపించాలి. ఆదిలో మీ అందరి స్థితి ఏమిటి? పాకిస్థాన్‌లో ఉన్నప్పుడు సేవ లేదు. సాధనాలు ఉండేవి కానీ బేహద్ వైరాగ్య వృత్తి యొక్క వాయుమండలమే సేవని పెంచింది. డైమండ్ జూబ్లీ వారికి ఈ సంస్కారం ఆదిలో ఉంది, ఇప్పుడు గుప్తం అయిపోయింది మరలా దానిని ఇప్పుడు ప్రత్యక్షంలోకి తీసుకురండి. ఆదిరత్నాల యొక్క బేహద్ వైరాగ్య వృత్తి స్థాపన చేసింది, ఇప్పుడు మరలా క్రొత్త ప్రపంచం యొక్క స్థాపన కొరకు అదే వృత్తిని మరియు వాయుమండలాన్ని ప్రత్యక్షం చేయండి. ఏమి అవసరం ఉందో విన్నారా?

మీకు సాధనాలే లేకుండా మాకు వైరాగ్యం ఉంది మీరు అంటే ఎవరు అంగీకరిస్తారు? సాధనాలు ఉండాలి మరియు వైరాగ్యం కూడా ఉండాలి. ఆదిలో సాధనాలలో మరియు ఇప్పటి సాధనాలలో ఎంత తేడా ఉంది? సాధన గుప్తం అయిపోయింది, సాధనాలు ప్రత్యక్షం అయిపోయాయి. సాధనాలను విశాలహృదయంతో ఉపయోగించుకోండి. ఎందుకంటే సాధనాలు ఉన్నవి మీ కోసమే కానీ సాధనని గుప్తం చేయకండి. పూర్తి సమానత ఉండాలి. ప్రపంచం వారికి చెప్తారు కదా కమలపుష్ప సమానంగా ఉండండి అని అలాగే మీరు కూడా సాధనాలు ఉన్నా కానీ కమలపుష్ప సమానంగా అవ్వండి. సాధనాలు ఉండటం చెడు కాదు. ఈ సాధనాలు కూడా మీ

Created by Universal Document Converter

కర్మకి లేదా యోగానికి ఫలం కానీ వృత్తి ఎలా ఉండాలి? సాధనాల యొక్క ప్రవృత్తిలో, సాధనాలకు వశం అయిపోయి చిక్కుకునిపోలేదు కదా? కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండాలి. వాటిని ఉపయోగించుకుంటూ వాటి ప్రభావంలోకి రాకండి. అతీతంగా ఉండండి. సాధనాలు బేహద్ వైరాగ్యవృత్తిని గుప్తం చేయకూడదు. ఇప్పుడు విశ్వం అతివైపు వెళ్తుంది. అందువలన ఇప్పుడు సత్యమైన వైరాగ్యవృత్తి అవసరం మరియు ఆ వాయుమండలాన్ని తయారుచేసేవారు మీరే. మొదట స్వయంలో తరువాత విశ్వంలో. డైమండ్ జూబ్లీ వారు ఏమి చేస్తారు? ఈ అల వ్యాపింపచేస్తారు కదా? మీరు అయితే అనుభవీలు. ఆదిలో అనుభవం ఉంది కదా! అన్నీ ఉండేవి, తినగలిగినంత స్వదేశీ నెయ్యి తినేవారు కానీ బేహద్ వైరాగ్యవృత్తి ఉండేది. ప్రపంచంలోని వారు అయితే  నెయ్యి తింటారు కానీ మీరు త్రాగేవారు. నేతి నదులు చూశారు. డైమండ్ జూబ్లీ వారు విశేషంగా ఒక పని చేయాలి. పరస్పరం కలిసి ఆత్మిక సంభాషణ చేసుకోవాలి. ఎలాగైతే సేవకోసం సమావేశం అవుతారో అలాగే దీనికి కూడా సమావేశం పెట్టుకోండి. ఒక్క సెకనులో అశరీరిగా అయిపోవాలి అని బాప్‌దాదా అనుకుంటున్నారు కానీ దానికి పునాది బేహద్ వైరాగ్య వృత్తి. ఇది లేకుండా ఎంత ప్రయత్నించినా కానీ ఒక్క సెకనులో అవ్వలేరు. యుద్ధంలోనే గడిచిపోతుంది. వైరాగ్యం అనేది భూమి, దానిలో ఏ బీజం చేసినా వెంటనే ఫలం వచ్చేస్తుంది. అయితే ఏమి చేయాలి? అందరికీ అనిపిస్తుంది. మేము కూడా వైరాగ్య వృత్తిలోకి వెళ్ళిపోవాలి అని. మంచిది. అర్థమైందా ఏమి చేయాలి? సహజమా లేక కష్టమా? కొంచెం కొంచెం ఆకర్షణ ఉంటుందా, ఉండదా? సాధనాలు ఆకర్షితం చేయవా?

ఇప్పుడు ఈ అభ్యాసం కావాలి - ఎప్పుడు కావాలంటే, ఎక్కడ కావాలంటే, ఎలా కావాలంటే అలా స్థితిని సెకనులో స్థిరం చేసుకోవాలి. సేవ చేయాలంటే చేయాలి. సేవకి అతీతం అయిపోవాలంటే అతీతం అయిపోవాలి. సేవ మమ్మల్ని ఆకర్షిస్తుంది అని అనకూడదు. సేవ లేకుండా ఉండలేము అనకూడదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా అయ్యే విల్ పవర్ ఉండాలి.విల్ పవర్ ఉందా? స్టాప్ అనగానే స్టాప్ అయిపోవాలి.మీరు స్టాప్ అంటే ప్రశ్నార్థకం పెట్టటం కాదు. స్టాప్ అంటే స్టాప్ కూడా కాదు, ఫుల్‌స్టాప్ పెట్టాలి.అప్పుడు ఏది కావాలంటే అది ప్రత్యక్షంలో చేయగలరు. చేయాలనుకుంటున్నాము కానీ  కష్టం అని అంటే దానిని ఏమంటారు? విల్‌పవర్ అంటారా? లేక పవర్ అంటారా? వ్యర్థం సమాప్తి అయిపోవాలి అని సంకల్పం చేయగానే వెంటనే సమాప్తి అయిపోవాలి.

బాప్‌దాదా చెప్పారు కదా - కొంతమంది పిల్లలు అంటున్నారు. మేము యోగంలో కూర్చుంటున్నాం కానీ యోగానికి బదులు యుద్ధం జరుగుతుంది. యోగి అవ్వటం లేదు. యుద్ధవీరులుగా అవుతున్నారు. యుద్ధం చేసే సంస్కారం ఎక్కువ కాలం ఉంటే ఏమి అవుతారు? సూర్యవంశీయులా లేక చంద్రవంశీయులా? ఆలోచించగానే అయిపోవాలి. ఆలోచించడం మరియు అవ్వటం ఒక్క సెకను పని. దానినే విల్ పవర్ (ఆత్మ యొక్క శక్తి) అంటారు. విల్ పవర్ ఉందా? లేదా చాలా మంచిగా సేవాపద్ధతులు తయారుచేస్తున్నారు. 10 పద్ధతులు తయారుచేస్తే 5 ప్రత్యక్షంలోకి వచ్చేవిధంగా లేరు కదా? చాలా మంచిగా ఆలోచిస్తారు. - ఇది చేస్తాం. ఇది అవుతుంది, అది అవుతుంది అంటారు. కానీ ప్రత్యక్షంలోకి తీసుకురావటంలో తేడా వచ్చేస్తుంది. సంకల్పం చేయగానే కర్మలోకి వచ్చేయవలసిందే అటువంటి విల్ పవర్ ఇప్పుడు ఉండాలి.

Created by Universal Document Converter

ఇటువంటి అనుభవం ఉండాలి. అమృతవేళ బాబాతో ఆత్మిక సంభాషణ చేసేటప్పుడు చాలా మంచి మంచి విషయాలు చెప్తున్నారు. ఇది చేస్తాం, అది చేస్తాం ..... అని కానీ రాత్రికి ఏమి ఫలితం ఉంటుంది? బాబాని సంతోషపెడుతున్నారు, మధురాతి మదురంగా, మంచి మంచి విషయాలు చెప్తున్నారు. " ఓహో నా పిల్లలు" అని బాబా కూడా సంతోషిస్తున్నారు బాబా మీరు ఏది చెప్పారో అది జరగవలసిందే అంటున్నారు. అలా అవ్వవలసే ఉంది అంటారు. చాలా మంచిమంచి విషయాలు మాట్లాడతారు. కొందరు అయితే బాబాకి ధైర్యం ఇస్తున్నారు. బాబా మేము తయారవ్వకపోతే ఇంకెవరు తయారవుతారు? కల్పకల్పం మేము అయ్యాం ఇలా సంతోషపడిపోతున్నారు. మంచిది.

**నలువైపులా ఉన్న సింహాసనాధికారి శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలకు, సదా బేహద్ వైరాగ్య వృత్తితో వాయుమండలాన్ని తయారు చేసే విశేషాత్మలకు, సదా తమ శ్రేష్ట విశేషతలను కార్యంలో ఉపయోగించే విశేషాత్మలకు, సదా ఒకే బాబా యొక్క తోడు మరియు శ్రీమతం అనే చేతిని పట్టుకున్నట్లు అనుభవం చేసుకునే సమీపాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## అనుభవీమూర్తి అయ్యి అందరినీ అనుభవీగా తయారుచేయండి ... 31-12-96

(శాంతివనం డైమండ్ హాల్ యొక్క ప్రారంభోత్సవ సమయం)

ఈరోజు దృష్టి ద్వారా అద్భుతం చేసే బాప్‌దాదా తన యొక్క అతిస్నేహి, సహయోగి, స్నేహంలో లవలీనం అయిన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక పిల్లవాని యొక్క మస్తకంలో, మనస్సులో స్నేహం యొక్క రుజువు కనిపిస్తుంది. (హాల్‌లో వెనుక ఉన్న అక్కయ్యలతో) మీరు మేము వెనుక ఉన్నాము కనుక కనిపించటంలేదు అని అనుకుంటున్నారు కానీ బాప్‌దాదా నయనాలలో అద్భుతమైన టి.వి ఉంది దీని ద్వారా దూరవస్తువు కూడా సమీపంగా కనిపిస్తుంది. ఎక్కడ ఏ మూల కూర్చున్నా కానీ బాబా ఎదురుగా ఉన్నారు. అయినప్పటికి ఇప్పుడు విశ్రాంతిగా కూర్చున్నారు కదా! (చప్పట్లు కొట్టారు) ఈరోజు చాలా ఉత్సాహ, ఉల్లాసంగా మరియు సంతోషంగా ఉంది కదా కనుక చప్పట్లుతో చూపిస్తున్నారు. కానీ బాప్‌దాదాకి మీ మనస్సు యొక్క సంతోషం గురించి తెలుస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతి ఒక బిడ్డకి సహయోగం యొక్క రుజువు ఇవ్వటంలో చాలా సంతోషంగా ఉంది అందువలనే వేల భుజాలు చూపించారు. భుజాలు సహయోగానికి గుర్తు. బాప్‌దాదాకి తెలుసు - ప్రతి ఒక పిల్లవాడు నలువైపుల దేశంలో, విదేశంలో అందరు ధనం ద్వారా అయినా, తనువు ద్వారా అయినా, మనస్సు ద్వారా అయినా సహయోగం తప్పకుండా ఇచ్చారు మరియు మీ అందరి సహయోగం యొక్క రుజువుగా ఈరోజు విశ్రాంతిగా కూర్చుని చూస్తున్నారు మరియు వింటున్నారు. ఇప్పుడు ఎక్కువగా చప్పట్లు ప్రయోగించకండి. మీ

Created by Universal Document Converter

ఇటువంటి అనుభవం ఉండాలి. అమృతవేళ బాబాతో ఆత్మిక సంభాషణ చేసేటప్పుడు చాలా మంచి మంచి విషయాలు చెప్తున్నారు. ఇది చేస్తాం, అది చేస్తాం ..... అని కానీ రాత్రికి ఏమి ఫలితం ఉంటుంది? బాబాని సంతోషపెడుతున్నారు, మధురాతి మదురంగా, మంచి మంచి విషయాలు చెప్తున్నారు. " ఓహో నా పిల్లలు" అని బాబా కూడా సంతోషిస్తున్నారు బాబా మీరు ఏది చెప్పారో అది జరగవలసిందే అంటున్నారు. అలా అవ్వవలసే ఉంది అంటారు. చాలా మంచిమంచి విషయాలు మాట్లాడతారు. కొందరు అయితే బాబాకి ధైర్యం ఇస్తున్నారు. బాబా మేము తయారవ్వకపోతే ఇంకెవరు తయారవుతారు? కల్పకల్పం మేము అయ్యాం ఇలా సంతోషపడిపోతున్నారు. మంచిది.

**నలువైపులా ఉన్న సింహాసనాధికారి శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు, సదా బేహద్ వైరాగ్య వృత్తితో వాయుమండలాన్ని తయారు చేసే విశేషాత్మలకు, సదా తమ శ్రేష్ఠ విశేషతలను కార్యంలో ఉపయోగించే విశేషాత్మలకు, సదా ఒకే బాబా యొక్క తోడు మరియు శ్రీమతం అనే చేతిని పట్టుకున్నట్లు అనుభవం చేసుకునే సమీపాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# అనుభవీమూర్తి అయ్యి అందరినీ అనుభవీగా తయారుచేయండి ... 31-12-96

(శాంతివనం డైమండ్ హాల్ యొక్క ప్రారంభోత్సవ సమయం)

ఈరోజు దృష్టి ద్వారా అద్భుతం చేసే బాప్‌దాదా తన యొక్క అతిస్నేహి, సహయోగి, స్నేహంలో లవలీనం అయిన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక పిల్లవాని యొక్క మస్తకంలో, మనస్సులో స్నేహం యొక్క రుజువు కనిపిస్తుంది. (హాల్‌లో వెనుక ఉన్న అక్కయ్యలతో) మీరు మేము వెనుక ఉన్నాము కనుక కనిపించటంలేదు అని అనుకుంటున్నారు కానీ బాప్‌దాదా నయనాలలో అద్భుతమైన టి.వి ఉంది దీని ద్వారా దూరవస్తువు కూడా సమీపంగా కనిపిస్తుంది. ఎక్కడ ఏ మూల కూర్చున్నా కానీ బాబా ఎదురుగా ఉన్నారు. అయినప్పటికి ఇప్పుడు విశ్రాంతిగా కూర్చున్నారు కదా! (చప్పట్లు కొట్టారు) ఈరోజు చాలా ఉత్సాహ, ఉల్లాసంగా మరియు సంతోషంగా ఉంది కదా కనుక చప్పట్లుతో చూపిస్తున్నారు. కానీ బాప్‌దాదాకి మీ మనస్సు యొక్క సంతోషం గురించి తెలుస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతి ఒక బిడ్డకి సహయోగం యొక్క రుజువు ఇవ్వటంలో చాలా సంతోషంగా ఉంది అందువలనే వేల భుజాలు చూపించారు. భుజాలు సహయోగానికి గుర్తు. బాప్‌దాదాకి తెలుసు - ప్రతి ఒక పిల్లవాడు నలువైపుల దేశంలో, విదేశంలో అందరు ధనం ద్వారా అయినా, తనువు ద్వారా అయినా, మనస్సు ద్వారా అయినా సహయోగం తప్పకుండా ఇచ్చారు మరియు మీ అందరి సహయోగం యొక్క రుజువుగా ఈరోజు విశ్రాంతిగా కూర్చుని చూస్తున్నారు మరియు వింటున్నారు. ఇప్పుడు ఎక్కువగా చప్పట్లు మ్రోగించకండి. మీ

Created by Universal Document Converter

సంతోషం యొక్క, మనస్సు యొక్క చప్పట్లు బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. ఈరోజు రెండు విశేషతలు ఉన్నాయి. 1. ఈ శాంతివనాన్ని అందరు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో తయారుచేసారు దానికి బాప్‌దాదాతో పాటు పిల్లలు కూడా వెనువెంట ప్రారంభోత్సవం చేస్తున్నారు. మరియు ఈరోజు క్రొత్తసంవత్సరం యొక్క ప్రారంభం కూడా అవుతుంది. అందువలనే బాప్‌దాదా తన పిల్లలందరినీ తన యొక్క రెండు భుజాలలో ఇముద్చుకుని రెండు విషయాల యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు ఎలా అయితే ఇప్పుడు ఈ సమయంలో సాకారరూపంలో బాబాతో పాటూ ఉత్సాహ ఉల్లాసాలు మరియు సంతోషంతో ఊగుతున్నారో అదేవిధంగా క్రొత్త సంవత్సరంలో సదా అవ్యక్తరూపంలో సాతీగా (సహయోగిగా) భావించాలి, అనుభవం చేసుకోవాలి. ఈ తోడు యొక్క అనుభవం చాలా ప్రియమైనది. బాప్‌దాదాకి కూడా పిల్లలు లేకుండా మంచిగా అనిపించదు. (మైక్ ఆగిపోయింది) మొట్టమొదటి అనుభవం కదా! అందువలన ఇది కూడా డ్రామాలో ఆటగా భావించాలి. ఏ విషయంలో అలజడి అవ్వకూడదు. మంచిది మరియు మంచిగానే ఉంటుంది. చాలా మంచిది, చాలా మంచిది అంటూ మీరు కూడా మంచిగా అయిపోతారు మరియు డ్రామాలో ప్రతి దృశ్యం కూడా మంచిగా అయిపోతుంది. ఎందుకంటే మీరు మంచిగా అయ్యే తరంగాలు ఎటువంటి దృశ్యాన్ని అయినా అశుభాన్ని శుభంలోకి మారుస్తాయి. పిల్లలైన మీలో ఇంత శక్తి ఉంది కేవలం దానిని ఉపయోగించుకోండి. శక్తులు చాలా ఉన్నాయి. సమయానికి ఉపయోగించుకుని చూడండి అప్పుడు చాలా మంచిమంచి అనుభవాలు చేసుకుంటారు.

ఇది క్రొత్త హాల్ మరియు క్రొత్త సంవత్సరం, అయితే ఏమి చేస్తారు? క్రొత్త సంవత్సరంలో కొంచెం క్రొత్తదనం చేస్తారు కదా! కనుక ఈ సంవత్సరం అనుభవీమూర్తి అయ్యి ఇతరులను కూడా అనుభవీగా చేసే సంవత్సరం, ఏమి చేయాలి? అర్థమైందా! అనుభవం చేయించాలి. వాణీ ద్వారా వర్ణన అయితే చేస్తున్నారు కానీ ప్రతి పిల్లవానికి ప్రతి శక్తిని, ప్రతి గుణాన్ని అనుభవం చేయించాలి, అనుభవీమూర్తులు కదా లేక వాణిమూర్తులా? అనుభవీలు కూడా కానీ ఈ సంవత్సరంలో ఏ బిడ్డ కూడా నాకు ఈ విషయంలో అనుభవం ఉంది కానీ ఒక విషయం యొక్క అనుభవం చాలా తక్కువగా ఉంది అని అనకూడదు. ఇలా ఏ బిడ్డ ఉండకూడదు ఎందుకంటే జ్ఞానం యొక్క అర్థం – కేవలం అర్ధంచేసుకోవటం కాదు కానీ అనుభవం చేసుకోవాలి మరియు ఎప్పటివరకు అనుభవం చేసుకోరో అప్పటివరకు ఇతరులను కూడా అనుభవీగా చేయలేరు. ఒకవేళ అనుభవం చేసుకోకుండా వాణీ వరకే ఉంటే ఏ ఆత్మలకైతే మీరు సేవ చేయడానికి నిమిత్తం అవుతున్నారో వారు కూడా వాణీ ద్వారా చాలా మంచిది, చాలా మంచిది, అద్భుతంగా ఉంది ఇంతవరకు వస్తారు. అనుభవీగా అయ్యేవారు కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది ఉంటారు. ప్రత్యక్షతకి ఆధారం – అనుభవం. అనుభవీ ఆత్మలు ఎప్పుడూ కూడా వాయుమండలం లేదా ఏ సాంగత్యం యొక్క రంగులోకి రారు. కేవలం వాణీకి ప్రభావితం అయ్యేవారు అప్పుడప్పుడు నాట్యం చేస్తారు మరియు అప్పుడప్పుడు ఆలోచిస్తూ ఉంటారు. అనుభవం అంటే గట్టి పునాది. సగం అనుభవం అయితే సగం పునాది గట్టిగా ఉంటుంది. వీరికి గుర్తు– వారు చిన్న, పెద్ద విషయాలలో చలిస్తూ ఉంటారు. అచంచలంగా ఉండలేరు. ఎందుకంటే వచ్చేటువంటి విషయాలు లేదా సమస్యలు ప్రబలంగా ఉంటాయి అందువలన సగం పునాది ఉన్నవారు కుంటిగా ఉంటారు, పడిపోరు కానీ కదులుతూ ఉంటారు. కనుక మొదట ఈ సంవత్సరంలో మీరు అనుభవీమూర్తి

Created by Universal Document Converter

యొక్క పునాదిని గట్టిగా చేసుకోండి. కొంతమంది పిల్లలు ఈరోజు చాలా వేగంగా నడుస్తున్నారు మరియు రేపు కొద్దిగా ముఖం మారిపోతుంది కారణం ఏమిటి? అనుభవం యొక్క పునాది గట్టిగా లేదు. అనుభవీ ఆత్మలు ఎంత పెద్ద సమస్య వచ్చినా ఏమి లేదు అనేవిధంగా ఎదుర్కొంటారు. పరిస్థితి వచ్చింది, తన పాత్ర అభినయించింది కానీ సాక్షిగా, అతీతం మరియు ప్రియంగా అయ్యి ఆట వలె చూస్తారు. విషయంగా కాదు, ఆట, మనోరంజనం అని భావిస్తారు. మనోరంజనం మంచిగా అనిపిస్తుంది కదా? ఏవిషయం అయినా పెద్దగా ఎప్పుడు అనిపిస్తుంది అంటే పునాది గట్టిగా లేనప్పుడే అనిపిస్తుంది. 75% గట్టిగా ఉన్నా, 90% గట్టిగా ఉన్నా కూడా చలించే అవకాశం ఉంటుంది. బాప్‌దాదాకి పిల్లల యొక్క శ్రమ అంటే యుద్ధం చేయటం మంచిగా అనిపించటం లేదు. శ్రమ ఎందుకు? యుద్ధం ఎందుకు? యోగికి బదులు వీరునిగా అయ్యేవారా? లేక యోగిఆత్మలా? యుద్ధం చేసే సంస్కారం చంద్రవంశంలోకి తీసుకు వెళ్తుంది, యోగి ఆత్మ యొక్క సంస్కారం సూర్యవంశంలోకి తీసుకువెళ్తుంది కనుక చంద్రవంశీయులు అవ్వాలా లేదా సూర్యవంశీయులు అవ్వాలా? సూర్యవంశీయులు అవ్వాలంటే యుద్ధం సమాప్తి చేయాలి. ఈ సంవత్సరంలో యుద్ధం సమాప్తి అయ్యిందా? అయ్యింది అనరా? చెప్తే అంటారా? బాప్‌దాదా పిల్లల యొక్క ఫలితం చూడకుండానే చూస్తున్నారు. ప్రతి సమయం యొక్క ఫలితం కళ్ళ ఎదురుగా కాదు కానీ మనస్సులోకి వచ్చేస్తుంది. ఇక్కడ సాకారవతనంలో మీరు కొద్దికొద్దిగా లేదా చాలా చలిస్తున్నా అక్కడ వతనంలో బాబాకి ఎవరో చలిస్తున్నారు అని అనుభవం అయిపోతుంది. అందువలన శాంతివనం యొక్క సంతోషం ఎలా అయితే ఉందో అదేవిధంగా బాప్‌దాదా మరియు ఇంత పెద్ద సంఘటన మధ్యలో ఇదే ప్రతిజ్ఞ చేయండి - ఈ సంవత్సరంలో అలజడి నుండి అచంచలంగా, స్థిరంగా అవ్వవలసిందే అని. అవుతాము అని కాదు, అవ్వవలసిందే. ఇలా ఉన్నారా? ఆలోచిస్తాము, చూస్తాము, చేస్తాము ఇలా కాదు. తయారవ్వవలసిందే అని భావించేవారు చేతులు ఎత్తండి. ఎవరైతే చేతులు ఎత్తారో వారికి శుభాకాంక్షలు. కొందరు తయారుకాలేము అని కాదు కానీ ఏదోక కారణంగా చేతులు ఎత్తలేదు అంటే వారు నిల్చోండి! లేవడానికి సిగ్గుగా అనిపిస్తుంది, చేతులు ఎత్తడంలో ఎలా అయితే సిగ్గు అనిపిస్తుందో అదేవిధంగా చేసే సమయంలో కూడా సిగ్గుపడాలి. ఇది సిగ్గుపడే  విషయం అనుకుంటే ఇంకెప్పుడు జరగదు. గట్టిగా అయిపోతారు. ఎందుకంటే కొంతమంది పిల్లలు మాటిమాటికి నిమిత్త ఆత్మలను లేదా ఆత్మికసంభాషణలో బాప్‌దాదాని ఇదే ప్రశ్న అడుగుతున్నారు - వినాశనం యొక్క తారీఖు చెప్పండి అని. అందరికీ ఇదే ప్రశ్న కదా! మంచిది బాప్‌దాదా తారీఖు చెప్తున్నారు - 2000 సంవత్సరంలో పూర్తి అయిపోతే ఏమి చేస్తారు? అలా అని తారీఖు చెప్పటంలేదు. వేరేవిధంగా అర్ధం చేసుకోకండి. బాప్‌దాదా అడుగుతున్నారు - 2000 వరకు అని మీకు చెప్తే ఏమి చేస్తారు? సోమరిగా ఉంటారా లేదా తీవ్రపురుషార్ధం చేస్తారా? బాప్‌దాదా చెప్తున్నారు - ఈ సంవత్సరంలో అలజడి అయితే ఏమి చేస్తారు? తీవ్రపురుషార్ధం చేస్తారా? లేదా కొద్దికొద్దిగా తారీఖు అభిమాని అయ్యి ఒక నెల పూర్తి అయ్యింది, ఒక సంవత్సరం పూర్తి అయ్యింది, ఇంత సమయం అయ్యింది, ఇంకా ఇంత సమయం ఉంది.... ఇలా లెక్క పెట్టుకుంటారా!  తారీఖు అభిమాని అవుతారా లేదా ఆత్మాభిమాని అవుతారా? ఏమి చేస్తారు సోమరిగా అవ్వరు కదా! ఇప్పుడు ఇంకా 4 సంవత్సరాలు ఉంది కదా అని ఆలోచించరు కదా?  ఏమయ్యింది, ఇంకా చివరి సంవత్సరంలో చేద్దాము, ఇలా సోమరిగా అవ్వటంలేదు కదా!

Created by Universal Document Converter

లేదా కొద్దికొద్దిగా అవుతున్నారా! మీరు అవ్వకపోయినప్పటికీ మాయ వింటుంది కనుక అది అలాంటి విషయాలు ఎదురుగా తీసుకువస్తుంది. మధ్యమధ్యలో ఇలాంటి విషయాలు తీసుకువస్తుంది. మధ్యమధ్యలో సోమరితనం, నిర్లక్ష్యం తీసుకువస్తుంది. అప్పుడు ఏం చేస్తారు? అందువలనే బాప్‌దాదా మొదటే చెప్పారు – తారీఖు అభిమాని అవ్వకండి. ప్రతి సమయం అంతిమఘడియ, ఈవిధంగా ఎవరెడీగా ఉండండి అని. మంచిది, బాప్‌దాదా రెండువేల తర్వాత అవుతుంది అని చెప్పారనుకోండి, నిజంగా కాదు కానీ బాప్‌దాదా చెప్పారు మరియు అంగీకరించారు అనుకోండి అప్పుడు మీరు రెండువేల సంవత్సరం నాటికి తయారవుతారు అయితే మరి ఇతరులను ఎప్పుడు తయారుచేస్తారు?సత్యయుగంలో తయారుచేస్తారా ఏమిటి? తయారుచేసేవారు కొద్దిమందే మరియు తయారయ్యేవారు చాలామంది ఉన్నారు. వారి కోసం కూడా సమయం కావాలా, వద్దా? క్రిందటి సీజన్‌లో కూడా అడిగాను – తక్కువలో తక్కువ సత్యయుగం ఆది యొక్క 9 లక్షల మంది తయారయ్యారా? అని. తయారుకాకపోతే వినాశనం ఎలా అవుతుంది? ఎవరిపై రాజ్యం చేస్తారు?పాత ఆత్మలపై రాజ్యం చేస్తారా? క్రొత్త ఆత్మలు తయారుకాలేదు మరి వినాశనం అయిపోతే ఏమి చేస్తారు? అందువలన బాప్‌దాదా ఈ పని తన పిల్లలు జోతిష్యులు ఉన్నారు కదా వారిపైన పెట్టారు. జోతిష్యులు చేసే పని బాబా ఎందుకు చేస్తారు? వారు కూడా బాబా పిల్లలే, వారిని సంపాదించుకోనివ్వండి. వారు సంపాదించుకోవడానికి సాధనం అదే. ఒకవేళ ఎవరికైనా తొందర ఉంటే వారిని అడగండి బాబా అయితే చెప్పరు.

అర్థమైందా! ఈ సంవత్సరం ఏమి చేయాలో! అనుభవీమూర్తి అవ్వాలి. కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణలో చాలా మధురాతి మధురమైన విషయాలు వినిపిస్తున్నారు. మధురమైన ఆత్మికసంభాషణ చేస్తారు మరియు చెప్తారు – ఏంచేయము బాబా ఇంతవరకు అయిపోయింది, మిగిలినది నువ్వు చేయి అని. రాజ్యం మేము చేస్తాము కానీ సంపూర్ణంగా నువ్వు తయారు చేయి అని. ఇలా అవుతుందా? బాబా తప్పనిసరిగా సహాయకారుడే మరియు అంతిమం వరకు ఉంటారు, ఇది గ్యారంటీ కానీ ఎవరికి సహాయకారి? ఎవరైతే ధైర్యంతో మొదటి అడుగు వేస్తారో వారికి రెండవ అడుగు వేయడానికి బాబా సహాయం సంపూర్ణంగా ఉంటుంది. ఇది గ్యారంటీ. ధైర్యం యొక్క మొదటి అడుగు వేయకుండా బాబా మీరు చేయండి, మీరు చేయండి అంటే బాప్‌దాదా కూడా మొదటి అడుగు వేయండి చూస్తాను అంటారు. ఒక అడుగు కూడా వేయకపోతే ఎలా అవుతుంది! అందువలన ఈ సంవత్సరంలో ప్రతి సమయం ఇది పరిశీలించుకోండి, ధైర్యం యొక్క అడుగు గట్టిగా ఉందా? అని. బాబాకి చెప్పేముందే ఇది పరిశీలించుకోండి. ధైర్యం యొక్క అడుగు వేసిన తర్వాత సహాయం లభించకపోవటం అనేది అసంభవం. కేవలం ధైర్యంతో అడుగు ముందుగా వేయండి. అందువలనే మహిమలో మొదటి మాట ఏమిటి? "ధైర్యం ఉన్న పిల్లలకే బాబా సహాయం చేస్తారు" దీనిని మొదట బాబా యొక్క సహాయం తర్వాత పిల్లల యొక్క ధైర్యం ఇలా వ్యతిరేకం చేయకండి. బాబా అయితే నవ్వుకుంటూ ఉంటారు ఓహో నా గారాభమైన పిల్లలూ ఓహో! అని. నిశ్చయంతో ధైర్యం యొక్క అడుగు ముందుకు వేస్తే బాబా కోటానుకోట్ల రెట్లు సహాయం చేయడానికి ప్రతి పిల్లవాడి కోసం ప్రతి సమయం తయారుగా ఉంటారు. మంచిది – క్రొత్త సంవత్సరంలో ఇంకేమి చేస్తారు? గీతాభగవంతుని విషయం అయిపోయింది, ఇప్పటి వరకు సేవ యొక్క ఒక విషయం ఉండిపోయినది. అది ఏమిటి? బాప్‌దాదా గత సంవత్సరం

Created by Universal Document Converter

కూడా చెప్పారు కదా, ప్రతి జోన్‌కి చెప్పారు - స్నేహి, సహయోగి సంపర్కంలోకి వచ్చేవారు చాలా మంది తయారయ్యారు, ఇంకా తయారవుతారు కానీ వారసులను తయారుచేయండి అని. వారసులు తక్కువమంది వస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదా ప్రతి సేవాకేంద్రం యొక్క ప్రతి రోజు యొక్క ఫలితం చూస్తున్నారు. నలువైపుల ఫలితంలో వారసులు తక్కువగా ఉన్నారు. స్నేహి, సహయోగి ఆత్మలు బాగా ఉన్నారు కానీ వారిని ముందుకు తీసుకువెళ్ళండి. లేదా ఎవరైనా క్రొత్తవారిని, చివర వచ్చిన వారిని  వేగంగా తయారుచేసి ముందుకు తీసుకువెళ్ళి. వారసుల లక్షణాలు కలిగిన వారిని బాబా ఎదురుగా తీసుకురండి. కొంతమంది వస్తున్నారు కానీ లెక్కపెట్టేంతమంది ఉన్నారు. రెండువేల సంవత్సరానికి పరివర్తన అయిపోవాలి అనుకుంటున్నారు మరి అయితే ఇటువంటి వారసులను ఎంతమందిని తయారుచేశారు? సత్యయుగం యొక్క ప్రజలు కూడా రాయల్‌గా ఉండాలి. వారు తక్కువగా ఉన్నారు. ప్రజలను తయారయ్యారు ఇప్పుడు అనేకరకాలైన కాన్ఫ్రెన్స్‌లు చేసారు లేక బయట స్టేజ్‌పై ప్రోగ్రామ్స్ తయారుచేస్తున్నారు ఈ సంవత్సరంలో ప్రభావం మంచిగా ఉంది మరియు ప్రజలు కూడా తయారయ్యారు - ఈ ఫలితం బావుంది. కానీ బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? ఇప్పుడు వారసుల క్వాలిటీ తయారుచేయండి. ఇక్కడ వారసులను తయారుచేస్తే అక్కడ ఎడ్వాన్స్ పార్టీ కూడా ప్రత్యక్షం అవుతుంది మరియు బాబా పేరు యొక్క ప్రత్యక్షతా నగాధా నలువైపుల మ్రోగుతుంది. ఇప్పటి వరకు ఫలితంలో మీరు కూడా మంచి పని చేస్తున్నారు అంటున్నారు లేదా కొంతమంది వీరే చేస్తున్నారు అంటున్నారు కానీ పరమాత్మ వైపు ధ్యాస వెళ్ళాలి. ఇది పరమాత్మ యొక్క కార్యం  అనేది ఇప్పుడు గుప్తంగా ఉంది. పిల్లలు తమ యొక్క శక్తితో, స్నేహంతో బాబాని ప్రత్యక్షం చేయడానికి మంచి పురుషార్ధం చేస్తున్నారు. కానీ ఎప్పటివరకు స్నేహి, సహయోగి కారో అప్పటివరకు మైదానంలో బాబా ప్రత్యక్షత జరగదు. మంచిది - ఇంతవరకు వచ్చింది కానీ అందరి నోటినుండి ఇప్పుడు సమయం వచ్చేసింది. బాబా వచ్చేసారు అనే మాట వచ్చినప్పుడే వినాశనం కూడా అయిపోతుంది. కనుక బాబా చెప్తున్నారు - వినాశనం ఎప్పుడు అవుతుంది? అని బాబాని అడగకండి. బాబా మిమ్మల్ని అడుగుతున్నారు - మీరు ఎప్పుడు తయారవుతారు అని. పరదా తెరవవచ్చా. తయారేనా? లేదా పరదా తెరుస్తూ ఉంటే తయారవుతూ ఉంటారా? తక్కువలో తక్కువ 16108 పక్కా రత్నాలను ప్రత్యక్షం చేయండి. మాలను తయారుచేయండి. బాబా కూడా చూస్తున్నారు. తయారైపోయారా? ఇంత అవకాశం ఇస్తున్నారు. ఎక్కువ చెప్పటంలేదు. 9 లక్షలు అని చెప్పటంలేదు 16108 మాల తయారుచేయండి. ఈ సంవత్సరంలో తయారుచేయాలి. 16108 నిర్విఘ్న. అచంచల మాలను తయారుచేస్తారో లేదా అప్పుడప్పుడు కొద్దికొద్దిగా చలించే మాల తయారుచేస్తారో ఇప్పుడు చూస్తాను. కొద్దికొద్దిగా ఆట చూపిస్తారా? పాండవులు ఏమని భావిస్తున్నారు? తయారేనా చెప్పండి? దాదీలు అలాగే అని చెప్తున్నారు. శక్తులందరు అలాగే అంటున్నారా? ఈ సంవత్సరంలో ఇంకేమి చేస్తారు? బాప్‌దాదా పిల్లలందరి యొక్క ఒక ఫలితం చూసారు, కేవలం ఇక్కడ ఉన్నవారిదే కాదు, నలువైపుల ఉన్న పిల్లల యొక్క ఒక ఫలితం చూసారు. ఆ విషయం ఏమిటి? జమాఖాతా ఎవరు ఎంతగా జమ చేసుకున్నారు? అని. మనస్సులో, వాచాలో, కర్మణాలో మరియు సంబంధ, సంపర్కంలో ఎంత వరకు జమ చేసుకున్నారు అని. మీ అందరి ప్రతిజ్ఞ ఏమిటంటే, మీకు మీరే కాదు కానీ విశ్వం ముందు కూడా చెప్తారు, ఒక జన్మలో 21 జన్మలకు జమ చేసుకోవాలి అని, చెప్తారు కదా!

Created by Universal Document Converter

తెలుసు కదా? మరి ఒక జన్మలో 21 జన్మలకు జమ చేసుకోవాలంటే ఎంత చేయవలసి ఉంటుంది? ఇప్పుడు మనస్సు ద్వారా ఎంత జమ చేసుకుంటే అంత 1. అర్ధకల్పం మీరు మనస్సు ద్వారా లేదా వృత్తి ద్వారా తరంగాలు వ్యాపింపచేయవలసిన అవసరం లేదు, 21 జన్మల వరకు ఈ పురుషార్థం చేయవలసిన అవసరం లేదు. 2. ద్వాపరయుగం నుండి మీ చిత్రం రకరకాల రూపాలతో పూజింపబడుతుంది, మనం ఏ రూపంలో పూజింపబడుతున్నాము అనేది మనకు తెలియదు కానీ పూజ అయితే జరుగుతుంది కదా! 33 కోట్ల దేవతలకు గౌరవం ఉంటుంది అంటే అర్ధకల్పం గౌరవనీయంగా, పూజ్యనీయంగా అవుతున్నారు. ఆ జడచిత్రాల ద్వారా కూడా మీ యొక్క మనసాసేవ స్వతహాగా జరుగుతూ ఉంటుంది. ఏ భక్తుడైనా మీ జడచిత్రం ఎదురుగా రాగానే వారికి మనసా తరంగాల ద్వారా శాంతి, సంతోషం, శక్తి యొక్క అనుభూతి జరుగుతుంది. ఇది మనస్సు ద్వారా జమ చేసుకున్న దాని యొక్క ప్రభావం. మరియు ఎవరైతే వాణీ ద్వారా జమ చేసుకుంటారో వారి ఖాతా కూడా మంచిగా ఉంటుంది వారికి వాణీ ద్వారా  మహిమ మరియు పూజ ఎక్కువగా జరుగుతుంది. వారికి వాణీ ద్వారా మహిమ మరియు యుక్తీయుక్త పూజ జరుగుతుంది. ఏదో పని అయిపోవడానికి పూజ చేయటంకాదు, యుక్తీయుక్త పూజ జరుగుతుంది. ఎందుకంటే మీరు వాణీ ద్వారా వారికి సుఖం, శాంతి ఇస్తున్నారు కనుక వారు అర్ధకల్పం వారి వాణీ ద్వారా చాలా యుక్తీయుక్త మహిమ చేస్తారు. ఒకటి - మహిమా యోగ్యంగా అవుతారు మరియు రెండు - యుక్తీయుక్త పూజ్యులుగా అవుతారు. మరియు మూడు - కర్మ ద్వారా ఎవరైతే ప్రతి కర్మలో సేవ చేసే ఆత్మలు ఉంటారో, సగం రోజు చేయటం, సగం రోజు చేయకపోవటం, అప్పుడప్పుడు చేయటం, అప్పుడప్పుడు చేయకపోవటం కాదు కానీ సదా మరియు ప్రతి కర్మలో ఒకవేళ మీరు జమ చేసుకుంటే మీ యొక్క ప్రతి కర్మకి పూజ జరుగుతుంది;  చాలా కొద్దిమంది దేవతలకే ప్రతి కర్మకు పూజ జరుగుతుంది. అప్పుడప్పుడు చేసేవారికి మొత్తం రోజంతటిలో పూజ కూడా రోజంతా జరగదు. అప్పుడప్పుడు జరుగుతుంది మరియు ఎవరైతే స్నేహి, సహయోగి ఆత్మలు ఉన్నారో స్నేహం, సహయోగం ద్వారా ఏదైతే జమ చేసుకుంటారో వారికి విగ్రహం చిన్నదిగా ఉన్నా, మందిరం చిన్నది అయినా కానీ ఆ మూర్తి ద్వారా స్నేహం మరియు సహయోగం యొక్క వరదానం ప్రత్యక్షంలో అనుభవం అవుతుంది. అర్థమైందా! ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - నాలుగు విషయాలలో నా యొక్క జమ ఖాతా ఎంత? అని. మూడింటిలో ఎక్కువ, ఒక దానిలో తక్కువ లేదా ఒక దానిలో ఎక్కువ, మూడింటిలో తక్కువ ఇలా ఉన్నారా?

బాప్‌దాదా ఏదైతే ఫలితం చూసారో అది బాప్‌దాదాకి ఇష్టం అనిపించలేదు. ఇప్పుడు కూర్చుని ఏం చెప్పను, అందువలన షార్ట్‌గా (క్లుప్తంగా) చెప్తున్నాను - వినాశనం త్వరగా  జరగాలంటే ఈ  సంవత్సరం  ఈ 4 విషయాలలో జమా ఖాతాను పెంచుకోండి. తక్కువ ఖర్చు, ఎక్కువ లాభం పొందేవారిగా అవ్వండి. వాణీ ద్వారా కూడా ఎక్కువ వ్యర్థంగా వెళ్ళిపోతుంది. ఏవైతే అవసరంలేనివి ఉన్నాయో వాటిలో కూడా సమయం ఉపయోగిస్తున్నారు. మనస్సులో ఆలోచించవలసిన అవసరం లేనివి కూడా ఆలోచిస్తున్నారు. అందువలన జమాఖాతా తక్కువ అయిపోతుంది. కనుక వినాశనానికి ముందే జమాఖాతాను పెంచుకోండి. బాప్‌దాదా వినాశనానికి ఆర్డర్ ఇవ్వటంలో ఏమి ఆలస్యం ఉంది. చప్పట్లు మ్రోగించగానే వినాశనం అయిపోతుంది. చప్పట్లు మ్రోగిస్తున్నారు కదా, ఇప్పుడు తయారయ్యే చప్పట్లు మ్రోగించండి. (అందరు మాటిమాటికి చప్పట్లు కొడుతున్నారు) ఈరోజు

Created by Universal Document Converter

చప్పట్లు యొక్క సభ ఎక్కువగా ఉంది. బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఈ సంవత్సరం ఏమి చేయాలో అర్థమైందా!

బాప్‌దాదా దగ్గర ప్రతి బిడ్డ యొక్క టి.వి ఉంది మరియు బాప్‌దాదా అప్పుడప్పుడు అకస్మాత్తుగా ప్రతి ఒక్కరి టి.వి స్విచ్ ఆన్ చేస్తే చాలా రమణీయ దృశ్యాలు కనిపిస్తాయి. అకస్మాత్తుగా చూస్తారు. ప్రోగ్రామ్ ప్రకారం ఆన్ చేస్తే మంచిగా కూర్చుంటారు. మంచిగా చేస్తారు. కానీ అకస్మాత్తుగా ఆట చూస్తే ఇప్పుడు కూడా ఎక్కువ మందికి వ్యర్థఖాతా చాలా ఉంది. బాప్‌దాదా మొదట ఒక స్లోగన్ ఇచ్చారు - తక్కువగా మాట్లాడండి, మధురంగా మాట్లాడండి అని. జ్ఞాపకం ఉందా? అందరూ ఈ స్లోగన్ నాలుగు వైపుల వ్రాసుకుని కూడా పెట్టుకున్నారు, గోడలపై అయితే అతికించారు కానీ ఇప్పుడు మనస్సులో నింపుకోండి. ఎడ్వాన్స్ పార్టీ గురించి అందరు అడుగుతున్నారు - ఎక్కడ ఉన్నారు, ఏమి చేస్తున్నారు? ఎందుకు ప్రత్యక్షం కావటంలేదు? అని. ఆ ఆత్మలు అంటున్నారు -మేము ఒంటరిగా ప్రత్యక్షం అవుతామా లేక అందరు కలిసి ప్రత్యక్షం అవుతామా?అని. ఒకవేళ ఎడ్వాన్స్ పార్టీలో ఎవరు ఉన్నారు, ఏమిటి ఇది ప్రత్యక్షం అయితే దానిలో మీరు ఉండరా? కేవలం ఎడ్వాన్స్ పార్టీయే ప్రత్యక్షం అవుతుందా? వారు కూడా మీ కోసం ఎదురుచూస్తున్నారు, ఒకేసారి చప్పట్లు మ్రోగించాలి అని. రెండవవైపు వినాశనం యొక్క సమయం మీ కోసం ఎదురుచూస్తుంది. మీరు ఎదురుచూడకండి, వారు చూస్తున్నారు. సమయం మీ యొక్క రచన. మీరు ఆజ్ఞ ఇస్తే సదా తయారుగా ఉంటుంది. ఇప్పుడు మిమ్మల్ని మీరు అచంచలంగా - స్థిరంగా చేసుకుని ఇతరులను కూడా తయారుచేయండి. ఎవరు మీ యొక్క సంబంధ, సంపర్కాలలోకి వస్తారో టీచర్స్ అయినా లేదా నిమిత్త పెద్ద అన్నయ్యలు లేక అక్కయ్యలు అయినా మీ సంబంధ, సంపర్కాలలోకి వచ్చినవారిని ఈ సంవత్సరం ప్రతి ఒక్కరి నోటినుండి మేము అనుభవీమూర్తులం అనే మాట వచ్చేవిధంగా తయారుచేయాలి. సెంటర్‌లో ఉండే సహయోగి అయినా, కుటుంబంలో ఉండేవారైనా కానీ ప్రతి ఒక్కరి సహయోగం ద్వారా, వృత్తి ద్వారా ఈవిధంగా తయారుచేయండి. ఎవరి నోటి నుండి లేదా ఎవరి వృత్తి ద్వారా వీరు అనుభవీమూర్తిగా అవ్వాలి కానీ అవ్వలేదు అనే అనుభవం కాకూడదు. అర్థమైందా! సెంటర్స్‌లో పెద్దవారిగా ఉన్నవారు తయారయ్యారు మేము అయితే తయారవ్వలేదు అని అనకూడదు. అందరి వ్రేలు కావాలి. భండారీలో పనిచేసేవారు అయినా కానీ అందరికీ భాద్యత ఉంది.

ఇప్పుడు ఈ సంవత్సరాంతంలో ఈ ఫలితం అడుగుతాను ఎందుకంటే డైమండ్‌జూబ్లీ అయిపోతుంది. ఇప్పుడు సమాప్తి సమీపంగా ఉంది. డైమండ్‌జూబ్లీలో కూడా డైమండ్‌గా కాకపోతే ఇక ఏ జూబ్లీ జరుపుకుంటారు? ఇంకా జరుపుకోవాలా లేక సమాప్తి చేయాలా? 100 సంవత్సరాలకి జరుపుకోవాలా? జరుపుకోవాలంటే భలే. బలహీనంగా నడవండి. ఒకవేళ తొందరగా చేయాలంటే ఈ సంవత్సరంలో మొదట మీరు తయారవ్వండి. రోజు వచ్చేవారా లేక అప్పుడప్పుడు వచ్చేవారి జాబితాలో ఉన్నారా, బ్రాహ్మణుల లిస్ట్‌లో ఉన్నవారు అందరు తయారైపోండి. ఎప్పుడైతే మీరందరు తయారైపోతారో అప్పుడు చప్పట్లు మ్రోగిస్తాను. ఒకవేళ రేపు తయారు అయితే రేపే మ్రోగిస్తాను. అందరు తయారుగా ఉన్నారా లేక తయారవ్వాలా? సెంటర్‌లో ఉండేవారు మరియు సెంటర్‌కి వచ్చే ప్రతి బిడ్డ యొక్క ఫలితం చూస్తాను. ఎవరు మొదటి నెంబర్ తీసుకుంటారు? బావున్నారా? పాండవులు మంచిగా ఉన్నారా? పాండవులు నిశ్శబ్దంగా ఉన్నారు. ఆలోచిస్తున్నారా ఏమిటి?

Created by Universal Document Converter

చూడండి. బాప్‌దాదా అయితే తన ప్రతిజ్ఞ పూర్తి చేసారు. సరైన తారీఖుకు వచ్చారు కదా! ఇప్పుడు మీరు కూడా తారీఖుకు పూర్తిగా తయారైపోవాలి. ఈ పెద్ద హాల్ ఇష్టంగా ఉందా లేక చిన్నహాలే బావుందా? ఇప్పుడైతే ఇంకా వృద్ధి అవ్వవలసిందే. ఈ హాల్‌లో కూడా వెనుక నిల్చోవలసినస్తుంది. మీరు భాగ్యవంతులు కనుక విశ్రాంతిగా కూర్చున్నారు. ఎంత పెద్దది తయారు చేస్తూ ఉంటారో అంత చిన్నది అయిపోతూ ఉంటుంది. మంచిది - ఎవరైతే ఈ స్థానం యొక్క సేవకి నిమిత్తం అయ్యారో వారందరికీ బాప్‌దాదా చాలా - చాలా శుభాకాంక్షలు చెప్తున్నారు. కొద్దిగా ఏదైనా ఉండిపోయిన ఆలోచించవలసిన అవసరం లేదు. అది కూడా తయారైపోతుంది. అయినప్పటికీ చూడండి, బాప్‌దాదా చూస్తున్నారు. కొద్ది సమయంలో ఎంత వేగంగా పని చేసారు. ఆ సమయం ప్రకారం చూస్తే చాలా ఎక్కువ చేసారు ఇక మిగిలినది కూడా అయిపోతుంది. బాప్‌దాదాకి ఇష్టమనిపిస్తుంది. దాదీ మీ అందరిని నిందించారు కదా కానీ బాప్‌దాదా అయితే శుభాకాంక్షలు ఇస్తున్నారు. దాదీ నిమిత్తంగా ఉన్నారు కనుక చెప్పకపోతే మీరు కూడా తయారుచేయరు కనుక దాదీ పని చెప్పటం మరియు బాప్‌దాదా యొక్క పని - శుభాకాంక్షలు ఇవ్వటం. పేర్లు అయితే చెప్పటం లేదు చాలామంది ఉన్నారు కానీ ముఖ్యంగా నిర్మాణానికి నిమిత్తమైన వారు నిలబడండి. (నిర్వైర్ భాయ్) మీ అందరికీ ఈ అన్నయ్య వెన్నెముక కదా! అందరు మనస్సుతో శుభాకాంక్షలు, శుభకాంక్షలు అని చెప్పండి. ఈసారి ఫలితంలో ప్రతి బిడ్డకి బాబా పై ఎంత స్నేహం ఉందో ఆ రుజువు లభించింది. బాబా చెప్పగానే పిల్లలు హాజరై ఆ విధంగా చేసేసారు. (నిర్మాణకార్యం) వీరికి సమయం తక్కువ లభించింది. సమయం ప్రకారం చాలా పని చేసారు. మంచిగా చేసారు మరియు అందరి సహయోగం కూడా లభించింది. అందువలన బాప్‌దాదా ఒక్కొక్కరికి పేరు మనస్సులో అనుకుంటున్నారు, నోటితో కాదు. దేశ, విదేశాలలో పిల్లలందరి స్నేహం యొక్క రుజువుకి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు మనస్సుతో వ్రేలు ఇచ్చారు. ఏదోక రూపంలో ఇచ్చారు కానీ సర్వుల సహయోగంతో ఈ శాంతివనం సమయానికి తయారై పోయింది. కూర్చోవడానికి అయితే యోగ్యంగా ఉంది కదా! మంచిది, విశాలమైన హాల్ కానీ ఇక ముందు ఏమి చేస్తారు? ఇంతవరకు చాలా? కొంతమంది పిల్లల యొక్క మధురమైన నింద కూడా బాప్‌దాదాకి లభించింది - మేము చెప్పాము కానీ మాకు ఎక్కువ సంఖ్య లభించలేదు రావాలి అనుకున్నవారు వచ్చారు కానీ సంఖ్య ఇంకా తక్కువ అయిపోయింది. చాలా తక్కువ సంఖ్య లభించింది అని. ఇప్పుడేమి చేయాలో ఆలోచించాలి అని. అర్థమైందా! మంచిది.

టీచర్స్ ఇంకా సంఖ్య లభించాలి అని ఆలోచిస్తున్నారు కదా! టీచర్స్ చేతులు ఎత్తండి! టీచర్స్‌కు మంచి అవకాశం లభిస్తుంది, ఒక గ్రూప్‌లో వస్తున్నారు మరలా రెండవ గ్రూప్‌లో కూడా వస్తున్నారు. ఇప్పుడు టీచర్స్ అందరు ఏమి చేస్తారు? ఫలితం ఇస్తారు కదా! సెంటర్‌ని తయారుచేస్తారు కదా? ఎవరైతే తయారుచేస్తాము అంటారో వారు చేతులు ఎత్తండి! అందరు నిమిత్తులే. చిన్నకుమారీ అయినా, కుమారుడు అయినా, అన్నయ్య అయినా అందరికీ బాధ్యత ఉంది. ఒక నెల కాదు, ఒక సంవత్సరం ఇస్తున్నాను. మధువనం కూడా తయారవుతుంది కదా! మధువనం వారు చేతులు ఎత్తండి! మొదటి ఉదాహరణ ఎవరు అవుతారు? మధువనమా లేక అందరు అవుతారా? బాప్‌దాదా చూసారు - మధువనాన్ని కాపీ చేయటం అందరికీ వస్తుంది. మంచి విషయం అయినా, చెడు విషయం అయినా మధువనాన్ని కాపీ చేయటం చాలా సహజంగా

Created by Universal Document Converter

వస్తుంది. మరియు ఒక స్లోగన్ కూడా తయారైపోయింది – “ మదువనంలో కూడా జరుగుతుంది.” ఈ సంవత్సరం ఈ స్లోగన్ అనకూడదు. ఈ సంవత్సరం యొక్క స్లోగన్ – నేను చేయాలి అని. ఇది జరుగుతుంది. అది జరుగుతుంది అని కాదు. చేయవలసిందే, నేను చేయాలి, నేను అర్జునుడిని, ఇంకొకరు కాదు. వారిని చూడటం కాదు. నేను అర్జునుడిని, నేను నిమిత్తుడని అనుకోవాలి.

మంచిది – ఈ మేళాలో అందరికీ ఏదైతే వసతి లభించిందో దానితో అందరు సంతుష్టంగా ఉన్నారా? ఇప్పుడు కూడా సంతుష్టంగా ఉన్నారు మరియు ఇక ముందు కూడా ఉంటారు. ఈ సంవత్సరం యొక్క అంతిమం మరయు రెండవ సంవత్సరం యొక్క ఆది. సంగమం అయ్యింది కదా! సంగమంలో బాప్‌దాదా అందరికి టైటిల్ ఇస్తున్నారు – సంతుష్టాత్మలు, సంతుష్టమణులు అని. అన్నయ్య అయినా, అక్కయ్య అయినా కానీ ఆత్మ మణి అందువలన అందరు సంతుష్ట మణులు మరియు సదా సంతుష్టంగా ఉంటారు. సంతుష్టతను మాత్రం వదలకూడదు. ఎవరు ఎంత మీ ఎదురుగా ప్రయత్నం చేసినా, మీ సంతుష్టతను చలింపచేయడానికి ప్రయత్నించినా కానీ మీరు చలించకూడదు, సదా సంతుష్టంగా ఉండాలి, ముఖం సదా నవ్వుతూ ఉండాలి. ఒకసారి ఒకవిధంగా, ఒకసారి ఒకవిధంగా కాదు. సదా నవ్వుతూ ఉండే ముఖంతో ఉండాలి, ఒకవేళ ముఖంలో అయినా కొద్దిగా తేడా వస్తే మీ పూజ్యనీయ చిత్రం ఎదురుగా ఉంచుకోండి – నా చిత్రం అయితే నవ్వుతూ ఉంది. నేను ఆలోచిస్తూ ఉన్నాను అని. నవ్వటం అనేది సంతుష్టతకి గుర్తు. కనుక ఏవిధంగా తయారవుతారు? ఏమి చేస్తారు? సంతుష్టమణి అవ్వాలి. ముఖంలో నవ్వుతూ ఉండే రేఖలు తప్ప ఇక ఏ రేఖలు కనిపించకూడదు. ఉదాశీనతను మీ దాసీగా చేసుకోండి. మీ ముఖంలో దానిని రానివ్వకండి. ఆర్డర్‌తో నడిపించండి, ఇక రాదు. మంచిది.

నలువైపుల ఉత్సాహ, ఉల్లాసాలలో ముందుకు వెళ్ళేవారికి, సదా పొదుపు యొక్క అవతారిగా అయ్యి సమయం, సంకల్పం, మాట పొదుపు యొక్క ఖాతాలో జమ చేసుకునేవారికి, సాకారంలో లేదా అకారంలో క్రొత్త సంవత్సరం జరుపుకునే పిల్లలకు, నలువైపుల పిల్లలు సాకారంలో లేకపోయినా అకారంలో మధువనంలోనే ఉన్నారు. అకార రూపంలో జరుపుకుంటున్నారు. కనుక అందరికీ క్రొత్త సంవత్సరం యొక్క, శాంతివనం స్థాపన యొక్క శుభాకాంక్షలు మరియు ప్రియస్మృతులు ఇస్తున్నారు. సంతుష్టమణులందరికీ నమస్తే.

Created by Universal Document Converter